www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

ఆదివారం 18- 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 241 | పేజీలు : 12 + 8 | వెల: రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


తిరుపతి గంగమ్మ జాతరకు
**అరుదైన గుర్తింపు**

ప్రాంతీయంగా చేర్చిన తమిళనాడు ప్రభుత్వం

2

TV3 CHANNEL

కార్లు అద్దెకు నడుపుతూ
**యజమానులకు టోకరా**

2

---

ముంబైలో ఇద్దరు ఐసిస్
# ఉగ్రవాదుల పట్టివేత

ఛత్రపతి విమానాశ్రయంలో పట్టుకున్న ఎన్ఐఏ
కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవేట



**ముంబై, (నినాదం):** పహల్గాం ఘటన నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగుతోంది. తాజాగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు ఐసిస్ అనుమానిత ఉగ్రవాదులను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు అరెస్ట్ చేశారు. ఇండోనేషియాలోని జకార్తా నుంచి భారత్‌కు వచ్చిన ఐసిస్ సభ్యులు అబ్దుల్లా ఫయాజ్‌షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హాఖాన్‌లను అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

2

-వివరాలు 2లో

---

భారత్ దాడులతో
## తీవ్రంగానే నష్టపోయాం

ఎట్టకేలకు అంగీకరించి పాక్ ప్రధాని



భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇన్ని రోజులు బుకాయించిన పాక్.. భారత్ దాడులు చేసిందని ఒప్పుకుంది. శుక్రవారం ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాక్ ప్రధాని షరీఫ్ ప్రసంగిస్తూ.. నూర్ ఖాన్‌తోపాటు- పలు వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని అంగీకరించారు.

**- ఇస్లామాబాద్**

2

---

పంద్రాగస్ట్ నుంచి
# మహిళలకు ఉచిత బస్సులు





పచ్చదనం, పరిశుభ్రత మన బాధ్యత కావాలి

175 నియోజకవర్గాల్లో
## రైతుబజార్ల ఏర్పాటు

- సేంద్రియ కూరగాయలు అమ్మకం కోసం యత్నం
- కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ ప్రక్రియ
- కర్నూలులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

ఉచిత బస్సుప్రయాణంపై సిఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు.

**-కర్నూలు, (నినాదం)**

పరిశుభ్రత మన జీవితంలో భాగస్వామ్యం కావాలన్నరు. ఇంటితో పాటు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే నీటిని సంరక్షించే కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రైతుబజార్లను 1999లో తానే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి.. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశామని అన్నారు. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. మరిన్ని రైతు బజార్లను ఏర్పాటుచేస్తామని అన్నారు. కర్నూలు సి





క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

2

---

# వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

కాకినాడలో ముగ్గురు, శ్రీకాకుళంలో ఒకరు మృత్యువాత

**విజయవాడ, (నినాదం):** వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణంచెందారు. కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తుని హైవేపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. వేగంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.



02

---

ఏసీబీ కోర్టుకు..
## ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి

వీరిద్దరూ కీలకంగా వ్యవహరించినట్లు సిట్ అధికారులు గుర్తింపు



**విజయవాడ, (నినాదం):** మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన సీఎంవో మాజీ కార్యదర్శి, విశ్రాంత ఐఏఎస్ అధికారి కె.ధనుంజయరెడ్డి (ఏ31), ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి (ఏ32)లను సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు తరలించారు. వారిద్దరినీ జడ్జి ఎదుట హాజరు పరిచారు. అంతకుముందు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఇప్పటివరకు ఏడుగురిని సీఐడీ అరెస్టు చేసింది. ఇప్పటికే రాజ్ కెసిరెడ్డి, చాణక్య, సజ్జల శ్రీధర్‌రెడ్డి, దిలీప్, గోవిందప్ప, బాలాజీలను అరెస్టు చేసిన సీఐడీ.. శుక్రవారం రాత్రి ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని అరెస్టు చేసింది. ఈ కేసులో వీరిద్దరూ కీలకంగా వ్యవహరించినట్లు సిట్ అధికారులు గుర్తించారు.

➤ 2లో..

---

ఆ అరెస్ట్‌ల వెనుక
# కుట్ర కోణం

మాజీ మంత్రి అంబటి రాంబాబు



**గుంటూరు, (నినాదం):** కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తే బెదిరిపోయేది లేదని.. వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతామని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల క్రితం నాటి అంశాల్లో ఇప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తుంది. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదన్నారు. "రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ రెడ్డి , కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్

➤ 2లో..

---

ముంబై విమానాశ్రయానికి
## బాంబు బెదిరింపు

బెదిరింపు మెయిల్ రాకతో పోలీసుల అప్రమత్తం

**ముంబై, (నినాదం):** ముంబై విమానాశ్రయ పోలీసులకు బాంబు బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రసిద్ధ తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ ను పెల్చేస్తామని బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది.



02

---

## రేపు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష..

వాచ్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు, పర్సులపై నిషేధం

02



---

## కొనసాగుతన్న సరస్వతీ పుష్కరాలు

పుణ్యస్నానం ఆచరించిన మంత్రి తుమ్మల

**అమరావతి, (నినాదం):** కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. పుష్కర ఘాట్‌లో మూడో రోజు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

02



---

సింహగర్జనకు
## 24 ఏళ్లు


కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు
అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్

**హైదరాబాద్, (నినాదం):** దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు.



---

మహిళలే దేశానికి
# ఆదర్శం



కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్

అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం



మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి.

**- హైదరాబాద్, (నినాదం)**



మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో

➤ 2వ పేజిలో..

---

డ్రగ్స్ కట్టడిలో
## తెలంగాణ అగ్రస్థానం

ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవత్ అభి[illegible]నలు

02

---

# రామోజీ ఫిల్మ్‌సిటీకి మిస్‌వరల్డ్ పోటీదారులు





**హైదరాబాద్, (నినాదం):** మిస్‌వరల్డ్ పోటీదారులు శుక్రవారం సాయంత్రం ప్రపంచ ప్రఖ్యాత రామోజీ ఫిల్మ్‌సిటీకి విచ్చేశారు. ప్రత్యేక బస్సుల్లో చేరుకున్న విదేశీ ముద్దుగుమ్మలకు రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రతి నిధులు, అధికారులు.. ముత్యాల దండలు వేసి, కుంకుమ బొట్లు పెట్టి సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామోజీ ఫిల్మ్‌సిటీ సైనేజ్ వద్ద గ్రూప్ ఫొటోకు సుందరీమణులు పోజులి చ్చారు. అనంతరం ఫిల్మ్‌సిటీ అందాలను 108 మంది మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు తిలకించారు.

---

## శ్రీధర్ బాబుకు ఊరట

భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత

**హైదరాబాద్, (నినాదం):** మంత్రి శ్రీధర్‌బాబుకు ఊరట దక్కింది.ఆయనపై నమోదైన కేసును కోర్టు కొట్టివేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్ బాబుపై సహా 13మందిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. 2017లో శ్రీధర్‌బాబుతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసును కోర్టు కొట్టివేసిన అనంతరం శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల తరఫున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు.



02

---

# మిషన్ భగీరథకు మోకాలడ్డు

ఫ్లోరైడ్ ప్రాంతాలకు విముక్తి పట్టని కాంగ్రెస్
మాజమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

**నల్లగొండ,, (నినాదం):** మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేదని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. అయితే కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ కొనసాగించడం లేదన్నారు. ఇంటింటికి నీరు వస్తేనే ఫ్లోరైడ్ దూరం అవుతుందిన జగదీశ్వర్ రెడ్డి అంగీకరించారు. ఇందుకు భగీరథ ఒక్కటే పరిష్కారం అన్నారు. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం అన్నారు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగడంలేదు. జిల్లాలోని

02



# పర్యావరణ హిత క్రమశిక్షణ రావాలి

**పర్యావరణ హిత క్రమశిక్షణ రావాలి**
**స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగాలి**
**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్**



**విజయవాడ, (నినాదం):** పర్యావరణ హిత క్రమశిక్షణ, సమాజంపై బాధ్యతగా మన నుంచే మార్పు మొదలవ్వాలని, మనం వేసే ఒక చిన్న అడుగు, పెద్ద విజయానికి దారితీస్తుందని, అప్పుడే స్వచ్ఛ మెరుగైన జీవితానికి బాటలు నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం జి.కొండూరు ఓల్డ్ శివసాయి హోటల్ సమీపంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర - 2047 దార్శనిక పత్రంలోని పది సూత్రాల్లో సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర అనేది ఒక సూత్రంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి నెలా మూడో శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. ఈ నెల బీట్ ది హీట్ ఇతివృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతిఒక్కరూ పర్యావరణం, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని. తప్పనిసరి పరిస్థితుల్లో విస్తృత ప్రజాప్రయోజనాల దృష్ట్యా కార్యక్రమం కోసం ఒక చెట్టును నరకడం తప్పనిసరైతే పది మొక్కలు నాటాలని సూచించారు. [illegible] వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతి నిధులు కూడా భాగస్వాములవుతున్నారన్నారు. చలివేంద్రాల ఏర్పాటు, అన్ని కార్యాలయాల్లో మంచి నీటి సౌకర్యం ఉండేలా చూడటం, ఇంకుడు గుంతలు, నీటి రీఛార్జ్ నిర్మాణాలు తదితరాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామన్నారు. వడదెబ్బ నుంచి రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు, వడదెబ్బకు గురైతే తీసుకోవాల్సిన ప్రాథమిక చికిత్స చర్యల గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. చిన్నారులకు బీట్ ది హీట్‌పై డ్రాయింగ్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యాలయాలు, భవనాల - టె-ర్రస్‌పై సోలార్ రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్స్ వేయించి వేడిని తగ్గించే చర్యలను సూచిస్తున్నట్లు- తెలిపారు. ఉపాధి హామీ శ్రామికులు ఉదయం త్వరగా మొదలు పెట్టి పనులు పూర్తయ్యేలా చూస్తున్నాము.. పని ప్రదేశంలో నీడ సౌకర్యం ఉండేలా చూడటంతో పాటు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం జరుగుతోందన్నారు. మనుషులతో పాటు పశుపక్ష్యాదులకు నీటి తొట్లు, మట్టి పాత్రలు ఏర్పాటు-చేసి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు- తెలిపారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పి.సుబ్బారావు, చెవుటూరు గ్రామ సర్పంచి పి.శ్రీదేవి, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డ్వామా పీడీ ఎ.రాము, తహసీల్దార్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ దాడులతో
# తీవ్రంగానే నష్టపోయాం

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారత్ ఖచ్చితమైన దాడులు జరిపినట్లు ధ్రువీకరించారు. భారత ఆపరేషన్ ప్రారంభమైన కొన్ని క్షణాల తర్వాత, ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ తనను తెల్లవారుజామున 2.30 గంటలకు నిద్రలేపారని షరీఫ్ అన్నారు. జనరల్ మునీర్.. నాకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి దాడుల గురించి తెలియజేశారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించిన క్షణం. ఆ సమయంలో మా వైమానిక దళం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించిందని షరీఫ్ చెప్పారు. కాగా, బీజేపీ జాతీయ ఐటీ- విభాగం చీఫ్ అమిత్ మాల్వియా.. పాక్ ప్రధాని మాట్లాడిన వీడియో ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. ఇదే ఆపరేషన్ సిందూర్.. ధైర్యం, సామర్థ్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. సిందూర్‌తో ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' తో పాక్ పై భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఆ దేశంలోని ఉగ్ర స్థావరాలు, వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. భారత్ దాడితో తోకముడిచిన దాయాది.. చివరికి కాళ్లబేరానికి వచ్చింది. అయితే, ఇన్నాళ్లూ తమకు జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకుంటూ వస్తోన్న పాక్.. తాజాగా దాన్ని అంగీకరించింది. తమ కీలక ఎయిర్‌బేస్‌లపై భారత్ వైమానికి దాడులు జరిపిందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మీడియా సాక్షిగా ఒప్పుకున్నారు. మే 10 తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారతదేశం జరిపిన ఖచ్చితమైన దాడులను ధ్రువీకరించారు.

## సంక్షేమం తెలంగాణను
# సంక్షోభంలోకి నెట్టారు
### మాజీ ఎంపి మాలోత్ కవిత

**మహబూబాబాద్,(నినాదం):** రైతు సంక్షేమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగిందని , కానీ కాంగ్రెస్ వచ్చాక దానిని పూర్తిగా విస్మరించారని మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. సకల జనుల అభ్యున్నతే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగిందని శనివారం నాడిక్కడ అన్నారు. రైతుల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతులకు అండగా నిలిచేలా పెట్టుబడి పథకం దేశం ఎక్కడైనా అమలు చేస్తున్నారా చెప్పాలన్నారు. కానీ కాంగ్రెస్ సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని అన్నారు. కెసిఆర్ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదో కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. ప్రతి వర్గానికి చేదోడువాదోడుగా నిలిచేలా పథకాలు అమలు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. నాయకులు తమ స్వలాభం కోసం, స్వార్థం కోసం సిద్ధాంతాలను విస్మరించడం వల్లే బిఆర్ఎస్ ఓడిందని స్పష్టం చేశారు. తండాలన్నీ కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎన్నికలు జరిపిన ఘనత కెసిఆర్‌దన్నారు. ఇకపోతే ఏటా వర్షాకాలంలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం మాయమయ్యిందని అన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గడంతో వర్షాలు సమృద్ధిగా కురువడం లేదన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే అందరూ మొక్కలు నాటడమే మార్గమని కెసిఆర్ గుర్తించారని అన్నారు. రైతులు వర్షంపై అధారపడి పంటలు పండిస్తారని వానలు కురవాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని తెలిపారు.

## కొనసాగుతన్న సరస్వతీ పుష్కరాలు
### పుణ్యస్నానం ఆచరించిన మంత్రి తుమ్మల

**అమరావతి, (నినాదం):** కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. పుష్కర ఘాట్‌లో మూడో రోజు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారాయి. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో కాళేశ్వరానికి చేరుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పుణ్య స్నానం ఆచరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలకు సహకరించారు. ఇకపోతే కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల వాహనాలకు టోల్ ట్యాక్స్ రద్దు చేశారు. ఈమేరకు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. వాహనాల రద్దీ నియంత్రణకు టోల్ ట్యాక్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

**హైదరాబాద్, (నినాదం):** డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## మహిళలే దేశానికిఆదర్శం

భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పొందిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

**హైదరాబాద్, (నినాదం):** దశాబ్దాలపాటు- దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

# పంద్రాగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సులు

కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్ లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం అని బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణకు ఇదొక్కటే మార్గమని అన్నారు. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించానని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు.. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు- చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు..

అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.


# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు

**అనంతలో తిరంగా ర్యాలీ**
**భారత్ సత్తా చాటిందన్న మంత్రి పయ్యావుల**



**అనంతపురం, (నినాదం):** ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. జాతీయ జెండా చేత పట్టు-కుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్.. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర, బండారు శ్రావణి ఇతర ప్రజా ప్రతినిధులు సహ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ,మాజీ సైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటా మన్నారు. ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసింద న్నారు. పెహల్గాంలో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీస్తే.. మన సైనికులు కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశారన్నారు. గుంటూరులో ఆపరేషన్ సింధూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొ న్నారు. ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలు.. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హ్యాట్సాఫ్ అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యం అని పెమ్మసాని చెప్పుకొచ్చారు.

# ముంబైలో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదుల పట్టివేత



**ముంబై, (నినాదం):** పహల్గాం ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగుతోంది. తాజాగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు ఐసిస్ అనుమానిత ఉగ్రవాదులను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు అరెస్ట్ చేశారు. ఇండోనేషియాలోని జకార్తా నుంచి భారత్‌కు వచ్చిన ఐసిస్ సభ్యులు అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హా ఖాన్‌లను అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి విమానాశ్రయంలోని టెర్మినల్ 2 వద్ద వీరు అనుమానాస్పదంగా తచ్చాడుతుండడంతో ఇమిగ్రేషన్ బ్యూరో అధికారులు అడ్డుకున్నారు. ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు- గుర్తించామన్నారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. 2023లో మహారాష్ట్రలోని పుణెలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ (ఐఈడీలు) తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో స్థానిక పోలీసులు ఇప్పటికే వీరిని గాలిస్తున్నట్లు సమాచారం. అప్పట్లో వీరు భారత్‌లో ఉన్న స్లీపర్ సెల్స్‌తో దేశంలో ఉగ్ర కుట్రలకు ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. అదే ప్రదేశంలో స్లీపర్ సెల్స్‌కు బాంబు తయారీ శిక్షణ వర్క్‌షాప్‌ను నిర్వహించారని అధికారులు తెలిపారు. వారిని పట్టుకోవడానికి సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించినట్లు- తెలుస్తోంది. గత రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో ముంబయికి రావడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు. వీరితో కలిపి ఇప్పటివరకు 10మంది ఐసిస్ సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు- తెలిపారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలనే భారత ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడం కోసం ఎన్ఐఏ తీవ్రంగా ప్రయత్నిస్తోందని అధికారులు పేర్కొన్నారు. భారత్‌లో ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడానికి ఏజెన్సీ చేస్తున్న ప్రయత్నాలలో ఈ అరెస్టులు ఒక ప్రధాన ముందడుగని తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎన్ఐఏ బృం దాలు ఉగ్రవాదుల జాడ కోసం జమ్మూకశ్మీర్ అంతటా జల్లెడ పడుతున్నాయి. శనివారం స్థానిక అధికారులతో కలిసి ఉత్తరకశ్మీర్‌లోని కుప్వారా, శ్రీనగర్, గండర్‌బాల్, బారాముల్లా సహా 10 ప్రదేశాల్లో సోదాలు చేపట్టినట్లు- అధికారులు పేర్కొన్నారు. మరోవైపు పంజాబ్‌లోని బబ్బర్ ఖల్సా ఉగ్రవాద సంస్థకు చెందిన 15 ప్రదేశాలపై ఎన్ఐఏ బృందాలు దాడులు చేశాయి.

## ఆ అరెస్ట్‌ల వెనుక కుట్ర కోణం

పార్టీతో జతకట్టి వైఎస్ జగన్‌ను అక్రమ కేసులతో జైలులో పెట్టి, ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం" అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైఎస్సార్‌సీపీ నేతలను, గత ప్రభుత్వ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారు. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుంది. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు. ధనుంజయ రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది" అని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

# నేడు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష..
### వాచ్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు, పర్సులపై నిషేధం

**హైదరాబాద్, (నినాదం):** ఐఐటీల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఆదివారం నిర్వహించనున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ పరీక్షకు అధికారులు అన్నీ ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు డిజిటల్ వాచ్‌లే కాకుండా అనలాగ్ వాచ్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు, పర్సులను కూడా అనుమతించరు. విద్యార్థులు చెప్పులు, శాండిల్స్ మాత్రమే ధరించాలి.

# మిషన్ భగీరథకు మోకాలడ్డు

దేవరకొండ, మునుగోడు, ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్టు ఆనటి కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని నేటికీ పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరడం లేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిండి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు- చేస్తారు. మిడ్ డిండి ద్వారా డిండి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమా రు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు.

# వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

**విజయవాడ, (నినాదం):** వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణంచెందారు. కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తుని హైవేపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. వేగంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్ కి తరలించారు. మృతులు రాజమండ్రి అపోలో ఫార్మసి సిబ్బందిగా పోలీసులు గుర్తించారు. శుక్రవారం రాజమండ్రి నుంచి విశాఖపట్నంలో మీటింగ్ కి వెళ్లి, అనంతరం తిరిగి రాజమండ్రికి వస్తుండగా అర్ధరాత్రి ప్రమాదం చోటు-చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తమ ఆత్మీయులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇకపోతే శ్రీకాకుళం జిల్లాలో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రూరల్ మండలంలోని జాతీయ రహదారిలో నీలం జూట్ మిల్ దగ్గర ట్రావెల్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసమయ్యారు. శ్రీకాకుళం రూరల్ పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు. బరంపురం నుంచి శ్రీకాకు ళం వెళ్తున్న ట్రావెల్ బస్సును ఓ గ్రానైట్ లారీ ఢీట్టింది. దాంతో వెనకాలే ఉన్న మరో గ్రానైట్ లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. సడన్ బ్రేక్ కారణంగా వెనుక నున్న లారీ క్యాబిన్‌పై ఓ గ్రానైట్ బ్లాక్ పడింది. లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటనలో మొత్తం గా బస్సుతో సహా 4లారీలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిలో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## ముంబై విమానాశ్రయానికి బాంబు బెదిరింపు
### బెదిరింపు మెయిల్ రాకతో పోలీసుల అప్రమత్తం

**ముంబై, (నినాదం):** ముంబై విమానాశ్రయ పోలీసులకు బాంబు బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రసిద్ధ తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ ను పేల్చేస్తామని బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, ఈ ఇమెయిల్ నేరుగా పోలీసుల అధికారిక ఇమెయిల్ ఐడికి పంపబడింది. ఉగ్రవాది అఫ్జల్ గురు, సాయిబాబు శంకర్ ఉరిశిక్షలను బెదిరింపు మెయిల్‌లో దుండగులు ప్రస్తావించినట్లు సమాచారం. వారిద్దరిని అన్యాయంగా ఉరితీశారని ఆరోపిస్తూ..ముంబైలోని రెండు ప్రముఖ ప్రదేశాలపై దాడులు చేస్తామని బెదిరించినట్లు- అధికార వర్గాలు తెలిపాయి. బెదిరింపు ఈమెయిల్ అందిన వెంటనే ముంబై పోలీసులు రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. విమానాశ్రయం, హోటల్ ప్రాంగణాలను స్కాన్ చేయడానికి బృందాలను నియమించారు. రెండు ప్రదేశాలలో భద్రతను పెంచారు. ముంబైలోని కీలక ప్రదేశాలలో నిఘా పెంచినట్లు అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతానికి ఎటు-వంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని అధికారులు చెప్పారు. ఈమెయిల్ ద్వారా బెదిరింపు వెనుక ఉన్న వ్యక్తిని గుర్తించడానికి అధికారులు ప్రస్తుతం దర్యాప్తు చేపట్టారు.

## లారీని ఢీకొట్టిన కారు..ముగ్గురి మృతి

**అన్నవరం, (నినాదం):** కాకినాడ జిల్లా తుని వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది . ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. మృతులంతా రాజమహేంద్రవరం అపోలో ఫార్మసీ ఉద్యోగులు. మృతులను రాజమహేంద్రవరానికి చెందిన గెడ్డం రామ రాజు, హాజరత్ వాలీ, తణుకుకు చెందిన వరాడ సుధీర్‌గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ గోనా శివశంకర్, వెంకట సుబ్బారావును చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సమావేశానికి హాజరై కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆగిఉన్న లారీ విశాఖపట్నం నుంచి మండపేటకు ఐరన్ లోడ్‌తో వెళ్తోంది.

**రోడ్డు ప్రమాదంపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి**

ఈ ప్రమాదంలో ముగ్గురి మృతి పట్ల మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తిరుపతి గంగమ్మ జాతరకు
# అరుదైన గుర్తింపు
### పాఠ్యాంశంగా చేర్చిన తమిళనాడు ప్రభుత్వం

**తిరుపతి, (నినాదం):** రాయలసీమలో సుప్రసిద్ధ జాతరగా పేరొందిన తిరుపతి తాతయ్య గుంట 'గంగమ్మ జాతర'కు అరుదైన గౌరవం దక్కింది. పాఠ్య పుస్తకాలలో జాతరను పాఠ్యాంశంగా తమిళనాడు ప్రభుత్వం పెడుతోంది. పదో తరగతి తెలుగు రీడర్‌లో గంగ జాతర పాఠ్యాంశం ఉంటుంది. ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పేట శ్రీనివాసులు రెడ్డి రాసిన గంగ జాతరను తమిళనాడు సర్కార్ పాఠ్యాంశంగా ముద్రించింది. జానపద సాహిత్యాన్ని ఆదరించిన తమిళనాడు ప్రభుత్వానికి రచయిత పేటశ్రీ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ 2023లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గంగమ్మ తల్లి జాతరకు దాదాపు తొమ్మిది శతాబ్దాల గొప్ప చరిత్ర ఉంది. గంగమ్మను శ్రీ వేంకటేశ్వర స్వామి చెల్లెలుగా భావిస్తారు. శ్రీవారికి స్వయాన చెల్లెలుగా టీ-టీ-డీ నుంచి గంగమ్మ సారె అందుకుంటోంది. సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని అనుసరిస్తూ జాతరలో రోజుకో వేషం ధరిస్తూ ఏడు రోజుల పాటు- భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. దుష్టుల నుంచి స్త్రీలను కాపాడటానికి స్వయానా అమ్మవారు వివిధ వేషాలతో సాక్షాత్కరించిందన్న విశ్వాసంతో భక్తులు మొక్కులు చెల్లించుకొంటు-న్నారు. మాతంగి వేషంలో మగవారు మహిళల దుస్తులతో నృత్యం చేస్తూ.. అమ్మవారిని దర్శించుకోవడం జాతరలో ప్రత్యేక ఆకర్షణ. ప్రతి ఏడాది చైత్రమాసం చివరి వారంలో ఏడు రోజుల పాటు- జాతర జరుగుతుంది.

## 32వేల మంది మహిళలు మిస్సింగ్ ..
### అన్న పవన్ ఎందుకు మాట్లాడట్లేదు: వైసీపీ నేత శ్యామల ఫైర్



**అమరావతి, (నినాదం):** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు 32వేల మంది మహిళలో ఏపీలో మిస్ అయ్యారని చెప్పిన పిఠాపురం పిఠాధిపతి పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఆయన ఎంతో గోల పెట్టారని గెలిచిన తరవాత ఒక్క మాట మాట్లాడలేదని అన్నారు. ఆయన సొంత నియోజకవర్గంలోనే మహిళలకు అన్యాయం జరుగుతున్నా ఇప్పుడు మాట్లాడటం లేదని మండిపడ్డారు. మాజీ మంత్రిగా చేసిన విడదల రజినిపైనే పోలీసులు అసభ్యంగా మాట్లాడితే టీడీపీ ప్రభుత్వం వాళ్లు ఒక్కరు కూడా స్పందించలేదని అన్నారు. మాజీ మంత్రిగా చేసిన మహిళకే రాష్ట్రంలో రక్షణ లేకపోతే సామాన్య మహిళలకు ఏం రక్షణ ఉంటుందని ప్రశ్నించారు. అంతే కాకుండా ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిల అక్రమ అరెస్టులను తాము ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. దొంగ సాక్ష్యాలు, తప్పుడు స్టేట్మెంట్లతో ఈ అరెస్ట్ జరిగిందని మండిపడ్డారు. కూటమి సర్కార్ కక్ష్య సాధింపు చర్యల్లో బిజీగా ఉందని మండిపడ్డారు.

# జల్సాలకు అలవాటు పడి మోసాలు
### కార్లు అద్దెకు నడుపుతూ యజమానులకు టోకరా

**విజయవాడ, (నినాదం):** చాలామంది పేకాట, బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలవుతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా.. మరికొందరు ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యంకు బానిసైన ఓ వ్యక్తి కార్లు రెంటు-కు తీసుకొని.. యజమానులకు టోకరా వేశాడు. ఈఘటన విజయవాడలో చోటు-చేసుకుంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా.. మరికొందరు ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యంకు బానిసైన ఓ వ్యక్తి కార్లు రెంటుకు తీసుకొని.. యజమానులకు టోకరా వేశాడు. ఈఘటన విజయవాడలో చోటు-చేసుకుంది.ట్రావెల్స్ తిప్పే యజమానులను సాయిరాం టార్గెట్ చేశాడు. సాయిరాం విజయవాడలోని పలు ప్రాంతాల్లో కార్ రెంటుకు తీసుకుని.. మొదట్లో ఒకటి, రెండు అద్దెలు కరెక్టుగా ఇచ్చేవాడు. నమ్మకం కుదిరాక పది రోజులు ఊరు వెళ్తున్నాను అని చెప్పి.. కార్లు తీసుకెళ్లి వేరే వేరే ప్రాంతాల్లో తాకట్టు- పెట్టేవాడు. వచ్చిన డబ్బుతో జూదాలు ఆడేవాడు. విజయవాడ పెనమలూరులో నివాసం ఉంటున్న కుందేటి సాయిరాం అనే వ్యక్తి పేకాట, ఆన్ లైన్ బెట్టింగ్ సహా మద్యంకు బానిసయ్యాడు. విజయవాడ కుమ్మరి పాలెం ప్రాంతానికి చెందిన కళ్యాణ్ అనే ట్రావెల్స్ యజమాని దగ్గర మార్చి 13వ తారీఖున మారుతి స్విఫ్ట్ డిజైర్ కారును సాయిరాం అద్దెకు తీసుకున్నాడు. కారు ఇంతకీ తిరిగి ఇవ్వకపోవడంతో.. ట్రావెల్స్ యజమాని కళ్యాణ్ భవానిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా పడమట, పెనమలూరు పోలీసు స్టేషన్లలో కూడా కేసులు నమోదైనట్లు- తేలింది. విజయవాడలో పలు ప్రాంతాల్లో కార్లు రెంటు-కు తీసుకొని రూ.50 లక్షల టోకరా వేశాడని తెలిసింది. పోలీసులు సాయిరాం కోసం గాలిస్తున్నారు.

# భక్తులతో కిక్కిరిసిన కాళేశ్వరం

- వర్షానికి కుప్పకూలిన సదుపాయాలు
- ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం ఫెయిల్యూర్ అంటున్న భక్తజనం
- ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం రంగంలోకి దిగిన కలెక్టర్ ఎస్పీ
- వీఐపీల కోసమే పుష్కరాల అంటూ భక్తుల ఆగ్రహం

**భూపాలపల్లి బ్యూరో / మహాదేవపూర్ మే 17, ( నినాదం న్యూస్):** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సరస్వతీ పుష్కరాలలో మూడవరోజు శనివారం కాళేశ్వరం భక్తుల తాకిడితో కిక్కిరిసిపోయింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి త్రివేణి సంఘంలో ఏర్పాటుచేసిన సౌకర్యాలని కుప్పకూలిపోయాయి. రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతుందని గమనించిన అధికారులు మాత్రం సౌకర్యాలు కల్పనలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో శనివారం మహాదేవపూర్ నుండి కాళేశ్వరం వెళ్లే రహదారిలో సుమారు 7 కిలోమీటర్లు ట్రాఫిక్ జాం ఏర్పడింది. సుమారు మూడు గంటల పాటు పుష్కర స్నానానికి తరలివచ్చే భక్తులు ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుంటూ ఉండటంగమనార్హం.

**సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం ఫెయిల్యూర్**

రాష్ట్ర ప్రభుత్వం కాలేశ్వర క్షేత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సరస్వతి పుష్కరాలలో భక్తులకు సౌకర్యాలు సరిగా కల్పించలేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.







విఐపి లకు మాత్రమే సౌకర్యాల కల్పన చేశారు కానీ సామాన్య భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించ లేదంటూ భక్తులు విమర్శలు చేశారు.

**ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం రంగములోకి దిగిన కలెక్టర్ ఎస్పీ**

శనివారం పుష్కర స్నానం కోసం భారీగా వాహనాలు రావడంతో సుమారు 7 కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది దీంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే ద్విచక్ర వాహనంపై బయలుదేరి ట్రాఫిక్ ను క్లియర్ చేసే పనిలో పడ్డారు.

**టోల్ గేట్ రద్దు**

సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వచ్చే భక్తుల వాహనాలకు 100 రూపాయల టోల్ గేట్ వసూల్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రద్దు చేశారు. టోల్గేట్ రుసుముతో ట్రాఫిక్ జామ్ ఎక్కువగా ఏర్పడుతుందని గమనించిన కలెక్టర్ భక్తుల వద్ద నుండి టోల్ వసూలు చేయకూడదని ఆదేశించారు.

**సౌకర్యాల పునరుద్ధరణ**

శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి త్రివేణి సంగమం క్షేత్రంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతులు కుప్పకూలి పోవడంతో వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరన్ ఖరే లు యుద్ధ ప్రాతిపదికన భక్తులకు వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు చేసుకోకుండా జిల్లా ఉన్నతాధికారులు తీసుకుంటున్న చర్యలను పలువురు అభినందించారు.

HINDUJA HOUSING FINANCE LIMITED
HINDUJA HOUSING FINANCE కార్పొరేట్ కార్యాలయం : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015

**అనుబంధము-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీసును జారీచేసినారు. సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులు పూర్తి అయిన తరువాత రుణగ్రహీతలు/ హామీదారులు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

ఖాతా నెం. & రుణగ్రహీతల పేరు మరియు చిరునామా

AP/HDB/HYDB/A000000246 & AP/HDB/JDMT/A000000075. 1) శ్రీ నిఖిల్ జాకబ్ తాటిపత్రి, 2) శ్రీ పారేక వజ్రకళ, ఇం.నెం.6-67, ఇందిరానగర్, బోడుప్పల్, హైదరాబాద్- 500039 / డిమాండ్ నోటీస్ తేది & మొత్తం : 21.12.2024 & రూ.8,20,064/- / లాంఛన ప్రాయం స్వాధీనతా తేది : 12.05.2025.

**ఆస్తి వివరణ :** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో బోడుప్పల్ గ్రామం వద్ద గల ప్లింత్ ఏరియా 130 చ.అ.లు కలిగియుండి 100 చ.గ.లు లేదా 83.6 చ.మీ.ల విస్తీర్ణం, గ్రామకంఠంలో ఇం.నెం.6-67 గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 20' వెడల్పు రోడ్, **దక్షిణం:** పొరుగువారి ఇల్లు, **తూర్పు:** ఇం.నెం.6-68, **పడమర:** ఇం.నెం.6-66.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును.

సం/- అధీకృత అధికారి
తేది: 18.05.2025, ప్రదేశము : తెలంగాణ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## తిరంగ ర్యాలీలో పాల్గొనుటకు తరలివెళ్లిన గాజులరామారం డివిజన్ బీజేపీ నేతలు



**కుత్బుల్లాపూర్, మే 17 (నినాదం న్యూస్) :** ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుండి జరిగే తిరంగా ర్యాలీలో పాల్గొ నేందుకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ నుండి బిజెపి నేతలు అభిమానులు బిజెపి నేత కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్ నేత, అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మురళీకృష్ణ, శివానంద్, నరేష్, లక్ష్మణ్, శ్రీధర్, జగదీష్, వీరాచారి, మంజునాథ్, శారద, రమాదేవి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులూ, శిశుమందిర్‌కు సహకరించండి

- శిశు మందిర్ లో సీబీఎస్ఈ అమలు భేష్
- నూతన భవన నిర్మాణ పనులు పురోగతి అభినందనీయం
- కరీంనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి సంజయ్

**కరీంనగర్, మే 17(నినాదం న్యూస్) :** కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడంపట్ల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తు న్నాయని కొనియాడారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే తాను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలు గుతున్నానని చెప్పారు.శనివారం రోజున ఉదయం కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు.



తరగతి గదులను సందర్శించారు. భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పనుల పురోగతిపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఈ స్కూల్ భవిష్యత్ తరాలకు, విద్యా ప్రగతికి నూతన దిశగా మార్గనిర్దేశం చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి %జదీూజు% ప్రారంభించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. "శిశుమందిరాలు సమాజ పరిరక్షణలో, మానవీయ విలువల పెంపొందింపులో, దేశ భవిష్యత్ కోసం విలువైన కొత్త తరాన్ని తయారు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నేను ఈ స్థాయిలో ఈ దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవడానికి శిశుమందిర్ విద్యే పునాదిగా నిలిచింది. శిశుమందిర్ లో చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను, అని తెలిపారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అట్లాగే శిశు మందిర్ పూర్వ విద్యార్థులంతా శిశు మందిర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. వీరితోపాటు తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుం దనే విశ్వసించే జాతీయవాదులు, దాతలందరూ సరస్వతి శిశు మందిర్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, అజితేష్ బిల్డర్, ఇంజినీర్ రాఘవ కృష్ణ, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగం దుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, పాక సత్యనారాయణ, గోనె భూమయ్య, దావులూరి మురళీధర్, గట్టు శ్రీనివాస్, గుగ్గిలపు రమేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, సీఏ నిరంజనాచారి, పులాల శ్యామ్, మూల ప్రభాకర్ రెడ్డి ఆచార్యుల బృందం ఈ కార్యక్రమాని కి హాజరై విలువైన సూచనలు చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.

## చికిత్స పొందుతూ గుర్తుతెలియని రోగి మృతి



**జవహర్ నగర్ మే 17 (నినాదం న్యూస్):** గాంధీ హాస్పటల్లో చికిత్స పొందుతూ ఎయిడ్స్ బారిన పడిన ఒక వ్యక్తి మరణించిన సంఘటన గాంధీ హాస్పిటల్ లోచోటుచేసుకుంది. జవహర్ నగర్ సెక్షన్ ఇంచార్జ్ శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 14వ తేదీన గాంధీ హాస్పిటల్ సికింద్రాబాద్ నుండి ఒక కాల్ అందుకున్నానని దీనికి సంబంధించి ఎరా కార్ బాలాజీ అనే వ్యక్తి ఈనెల 7వ తేదీన అంబులెన్స్ ద్వారా ఎయిడ్స్ వ్యాధితో హాస్పిటల్లో చేరాడని. ఎరా కార్ బాలాజీ చికిత్స పొందుతూ ఈనెల 13 తేదీన మరణించారు. అతనికి బంధువులు కానీ తెలిసిన వారు కానీ ఎవరూ లేరని అతని మృతి గురించి వైద్యులు ఎటువంటి అనుమానాలు లేవని పేర్కొన్నారు. ఇతని ఆచూకీ కోసం, బంధువులు, తెలిసినవారు ఎవరైనా పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కోరారు.

## కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ఏడుకొండలస్వామిగా, అనాథ రక్షకుడిగా, ఆర్తజనదీక్షాదక్షుడుగా, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడిగా అన్నింటికీమించి గోవిందుడుగా కొలవబడుతున్న కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆకాంక్షించారు. శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవో కాలనీలో గల శ్రీ భూ నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రి ప్రగడ సత్యనారాయణ, టీఎన్జీవో కాలనీ వాసులు సుధాకర్, కారెం రవీందర్ రెడ్డి, విఠల్, కృష్ణ రెడ్డి, హన్మ నాయక్, కృష్ణ మోహన్, సంజీవయ్య, భక్తులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మోటార్స్, ఇండ్లు చోరికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఎస్ఐ చలికంటి నరేష్**



**హుజూర్ నగర్ ( గరిడేపల్లి), మే 17(నినాదం న్యూస్) :** వ్యవసాయ మోటార్స్,ఇండ్లు చోరికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో రైతులకు,ప్రజలకు ఎస్ఐ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మోటార్లు ఇతర విలువైన సామాగ్రి దొంగతనానికి గురవుతుందనందున,వ్యవసాయ బావుల వద్ద మోటార్స్ వదలకుండా ఇంటికి తీసుకువెళ్ళి భద్రంగా ఉంచుకోవాలన్నారు.ప్రజలు ప్రయాణాలకు వెళ్లితే ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని,ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు. ముందుగా తగు చర్యలు తీసుకోవటం వల్ల గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుకోవచ్చుని, పోలీసులు ప్రజలు సహకారంతో సమర్ధవంతంగా పనిచేయగలుగుతారని అన్నారు.

## సీనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని మెకానిక్ శ్రీను జన్మదిన వేడుకలు

**వనపర్తి ప్రతినిధి, మే 17(నినాదం న్యూస్) :** వనపర్తి పట్టణ నాయకుడు, సీనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని మెకానిక్ శ్రీను జన్మదిన వేడుకలు శనివారం ఆయన కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఫోటో ప్రేమ్ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య మాట్లాడుతూ మెకానిక్ శ్రీను సీనియర్ ఎన్టీఆర్ పై ఉన్న అభిమానంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే కాకా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో కూడా వివిధ గ్రామాల్లో, పట్టణాల్లో సీనియర్ ఎన్టీఆర్ డ్యాన్స్ గ్రూపు వారు ఏర్పాటు చేసే వేదికలపై తను సొంత ఖర్చులు పెట్టుకుని సీనియర్ ఎన్టీఆర్ గెటప్ తో అలరించేవారని అన్నారు. అలాగే వనపర్తి పట్టణంలో తన సొంత ఖర్చులతో సీనియర్ ఎన్టీఆర్ జన్మదినం రోజున ఎన్నో సంవత్సరాలు వివిధ పట్టణాల నుంచి కళాకారులను పిలిపించి డాన్స్ ప్రోగ్రాములు నిర్వహించి తను కూడా సీనియర్ ఎన్టీఆర్ గెటప్ తో పాత్ర పోషించి వనపర్తి పట్టణ ప్రజలకు ఎంతో వినోదం, ఆహ్లాదాన్ని ఇచ్చేవారని చెప్పారు. అలాగే వనపర్తి పట్టణంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ కుల మత భేదం లేకుండా ఆర్థిక సహాయ, సహకారాలు అందిస్తూ వనపర్తి పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజా




సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు వివిధ రకాల సేవలు చెస్తూ, వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నారని అన్నారు. మరి ముఖ్యంగా జమ్ములమ్మ గుడికి మున్సిపల్ కార్యాలయం పక్క నుంచి రోడ్డు కావాలని ప్రజల సహకారంతో దీక్ష చేసి, ప్రజా ప్రతినిధులను ఒప్పించి, మునిసిపల్ కార్యాలయం పక్క నుంచి రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో వనపర్తి పట్టణంలోని 22 వార్డులో ప్రజలకు నిత్యవసర సరుకులు పంచుతూ వారికి ఆర్థిక సహాయలు చేస్తూ



22 వ వార్డులో కరోనాతో మరణించిన వారికి ఎంతో ధైర్యంతో దగ్గరుండి వారి వారి సాంప్రదాయాల ప్రకారం దగ్గరుండి అంత్యక్రియలను నిర్వహించారని గుర్తు చేశారు. 22 వ వార్డుకు చెందిన భాను మరదలు కొడుకు రుద్రాన్ష కి గుండె ఆపరేషన్ చేయించేందుకు ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించి నేడు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఆయన చెప్పారు

# స్త్రీ స్వేచ్ఛకు ప్రతిబింబం.. గుడిపాటి వెంకట చలం

**మే 18 చలం జయంతి**



తెలుగు సాహిత్యంలో సాంప్రదాయానికి మించిన ప్రశ్నించే ధోరణి, ఆత్మ పరిశీలనతో కూడిన తాత్వికతకు ప్రతీకగా నిలిచిన రచయిత గుడిపాటి వెంకట చలం. ఆయన రచనలు నాటి తెలుగు సమాజాన్ని గణనీయంగా కదిలించాయి. స్త్రీల జీవితాలలోని మౌనాన్ని గొంతెత్తించి మాట్లాడించిన మానవతావాది, భావ చిత్రకారుడు చలం సాహిత్య జీవితం అనేక ధీమతులకి మూల పునాది. ఆత్మవేదన రచయిత అయిన చలం కలం ద్వారా ఆడవారి బాధలకు స్వరం వచ్చిందంటే అతిశయోక్తి కాదు. చలం రాసిన ప్రతి పంక్తిలో ఒక ఆత్మ అన్వేషణ, ఒక్కో వాక్యంలో ఒక తాత్విక యాత్ర దర్శనమిస్తుంది. 1894 మే 18న మద్రాసు ప్రెసిడెన్సీ లోని వల్లూరి పాలెంలో జన్మించిన చలం, సంపన్న బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు. తండ్రి కొమ్మూరి సాంబశివరావు, తల్లి వేంకట సుబ్బమ్మ. కానీ తన తాత గుడిపాటి వెంకట రామయ్య దత్తత తీసుకోవడంతో "గుడిపాటి" ఇంటిపేరు అయింది. బాల్యంలోనే ఇతిహాస, పురాణాలపై ఆసక్తి పెరిగింది. తండ్రి తల్లిపై చూపిన కఠినత, చెల్లెలి బాల్యవివాహం వంటి అనుభవాలు అతని లోపల ఒక ప్రశ్నించే మానసికతకు బీజం వేశాయి. 1911లో పిఠాపురం మహారాజా కళాశాలలో చేరిన చలం, అక్కడి బ్రహ్మ సమాజ ప్రభావిత మేధావి రఘుపతి వెంకటరత్నం నాయుడు ద్వారా బ్రహ్మ వాదానికి ఆకర్షితుడయ్యాడు. తరువాత మద్రాసులో బి.ఎ. చదువుతుండగా, భార్య రంగనాయకమ్మను సెయింట్ థామస్ కాన్వెంట్ స్కూల్‌లో చేర్పించి, ఆమెను స్వయంగా కాలేజీకి తీసుకెళ్లేంత పురోగామి మానసికత ఉన్న వ్యక్తిగా చలం కనిపించారు. ఇది అప్పటి సమాజంలో సాహసమే! కాకినాడ కళాశాల ట్యూటర్‌గా ఉద్యోగం చేస్తున్నప్పుడు చలాన్ని వ్యక్తిగతంగా, సాహిత్యంగా మలచింది. రాజమండ్రిలో ఉండగా ఆలోచనల కోసం అద్దె ఇల్లు దొరకక పోవడం, పశువుల పాకలో నివాసం ఉండడం... ఇవన్నీ అతని నిరాశ, విప్లవాన్ని సంకేతాలుగా నిలిచాయి.

ఇటీవలికాలంలో కూడా చలం రచనలు చదివితే "మైదానం", "బ్రాహ్మణీకం", "అమీనా", "సావిత్రి" %-% ప్రతి నవలలో ఒక నిజమైన స్త్రీ క్షోభ, విముక్తి కోసం కొట్టుకుంటున్న హృదయ ధ్వని వినిపిస్తుంది. ఆయన వ్యాసాలు, కథలు, ఆత్మకథ "జీవిత యాత్ర"లో ఆయుధాల్లాంటి పదబలంగా నిలిచాయి ఆయన శైలి ప్రత్యేకం. అశ్లీలతగా అభ్యంతరాలు వచ్చినా ఆయన రాసినది అసత్యం కాదు. అది అప్పటి నమ్మకాల నరాలను వేధించే నిజం. ఆయన వాక్యాలు సహజమైనా, వాటిలోని భావం ఆలోచన కలిగించేది. తాత్వికత, ప్రేమ, స్వేచ్ఛ ఈ మూడు ఆయన రచనలకు మూలాధారాలు. అప్పటి సమాజం ఆయనను విమర్శించినా, చలం పట్టించు కోలేదు. టాగోర్, వివేకానంద, బ్రహ్మ సమాజ భావజాలంతో మానవతా విలువలు ఆయనకు బలాన్ని ఇచ్చాయి. చలం తన ఆత్మ విచారణను మాత్రమే కాదు, సమాజానికి అవసరమైన ప్రశ్నల్ని కూడా కలం ద్వారా లేఖనం చేశాడు. 1979 మే 4న చలం తిరువన్నామలైలో తాత్వికతలో లీనమై ప్రశాంతంగా మరణించారు. శేషజీవితాన్ని "అహం" ను అంగీకరించకుండా గడిపారు. అదే ఆయన తత్వచింతనకు పరాకాష్ఠ. గుడిపాటి వెంకట చలం జీవితం ఒక విప్లవ సంచిక. ఆయన రచనలు సమాజానికి నీతులు చెప్పే రచనలు కావు. అవి ఆత్మ పరిశీలనకి ప్రేరణలు, స్వేచ్ఛ కోసం పోరాడే కలం పదాలు. స్త్రీలను పునఃపరిశీలించే దృష్టిని తెలుగు పాఠకులకు కల్పించిన ధైర్యవంతుడు చలం. నేటికీ ఆయన రచనలు చదివితే మనలో ఉన్న సంప్రదాయాల మూలాలను ప్రశ్నించే శక్తి కలుగుతుంది. చలం... ఒక రచయిత కాదు, ఒక మానవతా భావం.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్..**
**9440595494**

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ పోరు చేపట్టాలి !

కాశ్మీర్ లేకుంటే పాక్ బతుక జాలదు. రాజకీయాల్లో రాణించాలంటే కాశ్మీర్ అంశం కావాలి. కాశ్మీర్ అంశం లేకుంటే మిలిటరీని పట్టించుకోరు. కాశ్మీర్ లేకుంటే ఉగ్రవాదులు మనజాలరు. ఇన్నిరకాలుగా కాశ్మీర్‌తో పాక్ రాజకీయాలు ముడిపడి ఉన్నాయి. దీనంతటికీ విభజన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం, కాశ్మీర్ విషయంలో నెహ్రూ అనుసరించిన మెతకవైఖరి కూడా కారణం. ఆ తరవాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ దీనిని కొనసాగించడం వల్ల కూడా కాశ్మీర్ రావణ కాష్టంలా మారింది. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు పన్నుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదలును చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్థాన్ పదేపదే కాల్పులకు తెగబడు తున్న తీరు దాని కుత్సిత బుద్ధికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటల తో సమాధానం చెప్ప లేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చిన ప్పుడల్లా ఇలా భార్‌తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చ గొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్య పరంగా తప్పటడుగుల వేయడంతో భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కా రాన్ని చేతల్లోకి తీసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు. కాశ్మీర్‌లో జరుగుతన్న హింసాకాండ వెనక పాక్ ప్రోద్బలం నిరంతరాయంగా సాగడానికి కాంగ్రెస్ పాలకులు దోహదప డ్డారు. అందుకే 370 ఆర్టికల్ తరవాత కాశ్మీరీల్లో ఇప్పుడిప్పడే ఆత్మస్థయిర్యం వచ్చింది. బతకాడానికి అవకాశాలు వచ్చాయి. ఇంతకాలం ఉగ్రవాదులకు భయపడి బతికే వారు. ఇప్పుడే అక్కడా స్వేచ్ఛా పవనాలు వీచాయి. ఈ క్రమంలో దీనిని తట్టుకోలేని పాక్పహల్గామ్ దాడితో మళ్లీ చిచ్చు రగిల్చే ప్రయత్నం చేసింది. అయితే దీనికి ప్రభుత్వం దీటైన జవాబివ్వడం ద్వారా గతంలో లాగా మీ ఆటలు సాగవని మోడీ ప్రభుత్వం తేల్చిచెప్పింది. 370 ఆర్టికల్ రద్దు తరవాత ప్రశాంతంగా ఉంటున్న కాశ్మీర్‌లో ఈ మధ్యకాలంలో మళ్లీ ఉగ్రవాదుల బరితెగింపు మొదల య్యింది. పాక్‌లో ప్రభుత్వం మారినా పరిస్థితి మారలేదనడానికి ఇది నిదర్శనం. అడపాదడపా హిందువులు లక్ష్యంగా


సంపాదకీయం



ఉగ్రమూకలు కాల్పులకు తెగబడుతూ ..పహల్గాం ద్వారా రక్తపుటేరులు పారించారు. కాశ్మీర్‌లో ప్రత్యేక హోదాను అడ్డం పెట్టుకుని అక్కడ రాచరికం అనుభవించిన అబ్దుల్లాలో, ముఫ్తీలు కూడా కాశ్మీర్‌లో తమ పెత్తనం కొనసాగేలా చూస్తుంటారు. కాశ్మీర్‌లో ఇప్పటికే 75శాతం పండిట్లను ఊచకోత కోసారు. ఉన్నవారు ఊరు విడిచి వెళ్లిపోయారు. దేశంలో ఎక్కడో ఓ చోట తలదాచుకుం టున్నారు. అయినా వారికి న్యాయం చేయాలన్న జ్ఞానం ఈ నేతలకు లేదు. కాశ్మీర్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొనడం అత్యావశ్యకం. అక్కడి అమాయక ప్రజలు ఉగ్రమూకల కారణంగా జీవితాలు కోల్పోరాదు. వారు ఏ మతం వారైనా సామాన్యులే అన్న విషయం గుర్తించాలి. అందుకే ఇక కాశ్మీర్ విషయంలో తేలాల్సింది పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మాత్రమే. దీనిని అంతర్జాతయ సమస్యను చేయడం ద్వారా పాక్ పీచమణచాలి. కాశ్మీర్‌పై నానాయాగీ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ భారత్‌ను చికాకు పెట్టే పాక్ కుతంత్రాలకు దీటుగా కఠినంగా జవాబివ్వాలి. పాక్ ఆక్రమిత కాశ్మీరీలు కూడా అక్కడ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతు న్నారు. తమను భారత్ కాశ్మీర్‌లో కలపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ సమయంలో 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలు స్వచ్ఛందగా అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులకు కృషి చేస్తూనే ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనానికి అడుగులు వేయాలి. పాక్‌ను దెబ్బ కొడుతూనే పివోకెను స్వాధీనం చేసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు కనుక ఏ మాత్రం తేడా వచ్చినా పాక్‌ను దెబ్బకొడుతూనే ఉండాలి. అలాగే దేశం యావత్తూ కేంద్రం తీసుకుంటున్న చర్యలు స్వాగతించాలి. జమ్మూ–కశ్మీర్ అంశంపై భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ స్వరాన్ని పెంచి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లక్ష్యంగా నినదించాలి. నిజానికి తమ అజెండా ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ అని చెప్పడం ద్వారా సమస్యపై పాక్‌కు సవాల్ విసిరారు. కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇచ్చింది. ఉగ్రవాదం, పివోకెలే తమ అజెండా అని తేల్చింది. ఇంతకాలం కాశ్మీర్ సమస్యను అడ్డుగా పెట్టి అరాచకం చేస్తున్న పాక్‌కు కనువిప్పు కలిగించాలి. ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఆపనంత కాలం పాకిస్థాన్‌తో చర్చలు అసాధ్యమని ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్ స్పష్టం చేయడంతో పాటు, పాక్ కుతంత్రాలను ప్రపంచానికి తెలియచేసారు. ఒకవేళ పాక్‌తో చర్చలు జరపాల్సి వస్తే అవి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) పైనే ఉంటాయని తేల్చి చెప్పారు. ఇది కాక మరో అంశంపై సంప్రదింపులు ఉండబోవని కుండబద్దలు కొట్టారు. ఉగ్రవాదం ద్వారా భారత్‌ను అస్థిరపరిచి విచ్ఛిన్నం చేయాలని పాక్ కుట్ర పన్నుతోందని ప్రపంచం యావత్తూ గుర్తించిన నేపథ్యంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎజెండాగా పనిచేయాలి. 370 రద్దు తర్వాత ఇప్పుడు పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. పాక్ అక్రమ కబ్జా నుంచి పీవోకేకి విముక్తి కల్పించి, భారత్‌లో అంతర్భాగంగా మార్చాలన్న వారి కలను సాకారం చేయాలి. పీవోకే రాజధాని ముజఫరాబాద్‌ను మనం స్వేచ్ఛగా సందర్శించే రోజు రావాలని ప్రార్థిద్దాం. ఇదే క్రమంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల అణచివేతపై పోరాడాలి. అలాగే మన కాశ్మీర్‌లో అశాంతి రాజేస్తున్న ఉగ్రమూకలను చీల్చి చెండాడాలి. పరిస్థితులు ఏమాత్రం చేయి దాటిపోకుండా భద్రతా బలగాలు కృషి చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పాక్ తన ప్రేలాపనలు ఆపడం లేదు. మొత్తంగా కశ్మీర్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కొన్నేళ్లుగా కేంద్రం తీసుకున్న చర్యలు విఫలం అయ్యేలా స్థానిక నేతలు, పాక్ ప్రేరేపిత సంస్థలు పనిచేస్తూ వచ్చాయి. మరోమారు కాశ్మీర్‌లో వేలుపెట్టకుండా పాక్‌కు గట్టి బుద్ది చెప్పాలి. అలాగే కాశ్మీర్‌లో ఉగ్రమూకల ఏరివేతను మరింత సవాల్‌గా తీసుకోవాలి. అక్కడ ఉగ్రవాదులు కాలుపెట్టకుండా కఠినంగా వ్యవహరించాలి. ఉగ్రమూక లకు అండగా నిలుస్తున్న వారు ఎంతటి వారైనా బుద్ధి చెప్పాలి. స్థానికమప్రజల అండ లేకుండా చేయాలి. నాయకులైతే కోర్టు బోనులో నిలబెట్టాలి. వారికి ఆశ్రయం కల్పిస్తున్న వారిని గుర్తించి వారిని కూడా ఏరిపడేయాలి.

## భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం

### ఎట్టకేలకు అంగీకరించిన పాక్ ప్రధాని



ఇస్లామాబాద్ : భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇన్ని రోజులు బుకాయించిన పాక్.. భారత్ దాడులు చేసిందని ఒప్పుకుంది. శుక్రవారం ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాక్ ప్రధాని షరీఫ్ ప్రసంగిస్తూ.. నూర్ ఖాన్‌తోపాటు– పలు వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని అంగీకరించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారత్ ఖచ్చితమైన దాడులు జరిపినట్లు ధృవీకరించారు. భారత ఆపరేషన్ ప్రారంభమైన కొన్ని క్షణాల తర్వాత, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తనను తెల్లవారుజామున 2.30 గంటలకు నిద్రలేపారని షరీఫ్ అన్నారు. జనరల్ మునీర్.. నాకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి దాడుల గురించి తెలియజేశారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే క్షణం. ఆ సమయంలో మా వైమానిక దళం స్థానిక సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించిందని షరీఫ్ చెప్పారు. కాగా, బిజెపి జాతీయ ఐటీ– విభాగం చీఫ్ అమిత్ మాల్వియా.. పాక్ ప్రధాని మాట్లాడిన వీడియో ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. ఇది ఆపరేషన్ సిందూర్.. ధైర్యం, సామర్థ్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. సిందూర్‌తో ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' తో పాక్ పై భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఆ దేశంలోని ఉగ్ర స్థావరాలు, వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. భారత్ దాడితో తోకముడిచిన దాయాది.. చివరికి కాళ్లబేరానికి వచ్చింది. అయితే, ఇన్నాళ్లూ తమకు జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకుంటూ వస్తోన్న పాక్.. తాజాగా దాన్ని అంగీకరించింది. తమ కీలక ఎయిర్‌బేస్‌లపై భారత్ వైమానికి దాడులు జరిపిందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మీడియా సాక్షిగా ఒప్పుకున్నారు. మే 10 తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారతదేశం జరిపిన ఖచ్చితమైన దాడులను ధ్రువీకరించారు.

# కాశ్మీర్ పండిట్లలో భరోసా నింపాలి

## వారిని తిరిగి స్వస్థలాలకురప్పించాలి - పాక్ దుశ్చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**న్యూఢిల్లీ, (నినాదం):**
బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంత కాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడనుంది. పహల్గామ్ ఉగ్ర దాడి, పాక్‌పై భారత్ చర్యలు, ఆపరేషన్ సిందూర్ తరవాత ఇక కాశ్మీర్ నేతల వైఖరి మారాలి. ముఖ్యంగా మెహబూబా ముఫ్తీ తనపాక్ అనుకూల వైఖరిని విడనాడాలి. ఫరూక్ అబ్దుల్లా కూడా మారాలి. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు. పూర్తి పాక్ అనుకూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను ఆదినుంచీ గండి కొట్టారు. అక్కడ 370 ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలకు తోడు మెహబూబా ముఫ్తీ, అబ్దుల్లాలు పాక్‌తో కలసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చ గొడుతూ యువతను పక్కదారి పట్టించారు.అక్కడున్న పండిట్లను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. భారత్‌తో సంబధం లేకుండా కాశ్మీర్‌ను పెంచి పోషించారు. దీనికి ముమ్మాటికీ కాంగ్రెస్‌దే బాధ్యత. 370 రద్దుతో హురియత్ నేతలకు స్థానం లేకుండా పోయింది. అలాగే అక్కడి నుంచి తరిమి వేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. కాశ్మీర్‌లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండిరట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. వారికి అక్కడే ఉద్యోగ, ఉపాధి కార్యాక్రమాలు కల్పించాలి. ఇప్పుడు అదొక పెద్ద టాస్క్‌గా తీసుకుని, దేశంలో ఎక్కడెక్కో ఉంటున్న పండిట్లను తిరిగి కాశ్మీర్‌కు చేర్చాలి. అక్కడి ముఫ్తీలు,అబ్దుల్లాలే ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచుకోవాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం నేతలు వ్యవహరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెడధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్‌లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్‌లో వేర్పాటు వాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరిపోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్దికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండిరట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకాశం వచ్చినా అది సాకారం కావడం లేదు. కాశ్మీర్ సాధారణ స్థితికి రావాడం జీర్ణించుకోలేని ఉగ్రమూకలు పండిట్లను మళ్లీ లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడుతున్నారు. ముందు పండిట్లను కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్‌తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించడంలో చొరవ తీసుకుంటున్నా దానిని విఫలం చేశారు. పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్‌



ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉండాలని కొందరు నేతలు కోరుకుంటున్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. రాజకీయ లబ్ధికి స్థానిక అవకాశాలను ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి. ప్రధాని మోడీ ప్రయత్నాలు ఫలించాలంటే ప్రతిపక్షం కూడా ఆయనకు బాసటగా ఉండాలి. అయితే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ పాలకులు కాశ్మీర్‌లో ఆజ్యం పోస్తూ ఉగ్రవాదులను ఎగదోస్తున్నారు.

# ఏది సత్యం? ఏదసత్యం!?

'జంగ్ ఔర్ మొహబ్బత్ మే సబ్ జాయజ్ హోతా హై' అనేది ఒక హిందీ సామెత. అంటే దీనర్థం యుద్ధం, ప్రేమలో ప్రతీది సమంజసమే. దీన్ని నరనరాన ఒంటబట్టించుకున్న ఇండియా, పాకిస్తాన్ కు చెందిన మీడియా చానళ్లు.. యుద్ధ సమయంలో ఇష్టానుసారంగా వ్యవహరించాయి. సమాజం పట్ల తమకు సైతం ఒక నైతిక బాధ్యత ఉంటుందని మరిచి.. ఫేక్ న్యూస్ ను ప్రసారం చేశాయి. సోషల్ మీడియాలోనూ జోరుగా అసత్య ప్రచారం వైరల్ అయింది. దీంతో ప్రజల్లో భయాందోళనలు, మానసిక ఒత్తిడి రెకెత్తింది. అయితే ఇండియాలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్, ఆల్ట్ న్యూస్, పాకిస్తాన్ లో మీడియా మ్యాటర్స్ ఫర్ డెమోక్రసీ వంటి సంస్థలు ఫ్యాక్ట్ చెక్ చేసి అనేక అసత్య ప్రచారాలను ప్రజల ముందుకు తెచ్చాయి. ఆ తర్వాత కొన్ని చానళ్లు క్షమాపణలు కోరినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. రెండు దేశాల మీడియా చానళ్లపై ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయత తగ్గిపోయింది. మరోవైపు ఆయా దేశాల ప్రజలకు మీడియా వ్యవహరిస్తున్న తీరు తెలిసొచ్చింది.

**అనేక క్లెయిమ్స్ ఫేక్..**

భారత్, పాకిస్తాన్ కు చెందిన న్యూస్ చానళ్లు, సోషల్ మీడియా అకౌంట్లు యుద్ధ సమయంలో చేసిన అనేక క్లెయిమ్స్ ఫేక్ అని ఆ తర్వాత నిర్ధారించబడ్డాయి. భారత రాఫెల్ యుద్ధ విమానం బహవల్పూర్ సమీపంలో కూల్చివేశారని, భారత సైనిక స్థావరంపై దాడి జరిగిందని పాకిస్తాన్ కు చెందిన కొన్ని చానళ్లు, సోషల్ మీడియా ఖాతాలు క్లెయిమ్ చేశాయి. అయితే ఆ వీడియోలు, చిత్రాలు 2021లో పంజాబ్‌లో జరిగిన మిగ్–21 క్రాష్, 2024లో మహారాష్ట్రలో సుఖోయ్–30 క్రాష్‌కు సంబంధించినవిగా తేలింది. పాకిస్తాన్‌లోని నన్కానా సాహిబ్ గురుద్వారాపై డ్రోన్ దాడి జరిగిందని జరిగిన ప్రచారాన్ని సైతం పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ఖండించింది. 2020లో లెబనాన్‌లోని బీరుట్ పేలుడు ఫుటేజీని భారత్‌పై మిస్సైల్ దాడిగా పాకిస్తాన్ మీడియా చిత్రీకరించింది. మరోవైపు కరాచీ పోర్టుపై భారత నావికాదళం దాడి చేసిందని ఆజ్ తక్ చానల్ తప్పుడు వార్తను ప్రసారం చేసింది. ఆ తర్వాత అది ఫేక్ అని తేలింది. రెండు జేఎఫ్–17 జెట్ లు కోల్పోయామని పాకిస్తాన్ సైనిక అధికారి ఒప్పుకున్నట్లు ఒక ఏఐ జనరేటెడ్ డీప్ ఫేక్ వీడియోను ఒకరు పోస్టు చేయగా, దాన్ని ఏడు లక్షల సార్లు షేర్ చేశారు. అయితే ఆ తర్వాత అది నకిలీదని గుర్తించారు. అంతేకాకుండా ఇస్లామాబాద్ ను భారత సైన్యం స్వాధీనం చేసుకున్నదని, పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ బంకర్ లో దాక్కున్నారని, భారత్ కు లొంగిపోయారని, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ రాజీనామా చేశారని, ఆయనను అరెస్ట్ చేశారని, పాకిస్తాన్ సైనికులను భారత్ ఖైదీలుగా చేసుకున్నదని ఇండియన్ మీడియా ఊదరగొట్టింది. అయితే ఇవన్నీ అసత్యాలేనని తర్వాత తేలింది.

**ఫ్యాక్ట్ చెకింగ్ తప్పనిసరి..**

తప్పుడు, అసత్య ప్రచారాలను ప్రజల ముందుకు తేవడానికి ఫ్యాక్ట్ చెకింగ్ తప్పనిసరిగా మారింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత.. భారత ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసమైందని, భారత పైలట్ శివానీ సింగ్‌ను పాకిస్తాన్ అదుపులోకి తీసుకున్నదని, ఇలాంటి 60కి పైగా జరిగిన అసత్య క్లెయిమ్ లను పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ఖండించి వాస్తవాలను ప్రజల ముందుంచింది. పాకిస్తానీ జర్నలిస్టులు పాత ఘటనలను సంబంధించిన చిత్రాలను షేర్ చేస్తున్నట్లు ఆల్ట్ న్యూస్ సహ–స్థాపకుడు ప్రతీక్ సిన్హా గుర్తించి ప్రజల ముందుకు తెచ్చారు. పాకిస్తాన్‌లోని మీడియా మ్యాటర్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ అక్కడి స్థానిక మీడియా సంస్థలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని గుర్తించి రివర్స్ ఇమేజ్ సెర్చ్ ద్వారా ఫ్యాక్ట్ చెక్ చేసి వాస్తవాలను ప్రజల ముందుకు తెచ్చింది.

**అనేక దుష్పరిణామాలు**

ఇండియాకు చెందిన కొన్ని న్యూస్ చానల్స్ లైవ్ రిపోర్టింగ్ చేస్తున్నట్లు నటించాయి. ఫలానా చోటి నుంచి సైనికులు బయలుదేరారని, ఎయిర్ క్రాఫ్ట్ లు బయలుదేరాయని చెప్పాయి. దీని ద్వారా జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. మరోవైపు భారత్‌లో 70% విద్యుత్ గ్రిడ్ సైబర్ దాడి వల్ల కుప్పకూలిందని, పాకిస్తాన్ మిస్సైల్ దాడులు చేసిందని వంటి కొన్ని తప్పుడు క్లెయిమ్ లు ప్రజల్లో భయాందోళనలను రేకెత్తించాయి. అసత్య సమాచారం వల్ల ప్రజల్లో ఆందోళన, భయం, ఒత్తిడి పెరిగింది. నన్కానా సాహిబ్ గురుద్వారాపై భారత్ డ్రోన్ దాడి చేసిందని పాకిస్తానీ ఖాతాలు చేసిన తప్పుడు క్లెయిమ్స్ తో భారత్‌లో సిక్కు సమాజంలో కల్లోలాన్ని రేకెత్తించే ఉద్దేశ్యంతో ఉందని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ గుర్తించింది. అయితే తప్పుడు క్లెయిమ్స్ ఆయా దేశాల మీడియా ఖ్యాతిని అంతర్జాతీయంగా దెబ్బతీశాయి. మీడియా సంస్థలు విశ్వాసాన్ని కోల్పోయాయి. ప్రస్తుత ఏఐ, డిజిటల్ యుగంలో న్యూస్ చానల్స్, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని మొదటిసారే విశ్వసించకుండా క్రాస్ చెక్ చేసుకోవడం మంచిది. ఇలాంటి ప్రచారాలు జరగకుండా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ సైతం తమ అల్గారిథమ్ లో మార్పులు చేయాల్సిన అవసరముంది. న్యూస్ చానల్స్ కూడా బాధ్యతగా వ్యవహరించి వాస్తవాలను మాత్రమే ప్రసారం చేయాలి.

**ప్రపంచాన్ని భయపెట్టిన రేడియేషన్ లీక్**

పాకిస్తాన్‌లోని కిరానా హిల్స్ వద్ద ఉన్న అణు స్థావరాలపై భారత్ దాడి చేసిందని, దీని వల్ల న్యూక్లియర్ రేడియేషన్ లీక్ అవుతోందని ఒక పత్రం సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటిస్తున్నట్లు ఏఐ ద్వారా ఈ పత్రాన్ని క్రియేట్ చేశారు. స్థానిక ప్రజలు వాంతులు, తలనొప్పి, వికారం వంటి లక్షణాలతో బాధపడుతున్నారని, ఇది రేడియేషన్ లీక్‌కు సంకేతమని అందులో పేర్కొన్నారు. భారత సైనిక దాడులు సర్గోధా, నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌లను లక్ష్యంగా చేసుకున్నాయని, కిరానా హిల్స్ సమీపంలో జరిగిన దాడుల వల్ల రేడియేషన్ లీక్ జరిగిందని ఇందులో పేర్కొన్నారు. దీన్ని 'ఎక్స్'లో కొన్ని లక్షల సార్లు షేర్ చేశారు. దీంతో పాకిస్తాన్ తోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన నెలకొన్నది. ఒక సందర్భంలో ఇది భారత్–పాకిస్తాన్ మధ్య అణు యుద్ధ భయాన్ని సైతం రేకెత్తించింది. అయితే ఇది నకిలీదని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ స్పష్టం చేసింది. పాకిస్తాన్‌లో ఎటువంటి న్యూక్లియర్ రేడియేషన్ లీక్ కాలేదని చెప్పింది. ఈ పత్రంలో అనేక తప్పులు ఉన్నాయని పేర్కొంది. భారత్ చర్యలు సంప్రదాయ ఆయుధాల పరిధిలోనే ఉన్నాయని, అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ కూడా స్పష్టం చేశారు.

**- ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464**

# వారసత్వ సంపదకు నిలయాలు మ్యూజియంలు

అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం, ప్రతి సంవత్సరం మే 18న నిర్వహించ బడుతోంది. అంతర్జాతీయ స్థాయిలో, సమాజ అభివృద్ధిలో మ్యూజియంల పాత్రపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. సంగ్రహాలయం లేదా మ్యూజియం అంటే సమాజా వసరాలకోసం, జన బాహుళ్యానికి ప్రవేశ సదుపాయం కలిగిన సంస్థ. ఇది కళాఖండాలు, కళాత్మక, సాంస్కృతిక, చరిత్రాత్మక లేదా ఇతర వస్తువుల సేకరణ గావి స్తుంది. సంగ్రహాలయాలు మానవ జాతికి సంబంధించిన దృశ్య, అదృశ్య వారసత్వ సంపద విషయాలను భద్రపరుస్తాయి. సేకరించిన వస్తువులను శాశ్వత మైన లేదా తాత్కాలికమైన ప్రదర్శనల ద్వారా ప్రజల వీక్షణకు అందుబాటులో ఉంచుతాయి. మ్యూజియం అనేది మొత్తం ప్రపంచం, పరిణామం, నగరాల సంస్కృతి అభివృద్ధి, మొత్తం దేశాల జీవితం, శాస్త్రీయ మరియు సాంకేతిక పురోగతి, కళ మరియు చరిత్రను గుర్తించగల ఒక ప్రత్యేక భాగం. మ్యూజియంలు మానవ జాతి చరిత్ర, దాని విలువలు మరియు సాంస్కృతిక వారసత్వం యొక్క సంరక్షణ కేంద్రాలు. ఒక నిర్దిష్ట కాలంలో నివసించిన, సృష్టించిన, నాశనం చేయబడిన ప్రతిదీ మ్యూజియం ప్రదర్శనల రూపంలో జాగ్రత్తగా భద్రపరచ బడుతుంది. ప్రజలకు వివిధ అంశాలలో అవగాహన కల్పించ దానికి మ్యూజియం ఒక మార్గంగా నిలుస్తుంది. వాస్తవానికి మ్యూజి యం అనేది లాభాపేక్షలేని, సమాజం, దాని అభివృద్ధికి సేవ చేసే శాశ్వత సంస్థ, ఇది ప్రజలకు ప్రజలకు అందుబాటులో ఉండి, వివిధ అపూర్వ, అపురూప వస్తువు లను సేకరిస్తుంది, సంరక్షిస్తుంది, పరిశోధిస్తుంది, వారసత్వాన్ని అందిస్తుంది. ప్రాచీన గ్రీకులు, రోమన్లు కళలు, వస్తువులను సేకరించి ప్రదర్శిం చారు. పురాతన కాలంలో లైబ్రరీలు మరియు మ్యూజియంల మధ్య చాలా తక్కువ భేదం ఉండేది. ప్రారంభ సంగ్రహాలయాలు సంపన్న వ్యక్తులు, కుటుంబాలు లేదా కళాసంస్థలు, అరుదైన లేదా ఆసక్తికరమైన సహజ వస్తువులు, కళాఖండాల ప్రైవేట్ సేకరణలుగా ప్రారంభమయ్యాయి. ఒకనాటి రాజభవనాలు కళలు, వారు స్వాధీనం చేసుకున్న ప్రాంతాల నుండి వస్తువులు, ఇతర రాజ్యాల రాయబారుల బహుమతులతో రూపొందించబడిన ఒక రకమైన మ్యూజియంగా కూడా పని చేశాయి. ఫ్రాన్స్‌లో, మొదటి పబ్లిక్ మ్యూజియం పారిస్‌లోని లౌవ్రే మ్యూజియం, 1793 లో ఫ్రెంచ్ విప్లవం సమయంలో ప్రారంభించ బడింది. బ్రిటీష్ మ్యూజియం 19వ శతాబ్దం లో బాగా ప్రాచుర్యం పొందింది. ప్రభుత్వ సెలవు దినాలలో



బ్రిటిష్ మ్యూజియాన్ని సందర్శించే అవకాశం కల్పించారు. నెపోలియన్ ఐరోపాలోని గొప్ప నగరాలను జయించగా , ఆయన అక్కడి కళా వస్తువులను స్వాధీనం చేసు కున్నాడు. అలా సేకరణలు పెరిగాయి. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభా నికి ముందే యునైటెడ్ స్టేట్స్‌లో విశ్వ విద్యాలయాలు వినూత్న పరిశోధనలకు ప్రాథమిక కేంద్రాలు గా మారాయి. అనేక దేశాలలో ప్రకృతి వైపరీత్యాలు , యుద్ధం , తీవ్రవాద దాడులు లేదా ఇతర పరిస్థితుల కారణంగా మ్యూజియం లలో నిల్వ చేయబడినసాంస్కృతిక ఆస్తికి ముప్పు వాటిల్లింది. 1946లో కౌన్సిల్ ఆఫ్ మ్యూజియమ్స్ "ఐ కామ్" అనే ప్రత్యేక సంస్థ స్థాపించబడింది. వందకు పైగా దేశాల ప్రతినిధులు ఇందులో చేరారు. అప్పుడు, 11వ సాధారణ సమావేశంలో, సోవియట్ ప్రతినిధి బృందం అంతర్జా తీయ మ్యూజియం దినోత్సవాన్ని మే 18న జరుపు కావాలని నిర్ణయించారు. సోవియట్ యూనియన్‌తో సహా 115 కంటే ఎక్కువ దేశాల ప్రతినిధులు వెంటనే కౌన్సిల్ చేరాయి. సోవియట్ యూనియన్ చొరవతో ఐకామ్ 1977లో ప్రపంచ మ్యూజియం దినోత్సవాన్ని నిర్వహించింది. 1978లో తొలి సారిగా వేడుకలు ప్రపంచం లోని 150 దేశాలలో విస్తృతంగా జరిగాయి. ప్రజల మధ్య సాంస్కృ తిక మార్పిడి, పరస్పర సహకారం, శాంతి పట్ల అవగాహన కల్పించేం దుకు ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మ్యూజియమ్స్ (ఐకామ్) సర్వప్రతినిధి సభ తీర్మానం ప్రకారం ఏటా మే నెల 18వ తేదీని అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవంగా జరుపుకోవాలని 1977లో నిర్ణయించారు. మ్యూజియం నిపుణులు ప్రజలను కలవడానికి, మ్యూజియంలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారిని తెలియ చేయడానికి ఈ దినోత్సవం ఉపయోగ పడింది. 1978 నుండి, అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని రష్యాతో సహా, ఉక్రెయిన్, బెలారస్, జర్మనీ, ఫ్రాన్స్, గ్రేట్ బ్రిటన్‌తో సహా ప్రపంచంలోని 150 కంటే ఎక్కువ దేశాలలో మే 18 న అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం జరుపు కుంటున్నారు. 2009లో ఎక్కువ మందిని దృష్టిని ఆకర్షించింది. 2009లో జరిగిన అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం వేడుకల్లో 90కి పైగా దేశాలలో 20,000 మ్యూజియంలు వివిధ కార్యక్రమా లను నిర్వహించింది. 2010లో 98 దేశాలు, 2011లో 100 దేశాలు, 2012లో 129 దేశాలలో 30,000 మ్యూజియంలు ఈ వేడుకలో పాల్గొన్నాయి. 2011లో ఈ దినోత్సవ అధికారిక పోస్టర్ 37 భాషలలోకి అనువదించ బడింది. 2012 నుండి ఈ సంఖ్య 38కి పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్ట్ మ్యూజియంలు,నేచురల్ హిస్టరీ మ్యూజియంలు, సైన్స్ మ్యూజియంలు, వార్ మ్యూజియంలు, పిల్లల మ్యూజియం లతో సహా అనేక రకాల మ్యూజియంలు ఉన్నాయి. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మ్యూజియమ్స్ ఐకామ్ ప్రకారం , 202 దేశాలలో 55,000 కంటే ఎక్కువ మ్యూజియంలు ఉన్నాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# పంద్రాగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సులు

మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. మరిన్ని రైతు బజార్లను ఏర్పాటుచేస్తామని అన్నారు. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండిరచిన కూరగాయలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం అని బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణకు ఇదొక్కటే మార్గమని అన్నారు. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించానని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు.. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వెల్లడిరచారు. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు- చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల వీరిద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు.

మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చ్కెతన్యం రావాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

## యోగా, ధ్యానం, మానసిక ప్రశాంతతకు దోహదం...

- మానసిక ప్రశాంతతతో రక్తపోటును అధిగమిద్దాం
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, మే17(నినాదం న్యూస్): మానసిక ప్రశాంతతకు దోహదమైన యోగాసనాలు, ధ్యానం ద్వారా ఒత్తిడినిక తట్టుకుని రక్తపోటుని నివారించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రక్తపోటు శిభిరాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించి రక్తపోటు పరీక్షలను చేయించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లు నియంత్రణ, శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత చేకుర్చే యోగాసనాలు, ధ్యానం చేయడం ద్వారా రక్తపోటును నియంత్రించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రక్తపోటు అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని రక్తపోటు బారిన పడకుండా స్వీయ నియంత్రణ పద్ధతులను పాటిస్తే ఆరోగ్య వంతమైన జీవనాన్ని గడపవచ్చునన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ఒకవైపు విధినిర్వహణ మరో వైపు కుటుంబ భాధ్యతల కారణంగా ఆనారోగ్యానికి గురి అవుతారన్నారు. నిత్య జీవితంలో యోగా, ధ్యానం ఒక భాగంగా కావాలన్నారు. కొంత సమయం యోగాసనాలనకు కేటాయిస్తే మానసిక ప్రశాంతత పొంది రక్తపోటు వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉండదని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. యం. సుహాసిని, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు

- అనంతలో తిరంగా ర్యాలీ
- భారత్ సత్తా చాటిందన్న మంత్రి పయ్యావుల



అనంతపురం, మే17(నినాదం న్యూస్): ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. జాతీయ జెండా చేత పట్టు-కుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్.. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర, బండారు శ్రావణి ఇతర ప్రజా ప్రతినిధులు సహ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ,మాజీ సైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటామన్నారు. ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసిందన్నారు. పెహల్గాంలో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీస్తే.. మన సైనికులు కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశారన్నారు. గుంటూరులో ఆపరేషన్ సింధూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలు.. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామనన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హట్సాఫ్ అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యం అని పెమ్మసాని చెప్పుకొచ్చారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర విజయవంతంలో..
# ప్రజల భాగస్వామ్యం కీలకం

- పచ్చని చెట్లను పెంచుదాం.. ఎండవేడిమిని అధికమిద్దాం
- జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి



విజయవాడ, మే17(నినాదం న్యూస్): స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పచ్చదనానికి ప్రాధాన్యతానిచ్చి చెట్లను పెంచడం ద్వారా ఎండ వేడిమిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్‌ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు.స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో "బీట్ ద హీట్" నినాదంతో సత్యనారాయణ పూరం సర్కిల్-2 కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమానికి భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్‌ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరై స్వచ్ఛత కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాల విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి వాటిని విజయవంతం చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. ఎండ వేడిని అధికమించేందుకు చెట్లను నాటి సంరక్షించడమే ఏకైక మార్గం అన్నారు. సాధారణంగా పట్టణాలలో ఎక్కువ శాతం భూమి కాంక్రీట్ తో కప్పబడి ఉంటున్న కారణంగా మొక్కలు పెరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల పట్టణ ప్రాంతంలోని ప్రజలు అధిక వేడిమి బారిన పడతారన్నారు. దీనిని అధికమించేందుకు ప్రభుత్వ స్థలాలతో పాటు ప్రైవేట్ స్థలాలో కూడా మొక్కలను నాటి సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దీనితో పాటు విచ్చలవిడిగా ప్లాస్టిక్ వస్తువులను వినియోగించే చెడు సాంప్రదాయాన్ని విడనాడలన్నారు. జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేసి పర్యావరణాని పరిరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి తెలిపారు.స్థానిక శాసనసన సభ్యులు ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు మట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ఒక బృహత్తరమైన కార్యక్రమం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాతావరణంలో వచ్చే మార్పులను అధిక మించేందుకు మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకం పెనుభూతం లాటిదని పర్యావరణానికి హని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని గట్టిగా అమలు చేయాలని లేదట్టే మన భావితరాలకు పెద్ద ముప్పు తప్పదని హెచ్చరించారు. వడగాల్పుల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎండ వేడిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత మేరకు ప్రజలు జాగ్రత్త చర్యలు పాటించాలని కోరారు. నగర పాలక సంస్థ కమీషనర్ హెచ్ఎం ధ్యాన చంద్ర మాట్లాడుతూ జనవరి నుండి ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఈ నెల బీట్ ది హీట్ నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలన్నారు. భవనాలలో నివాసం ఉంటున్న వారు టెర్రస్ గార్డన్ పెంపకం పై మక్కువ చూపాలన్నారు. బ్లేజ్ వాడగా పేరొందిన విజయవాడ నగరంలో వేసవిని దృష్టిలో పెట్టుకుని 64 వార్డులలో 186 సచివాలయ పరిధిలో 12 కోట్ల రూపాయలను వ్యయంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు 84 చలివేంద్రాలను ఏర్పాటు చేశామని, పశువుల కొరకు 120 ప్రాంతాలలో పక్షుల కొరకు 50 ప్రాంతాలలో నీటి తొట్టెలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం హాజరైన అధికారులు సిబ్బంది ప్రజలతో పరిసరాల పరిశుభ్రత కొరకు కొంత సమయం కేటాయిస్తానని.. నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొన్ని శ్రమ దానం చేసి, పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని నా తోటి వారికి కూడా స్వచ్ఛత పచ్చదనం పై అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్‌డివో కె. చైతన్య, అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట డా. డి. చంద్ర శేఖర్, ఛీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్‌రెడ్డి, ఇన్‌చార్జ్ చీఫ్ మెడిక్ హెల్త్ ఆఫీసర్ డా. గోపాలకృష్ణ, నాయక్, జాయింట్ డైరెక్టర్ అమృత, జోనల్ కమీషనర్ కె. ప్రభుదాస్,నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దశదిశలా కొండపల్లి ఖ్యాతి

- పర్యాటకులను ఆకట్టుకునేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్

పనులను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీశ



విజయవాడ,మే17(నినాదం న్యూస్): దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న బావితరాల కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలో శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పర్యాటక మున్సిపల్ శాఖల అధికారులతో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. పర్యాటకంగా జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు అపార అవకాశాలున్నా యన్నారు. చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యమున్న జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్యాకేజీలకు కూడా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో కొండపల్లి బొమ్మల విశిష్టతను తెలిపేలా అందమైన పెయింటింగ్స్‌తో ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలన్నారు. భవనంలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, సుందరీకరణతో ఆకర్షణీయంగా రూపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొండపల్లి బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క ప్రాచుర్యాన్ని, బొమ్మలకు సంబంధించిన విశేషాలను పర్యాటకులకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేసి ప్రత్యక్ష అనుభూతి పొందేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే రూపొందించిన డిజైన్ ఆధారంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనులు వేగవంతం చేయాలన్నారు. నగర పంచాయతీ అధికారులు పరిశరాలను పరిశుభ్ర పరచి శానిటేషన్‌ను మెరుగు పరచాలన్నారు. కొండపల్లి ఖిల్లాను పర్యటించే పర్యాటకులకు కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్ సెంటర్ పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొండపల్లి బొమ్మల కాలనీ నుండి ఖిల్లా వరకు పర్యాటకులు ట్రెక్కింగ్ నిర్వహించుకునేలా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి త్వరితగతిన వినియోగంలోనికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏపి టూరిజం ఆథారిటీ ఛీఫ్ మార్కెంటింగ్ ఆఫీసర్ ఎస్. పద్మారాణి, టూరిజం కన్సల్‌టెంట్ సాహితి, జిల్లా పర్యాటక అధికారి ఏ. శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, తదితరులు ఉన్నారు.

# టీడీపీ మహానాడుకు మంత్రి నారా లోకేష్‌కు కీలక బాధ్యతలు



అమరావతి, మే17(నినాదం న్యూస్): చరిత్రలో నిలిచిపోయేలా కడపలో టీడీపీ మహానాడు నిర్వహించాలని అధిష్టానం తీర్మానించింది. సీమలో టీడీపీ మహానాడు నిర్వహించనుండటం ఆ ప్రాంతంలో ఉన్న తెలుగు తమ్ముళ్లలో నూతన ఉత్సాహాన్ని నింపింది. గతేడాది ఎలక్షన్ కోడ్ కారణంగా మహానాడు నిర్వహించడం సాధ్యం కాలేదు. ఈ ఏడాది మే 27,28,29 తేదీల్లో మహానాడును నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు పొలిట్ బ్యూరో సమావేశంలో చెప్పారు. కాగా.. ఎన్నికలకు ముందు ఏపీలో యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లిన నారా లోకేష్.. వారి సమస్యల్ని నేరుగా అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చాక అన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చి యువతలో విశేష ఆదరణను పొందారు. ఇప్పుడు మహానాడులో నారా లోకేష్‌కు యువతకు సంబంధించిన కీలక బాధ్యతల్ని అప్పగించాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. యువతకు ప్రాధాన్యత ఇస్తూ, కొత్త తరం నాయకత్వాన్ని ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మహానాడులోనే మంత్రి లోకేష్‌కు కీలక బాధ్యతలు అప్పగించాలని పార్టీ అధినాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అండగా నిలబడే లోకేష్.. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకముందు నుంచే కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తూ.. 2014 ఎన్నికలకు ముందు నుంచి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యకర్తలెవరైనా సరే.. ప్రమాదంలో మరణించిన వెంటనే ఆర్థిక సహాయం అందేలా వారికి బీమా సౌకర్యాన్ని కల్పిస్తూ.. కార్యకర్తల మనిషిగా గుర్తింపు పొందారు లోకేష్. ఈ క్రమంలో ఆయనకు పార్టీ కార్యకలాపాలను చూసుకునే బాధ్యతలను అప్పగించాలన్న డిమాండ్ పెరిగింది. మూడు రోజులపాటు జరగనున్న మహానాడులో.. చివరి రోజున లోకేష్‌కు కీలక బాధ్యతలపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటన చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## తిరుపతి గంగమ్మ జాతరకు అరుదైన గుర్తింపు

- పాఠ్యాంశంగా చేర్చిన తమిళనాడు ప్రభుత్వం



తిరుపతి, మే17(నినాదం న్యూస్):రాయలసీమలో సుప్రసిద్ధ జాతరగా పేరొందిన తిరుపతి తాతయ్యగుంట 'గంగమ్మ జాతర'కు అరుదైన గౌరవం దక్కింది. పాఠ్య పుస్తకాలలో జాతరను పాఠ్యాంశంగా తమిళనాడు ప్రభుత్వం పెడుతోంది. పదో తరగతి తెలుగు రీడర్‌లో గంగ జాతర పాఠ్యాంశం ఉంటుంది. ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పేట శ్రీనివాసులు రెడ్డి రాసిన గంగ జాతరను తమిళనాడు సర్కార్ పాఠ్యాంశంగా ముద్రించింది. జానపద సాహిత్యాన్ని ఆదరించిన తమిళనాడు ప్రభుత్వానికి రచయిత పేటశ్రీ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ 2023లో ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గంగమ్మ తల్లి జాతరకు దాదాపు తొమ్మిది శతాబ్దాల గొప్ప చరిత్ర ఉంది. గంగమ్మను శ్రీ వేంకటేశ్వర స్వామి చెల్లెలుగా భావిస్తారు. శ్రీవారికి స్వయాన చెల్లెలుగా టీ-టీ-డీ నుంచి గంగమ్మ సారె అందుకుంటోంది. సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని అనుసరిస్తూ జాతరలో రోజుకో వేషం ధరిస్తూ ఏడు రోజుల పాటు- భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. దుష్టుల నుంచి స్త్రీలను కాపాడటానికి స్వయానా అమ్మవారు వివిధ వేషాలతో సాక్షాత్కరించిందన్న విశ్వాసంతో భక్తులు మొక్కులు చెల్లించుకొంటు-న్నారు. మాతంగి వేషంలో మగవారు మహిళల దుస్తులతో నృత్యం చేస్తూ.. అమ్మవారిని దర్శించుకోవడం జాతరలో ప్రత్యేక ఆకర్షణ. ప్రతి ఏడాది చైత్రమాసం చివరి వారంలో ఏడు రోజుల పాటు- జాతర జరుగుతుంది.

## వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి


- కాకినాడలో ముగ్గురు, శ్రీకాకుళంలో ఒకరు మృత్యువాత




విజయవాడ, మే17(నినాదం న్యూస్): వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణంచెందారు. కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తుని హైవేపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. వేగంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్ కి తరలించారు. మృతులు రాజమండ్రి అపోలో ఫార్మసి సిబ్బందిగా పోలీసులు గుర్తించారు. శుక్రవారం రాజమండ్రి నుంచి విశాఖపట్నంలో మీటింగ్ కి వెళ్లి, అనంతరం తిరిగి రాజమండ్రికి వస్తుండగా అర్ధరాత్రి ప్రమాదం చోటు-చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తమ ఆత్మీయులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇకపోతే శ్రీకాకుళం జిల్లాలో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రూరల్ మండలంలోని జాతీయ రహదారిలో నీలం జూట్ మిల్ దగ్గర ట్రావెల్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసమయ్యారు. శ్రీకాకుళం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బరంపురం నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ట్రావెల్ బస్సును ఓ గ్రానైట్ లారీ ఢీట్టింది. దాంతో వెనకాలే ఉన్న మరో గ్రానైట్ లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. సడన్ బ్రేక్ కారణంగా వెనకనున్న లారీ క్యాబిన్‌పై ఓ గ్రానైట్ బ్లాక్ పడింది. లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటనలో మొత్తంగా బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిలో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## శ్రీ వరిసాగుపై చైతన్యం రావాలి

- రైతులు అవగాహన పెంచుకోవాలి



గుంటూరు, మే17 (నినాదం న్యూస్): శ్రీ వరిసాగు యాజమాన్య పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని పలువురు వ్యవసాయ వేత్తలు తెలిపారు. శ్రీవరి సాగు నారు నాటడం, విత్తనాలు ఎద జల్లడం రెండు విధాలుగా చేసుకోవచ్చున్నారు. నీటి యాజమన్య పద్ధతులే ప్రధానం అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం శ్రీ వరిసాగు విధానంగా వివరించారు. నత్రజని చాలా తక్కువ మోతాదులో వాడాలని, సేంద్రియ ఎరువులనే వినియోగించాలన్నారు. డెల్టా ప్రాంతంలో నీటి ఎద్దడి తక్కువగా ఉన్నందున, తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో శ్రీ వరిసాగు ద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. ఈతరహాలో బళ్ళారిలో ఎకరాకు 66బస్తాల దిగుబడి సాధించగా, దుగ్గిరాల మండలం చిలువూరులో 48బస్తాలు, బుర్రిపాలెం రైతు 44బస్తాలు దిగుబడులు సాధించినట్లు వివరించారు. రైతు ప్రయోజనాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కార్యక్రమాల ఏర్పాటు చేయడం పట్ల, రైతులు నిర్వాహకులను అభినందించారు. నీటి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ ఎరువుల వాడకం, వరినాటే సమయంలో మొక్కకు, మొక్కకు మధ్య నిర్దేశించిన దూరం అమలు చేయడం వంటి మెళకువలు పాటించడం ద్వారా శ్రీ వరిసాగులో అధిక దిగుబడులు సాధించొచ్చని వివరించారు. రైతు వ్యవసాయ ప్రయోజనాలకు అద్దంపడుతూ, శ్రీ వరిసాగుకు, ఎన్ఆర్ఐ పి-003-రవి రకం విత్తనం వినియోగించాలని, నేల చదునుగా ఉండాలన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వరి నాట్ల విషయంలో ఒకమొక్క నాటాలని, మొక్కల మధ్య నిర్దేశించిన దూరం పాటించాలన్నారు.

## సంస్కరణల పేరుతో పన్నుల భారం

- ప్రజా సంక్షేమంలో తీరని నిర్లక్ష్యం

కర్నూలు, మే17(నినాదం న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు సంస్కరణల అమలులో భాగంగా పేద ప్రజలపై పన్నుల భారం మోపి, పేదల నడ్డి విరుస్తున్నాయని పలు ప్రజా సంఘాలు విమర్శించారు. స్థానిక సంస్థలు విధించాల్సిన పన్నులను ప్రభుత్వాలు విధించడం చట్టవిరుద్ధమన్నారు. దీని కారణంగా పేదలపై భారం పడుతోందన్నారు. దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామన్నారు. ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు పొందడం కోసం వారి ఒత్తిడి మేరకు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని తెలిపారు. పంచాయతీ పాలకులు అరకొరగా సిమెంటు రోడ్లపై చెత్తను ఊడ్పించేసి అభివృద్ధి పనులకు వెచ్చించాల్సిన నిధులను తాము ఊడ్చుకుంటుంటారు. పంచాయతీ పరిధిలో మంజూరైన నిధులతో చేబట్టిన అభివృద్ధి పనులకన్నా ఆ నిధులను పాలకుల సొంత అభివృద్ధికే ఎక్కువ వెచ్చించుకున్నట్లు పంచాయతీలోని గ్రామాలను పరిశీలిస్తే ఎవ్వరికైనా అనుమానాలు రాక మానవు. ఇందుకు అధికారులు కూడా పూర్తి స్థాయిలో సహకరించినట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో అభివృద్ధి అంటే గ్రామాల ప్రజలకు నీటి సరఫరాలో లోటు చేయకుండా చర్యలు చేబట్టడం, ప్రతి గ్రామంలోనూ రాత్రివేళల్లో విద్యుత్ స్తంభాలకు బల్బులు వుండే విధంగా చూసుకోవడం. అన్ని చోట్లా ప్రజలు వీటినే ఆశిస్తారు. పంచాయతీ అభివృద్ధికి అవసరమైన నిధులు పెద్ద ఎత్తున మంజూరైనప్పటికి ఎవ్వరు కూడా పాలకుల్నిగానీ, అధికారుల్ని గాని ప్రశ్నించరు. గ్రామంలోని చేతి పంపులో నీళ్ళు రావడం లేదని మండల పరిషత్ కార్యాలయంలోని అధికారుల దృష్టికి తీసుకెళ్తే పైపులు తక్కువ పడ్డాయని పైపులు వేయడానికి బిల్లులు మంజూరు కావాలంటే సుమారు రెండు మాసాలు పడుతుండటంతో మేమేం చేయలేమని అధికారులు మాట దాట వేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీలో నిధులున్నప్పటికి వాటి వినియోగం కోసం మంజూరు చేయాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి అవసరమని అధికారులు తెలిపారు. కలెక్టర్ గ్రామాలకు అవసరమైన నీటి సరఫరా విషయంలో నిధులను మంజూరు చేసే విషయంలో జాప్యం చేయకుండా వెటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం కానరాని వర్షాల కారణంగా ప్రతి గ్రామంలోని చేతిపంపులు, బోర్లలోని నీళ్ళ అడుగంటి ప్రజలు నీళ్ళ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# కొనుగోలుదారుల రద్దీ దృష్టా మరిన్ని వసతులు ఏర్పాటు

**నిర్ణీత గడువులోగా ప్రాంగణం అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.**

**అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



**ఖమ్మం, మే17(నినాదం న్యూస్):** ళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు ఆసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయలు అమ్మే షెడ్ లు, స్టాల్స్, చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరుగుతూ వ్యాపారులతో ముచ్చటించారు. మార్చి 12న కలెక్టర్, వీధి వ్యాపారాల ప్రాంగణం ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా కూరగాయల వ్యాపారులు తమకు సరిపడా షెడ్లు లేవని, కొంత మంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని , లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని, వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకువచ్చారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి యుద్ధప్రతిపాదన పనులు మొదలు పెట్టారు.వీధి వ్యాపార ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మార్కెట్ మధ్య వరుసలో ఏర్పాటు చేస్తున్న రెండు షెడ్ లు, వర్షం నీరు పోయే విధానం, టాయిలెట్ నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ప్లాన్ ప్రకారం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలి పారు. మార్కెట్ వ్యాపారులు, కొనుగోలుదారులకు సౌకర్యవంతంగా ఉండేలా కావాలసిన అభివృద్ధి పనులు చేపట్టామని, వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే చెత్త, కూరగాయల వ్యర్థాలు ఉండకుండా జాగ్రత్తలు, నియమాలు తీసుకొని మార్కెట్ శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారుల ప్రాగణంలో దుర్వాసన రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, సంబందిత అధికారులు తదితరులు ఉన్నారు.

## జీవనశైలి మార్పులతోనే
# అధిక రక్తపోటు నియంత్రణ



**నిజామాబాద్ ప్రతినిధి, మే 17 (నినాదం న్యూస్) :** జీవనశైలి మార్పులతోనే అధిక రక్తపోటు నియంత్రణలోకి వస్తుందని ఇన్చార్జి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ తుకారం రాథోడ్ అన్నారు. ప్రపంచ అధిక రక్తపోటు నియంత్రణ దినోత్సవంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోపట్టణంలోనీ అర్సపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా శిక్షణ కేంద్రం పిఓడిటిటిలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్య సిబ్బందికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ జీవన శైలి వ్యాధులకు ముఖ్యంగా అధిక రక్తపోటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉప్పు వాడకాన్ని తగ్గించాలని ఆహారాన్ని పరిమిత స్థాయిలో తీసుకోవాలని, నిల్వ ఆహార పదార్థాలను, బేకరీ ఫుడ్స్ని,జంక్ ఫుడ్స్ని వాడరా దన్నారు. శారీరకంగా వ్యాయామం, నడక ,యోగ, ప్రాణయామంలాంటివి ప్రతిరోజు కనీసం 30నిమిషాల నుండి ఒక గంట వరకు చేయాలన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించు కోవా లని అందుకని ఆటలు ,పాటలు వినడం, సినిమా లు,రీడింగ్ లాంటివి చేయాలని తెలియజేశారు. ఆహార నియమాల్లో మార్పులు చేసుకుంటూ ఉప్పును తగ్గించుకుంటూ జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. డాక్టర్ అంజనా మాట్లాడుతూ జీవన శైలిలో మార్పులు చేసుకున్నట్లయితే తప్పకుండా అధిక రక్తపోటును నియంత్రించవచ్చని అందుకు ప్రతి రోజు శారీరక శ్రమ వ్యాయామం చేయాలన్నారు. పిఓఎన్సిడి డాక్టర్ సామ్రాట్ యాదవ్ మాట్లాడుతూ రక్తపోటు వల్ల మెదడులో రక్తస్రావం,గుండెపోటు,పక్షవాతం,దీర్ఘకాలిక కిడ్నీ సంబంధ వ్యాధులు,కంటిచూపు మందగిం చడం, చిన్నచిన్న రక్తనాళాలు దెబ్బతినడం లాంటి సమస్యలువస్తాయని, రక్తపోటుకు కారణాలు ధూమపానం, మద్యపానం, ఊబకాయం శారీరక శ్రమ లేకపోవడం,ఆహారంలో ఉప్పు అధికంగా తీసుకోవడం ప్రధాన కారణాలన్నారు. ధూమ పానం, మద్యపానం మానేయడం, ఉప్పు తగ్గిం చుకోవడం ప్రతిరోజు సుమారు అరగంట శారీ రక వ్యాయామం చేయడం మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం లాంటివి నిత్యం క్రమం తప్పకుండ పాటించినట్లయితే అధిక రక్తపోటును అధిగమించవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో మాలపల్లి వైద్యాధికారిని డాక్టర్ అజ్మతున్నేసా బేగం,ఎపిడమాలజీస్ట్ డాక్టర్ వెంకటేష్,ఏవో రాజేశ్వర్,డి హెచ్ఈలు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ ఎన్సిడి కోఆర్డినేటర్ వెంకటేష్,హెచ్ ఈ ఓ గోవర్ధన్,ఎమ్మెల్ హెచ్ పి లు కార్యాలయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి



**వైరా మే 17 (నినాదం న్యూస్)** వైరా నియోజకవర్గంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నియోజకవర్గ యువత యువకులకు ఉద్యోగ కల్పన కోసం వైరా నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళాను ఈ నెల24/05/2025 న శనివారం నాడు నిర్వహించనున్నారు. ఈ యొక్క ఉద్యోగ కల్పన మెగా జాబ్ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని దానికి సంబంధించిన పోస్టర్ను శనివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వారి స్వగృహంలో ఎమ్మెల్యే రామదాసు నాయక్ తో కలిసి ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, కన్నెగంటి నగేష్, పణితి శ్రీను, నాయకులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నల్లపు దుర్గాప్రసాద్, డాక్టర్ రవి, తదితర పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే జారె


**కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



**దమ్మపేట, మే 17(నినాదం న్యూస్):** ఎన్నో ఏళ్లుగా నెలకొన్న తాగునీటి సమస్య ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చొరవతో పరిష్కారమైందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో ఎన్నో సంవత్సరాలనుండి ఊరికి ఒకటే వాటర్ ట్యాంక్ ఉండటం వల్ల నీరు సరిపోక తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నమని తెలిపారు. ఈ క్రమంలో గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కలిసి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సింగిల్ ఫెస్ బోర్, మోటార్ వేయించి ఎన్నో ఏళ్ల నాటి పరిస్కారం చూపారు. ఈ సందర్భంగా మంచి నీటి సమస్య తీర్చినందుకు హర్షం వ్యక్తం చేస్తు గ్రామస్తులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన జైలు తప్పదు

**జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ ఐపిఎస్**



**ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో(నినాదం న్యూస్) :** కొమురం భీం జిల్లా వ్యాప్తంగా గడిచిన నాలుగు నెలల్లో జిల్లాలోని పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 1785 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి కోర్ట్ ద్వారా జరిమానాలు విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేస్తామని తెలిపారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లిదండ్రులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. వాహనదారులు రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ లకు సహకరించాలని కోరారు.పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లి విద్యార్థులతో మమేకమై పాటించాల్సిన నియమాలు వివరించడం వంటి కార్యక్రమాలు జిల్లా పోలీస్ శాఖ చేపట్టడం జరుగుతుందన్నారు.

# తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపు**




**నిజామాబాద్ ప్రతినిధి, మే 17 (నినాదం న్యూస్) :** భారత సైనికుల ఘన విజయం ఆపరేషన్ సిందూర్కు అద్దంపట్టేలా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీ కోసం నగరంలో ఏర్పాట్లు పూర్తయినట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాలు సూర్యనారాయణ తెలిపారు. సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ కన్వీనర్ జి.వి. కృపాకర్ రెడ్డి అధ్యక్షతన సుభాష్ నగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ధన్ పాల్ మాట్లాడుతూ పహల్గాం ఘటనలో ఉగ్రవాదులు భారతీయులపై చేసిన దారుణ హత్యలను దేశం మరచిపోదని పేర్కొన్నారు. ఆ ఘటనకు బదులుగా మోదీ ఆదేశాలతో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్లో కేవలం ఉగ్రవాద స్థావరాలపైనే దాడులు జరిపి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టడం గర్వకారణమన్నారు. కాందహార్ హైజాకింగ్,పుల్వామా దాడుల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తుల హతమర్చడం ప్రత్యేకమన్నారు. పాకిస్థాన్ సామాన్యులపై కాకుండా టార్గెట్ చేసిన విధానం భారత సైనిక నీతికి నిదర్శన మన్నారు. ఆకాశ్ తీర్,బ్రహ్మోస్,సుదర్శన్ ఎస్ -400 వంటి ఆధునిక రక్షణ వ్యవస్థలతో పాకిస్తాన్ డ్రోన్లను గాలిలోనే తరిమికొట్టిన తీరు ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందన్నారు. ఇది ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ రక్షణ రంగానికి లభించిన ప్రోత్సాహానికి చక్కని ఉదాహరణ అన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా స్వదేశీయంగా యుద్ధ పరికరాల తయారీ అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ విజయానికి గుర్తుగా,జాతీయ గౌరవానికి సంకేతంగా మనం దేశం కోసం నినాదంతో ఇందూర్ నగరంలో భారీ తిరంగా ర్యాలీని మే 19?సాయంత్రం 4 గంటలకు రాజరాజేంద్ర చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీని ప్రజలందరూ సంఘీభావంతో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఓంప్రకాశ్ దైమా, డా. వెంకటరమణ, యాదగిరి, నరసింహ,గజం ఎల్లప్ప,పంచారెడ్డి ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

# మలబార్లో నెక్లెస్ మేళా..



**నిజామాబాద్ ప్రతినిధి, మే 17 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో నెక్లెస్ మేళా ప్రారంభమైంది. శనివారం నెక్లెస్ మేళాను షోరూం హెడ్ అక్షయ్, మేనేజర్ ప్రశాంత్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళల ద్వారా నెక్లెస్ మేళాలో ప్రదర్శించే నగలను సందర్శనకు ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజామాబాద్ లో నెక్లెస్ మేళా ఈ నెల 16 నుంచి 25 వరకు కొనసాగుతుందన్నారు. ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా 22 క్యారెట్ల పాత బంగారు నగల మార్పిడిపై జీరో శాతం తగ్గింపు, పరిమితకాలపు ఆభరణాల ప్రదర్శనలు అద్భుతమైన బంగారు రత్నాలు, వజ్రాలతో కూడిన నెక్లెస్ ఆభరణాలు లభిస్తాయన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులకు 11 నాణ్యమైన వాగ్దానాలను అందిస్తుందన్నారు. కచ్చితమైన తయారి ధర, రాళ్ళ బరువు, నికర బరువు, ఆభరణాల రాళ్ళ విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ, బంగారు మార్పిడిపై శూన్య తగ్గింపు ఉంటుందన్నారు. వంద శాతం బిబిఎస్ హాల్ మార్క్ తో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజీఐ, జీఐఏ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ, బాధ్యతాయుతమైన మూలాల నుంచి బంగారం సేకరణ వంటి వాగ్ధానాలను అందిస్తుందన్నారు.

# ముఖ్యమంత్రి మార్పు విపక్షాల అసత్యపు ప్రచారాలే

**త్వరలో మంత్రివర్గ విస్తరణ: పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



**నిజామాబాద్ ప్రతినిధి, మే 17 (నినాదం న్యూస్) :** తెలంగాణలో సీఎం మార్పు ఉండదని అవి విపక్షాలు అసత్య ప్రచారాలు మాత్రమేనని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మహేష్ కుమార్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. ఈ నెలాఖరులోపు లేదా జూన్ మొదటి వారంలో మంత్రి వర్గ విస్తరణకు అవకాశం ఉందని, వివిధ సమీకరణాల కారణంగానే జాప్యం జరుగుతోందని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశావహులు ఎంతో మంది ఉన్నారని సీట్లు తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. కానీ చాలామంది కేబినెట్ విస్తరణపై ఆశలు పెట్టుకున్నారన్నారు. పీసీసీ చీఫ్ గా తనను కేవలం సలహాలు సూచనలు మాత్రమే అడుగుతారని చెప్పారు. గతంలో తనను విస్తరణపై సలహాలు అడిగితే ఇచ్చామని స్పష్టం చేశారు. తుది నిర్ణయం మాత్రం కాంగ్రెస్ హైకమాండ్, ముఖ్యమంత్రి సీఎం రేవంత్రెడ్డి తీసుకుంటారని పేర్కొన్నారు. ఇప్పటికే ఆలస్యమైనందున కేబినెట్ విస్తరణ జరిగితే బాగుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి కొండ సురేఖ వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. వారిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సోషల్ మీడియాపై తెలంగాణలోనూ మధ్యప్రదేశ్ తరహా చట్టం తీస్తామన్నారు. ఈ నెలాఖరులో పూర్తిస్థాయిలో పీసీసీ కార్యవర్గం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడేళ్లు దాటిన చోట్ల జిల్లా అధ్యక్షులను మారుస్తామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నుడా చైర్మన్ కేశ వేణు, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సాయిరెడ్డి తదితరులున్నారు.

# అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ

**మంచిర్యాల అంతర్గం బ్రిడ్జి నిర్మిస్తాం.**

**మహాప్రస్థానంలో ఎమ్మెల్యే అక్రమాలు : మాజీ ఎమ్మెల్యే దివాకర్రావు ఆరోపణ**



**మంచిర్యాల ప్రతినిధి, మే 17(నినాదం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే దివాకర్రావు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. మంచిర్యాల అంతర్గాం బ్రిడ్జి 2018లో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 164 కోట్లతో బ్రిడ్జి మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నా రు. మంజూరు చేసిన బ్రిడ్జికి టెండర్ ప్రక్రియ,స్థల సేకరణ, అగ్రిమెంట్, మట్టి పరీక్షలు కూడా పూర్తి కావడం జరిగిందని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ మారిన తర్వాత మంచి ర్యాలలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్రావు ప్రజల మీద ఉన్న కోపంతో,ద్వేషంతో,ఈర్ష్యతో, ఈ బ్రిడ్జి పూర్తయితే మంచి ర్యాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, దివాకర్ రావుకు మంచి పేరు వస్తుందని దురాలోచనతో ఆ బ్రిడ్జ్ను మారుస్తున్నాడని పేర్కొన్నారు. బ్రిడ్జికి బదులుగా ప్రత్యామ్నాయ రోడ్గా మార్చబడిందని తెలిపారు.మేము తీసు కొచ్చి నిధులు మార్చడం కాకుండా మేము తెచ్చిన పనులు యధావిధిగా చేసుకుంటూ మంచిర్యాల అభివృద్ధికి నిధులు తేవాల్సిన మీరు తెచ్చే నిధులను పేరు మార్చి దారులు మళ్లించడానికి ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జి ఎంతో ప్రాధాన్యత గల బ్రిడ్జి ఒక్కసారి ఆ బ్రిడ్జి మీద నుండి కరీంనగర్ కి వెళితే 18 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని పేర్కొనారు. ఎమ్మెల్యే బ్రిడ్జిను పక్కదారి పట్టించి మంచిర్యాల ప్రజలకు అన్యా యం చేసిన వాడిగా చరిత్రలో నిలిచిపోతాడని అన్నారు.. 2028లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే మంచిర్యాలలో ఎగిరేది గులాబి జెండానే అని నూటికి నూరు శాతం మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జిని మళ్లీ యధా స్థానంలో నిర్మిస్తామని అన్నారు..

మహా ప్రస్థానంలో అక్రమాలు ..

మహాప్రస్థానం నిర్మాణానికి మొదటగా నాలుగు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని ప్రకటించి తర్వాత దానిని 11 కోట్లగా మార్చడం జరిగిందని తెలిపారు. మహాప్రస్థానానికి 4 కోట్ల రూపాయల ఖర్చు పెట్టి 11 కోట్ల రూపాయలు దండుకోవడానికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగా ఎలాంటి అనుమతులు లేకుండా, డబ్బులు కట్టకుండా, మంచిర్యాల గోదావరి నుండి అడ్డగోలుగా ఇసుక,మట్టి అక్రమ రవాణా చేసి మహాప్రస్థానంలో పోయడం జరిగిందని తెలిపారు. మట్టి పోసిన టిప్పర్ల యజమానికి ఇసుక మట్టి బయట అమ్ముకునే విధంగా అతనికి వసతులు కల్పించి, ఆ ప్రస్థానంలో ఇసుక మట్టి పోయడం జరిగిందని, ఇలా చెప్పుకుంటూ పోతే మహాప్రస్థానంలోనే చాలా పెద్ద అవినీతి జరిగిందని ఆరోపించారు. మహాప్రస్థాన నిర్మా ణంపై విచారణ జరిపి స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారి అండతో అవినీతికి సహకరించిన అధికారులపై పాల్పడిన వ్యక్తులపై తగులు చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కులు విజిత్ కుమార్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, టీబీజీకే ఎస్ నాయకులు హాజరు కావడం జరిగింది..

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను
# పంపిణీ చేసిన ఎమ్మెల్సీ మధుసూదన్



**ఖమ్మం,మే 17(నినాదం న్యూస్):** సిఎంఆర్ఎఫ్ చెక్కులను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ పంపిణీ చేశారు. శనివారం ఖమ్మం తెలంగాణ భవన్లో జిల్లా పార్టీ అధ్యక్షులు ఖమ్మం స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు. ఎమ్మెల్సీ తాత.మధు చేతుల మీదుగా ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘురాధ పాలెం మండలం కోయచలక గ్రామానికి చెందిన పలువురు అనారోగ్య కారణంగా చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం నిమిత్తం CMRF నుండి వారికి చెక్కులు అందించటం జరిగింది. చెక్కులు తీసుకుని వారిలో గుంటి.వెంకటేశ్వర్లుకి రూ. 36వేలు,మాధం శెట్టి.రాధకి రూ. 27వేలు,దాట్ల.కవితకి 9వేలు,తూము.నాగేశ్వరరావుకి రూ. 22వేలు (రేగులచలక. )లో ఉన్నారు.కార్యక్రమంలో కోయచలక BRS గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి బిక్షమయ్య పాల్గొన్నారు.

# హైపర్ టెన్షన్ పట్ల నిర్లక్ష్యం వహించొద్దు


**ప్రముఖ ఇంటర్వెన్షన్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్ రావు**




**నిజామాబాద్ ప్రతినిధి, మే 17 (నినాదం న్యూస్) :** హైపర్ టెన్షన్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర అనారోగ్య సమస్యల బారిన పడే ఆస్కా రం ఉందని, సరైన సమ యంలో వైద్యుల సూచన మేరకు మందులు వాడడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు. నిజా మాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తా సమీపంలో గల మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ హైపర్ టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ జాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీ ఎల్లమ్మ గుట్ట చౌరస్తా ఎన్టీఆర్ చౌరస్తా కోర్టు చౌరస్తా మీదుగా పులాంగ్ చౌరస్తా నుండి కొనసాగింది. ఈ సందర్భంగా ప్రముఖ ఇంటర్వెన్షన్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్ రావు , వైద్యులు మాట్లాడుతూ హైపర్ టెన్షన్ పై అవగాహన కోసం నిజామాబాద్ నగరంలోని మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మే 17న ప్రపంచ హైపర్ టెన్షన్ డే (బీపి దినోత్సవం)ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు హైపర్ టెన్షన్ డే రోజున ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో యువత పెద్దలు ప్రతి ఒక్కరూ సమయానికి ఆహారం తీసుకో వడం అసలు ఆరోగ్యం పట్ల పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమయాన్ని కూలం గా భోజనం తీసుకోకపోవడం,వ్యాయామం యోగా ధ్యానం లాంటివి చేయకపోవడం వల్ల ఈ వ్యాధి బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 50 నుంచి 60 సంవత్సరాల వయసు వచ్చిన తర్వాత ఈ వ్యాధి బారిన వాడే పరిస్థితులు ఉండేవి కానీ ప్రస్తుత పరిస్థితుల్లో 25 నుంచి 30 సంవత్స రాలకి ఈ వ్యాధి భారిన యువత పడుతున్నారన్నారు. అయితే ఈ వ్యాధి పట్ల నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో వహించరాదని సూచించారు. వైద్యుల సలహాలు సూచనల మేరకు బీపీ చెక్ చేసుకోవడంతో పాటు మందులను వాడాలని సూచించారు. ఒకవేళ మందుల వాడకంలో ఆహారపు అలవాట్లు నిర్లక్ష్యం వహి స్తే గుండెపోటు పక్షవాతం లాంటి దీర్ఘకాలిక ప్రాణాపాయ స్థితికి సంబంధించిన వ్యాధుల బారిన పడే అవకాశాలు కూడా మెండుగా ఉంటాయని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సర్వేలో ప్రతి వంద మందిలో బీపీ ఉన్నట్లు, 50మంది మాత్రమే తెలుసని అన్నారు. సాధారణంగా బీపీ అనేది కొందరే పరీక్షించుకోవాలని ప్రజల్లో అపోహ ఉందని పేర్కొన్నారు. ఈ అవగాహన ర్యాలీలో ప్రముఖ ఓపెన్ హార్ట్ సర్జన్ డాక్టర్ అవిన్ సనార్, న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య,నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అజయ్ కుమార్ విశ్వనాథ్ పాటిల్,జనరల్ సర్జన్ డాక్టర్ మనోజ్, డా.యజ్ఞ , సెంటర్ హెడ్ స్వామి, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# "ఆపరేషన్ సింధూర్"

**నగరంలో విజయోత్సవ ర్యాలీ**



**చేవెళ్ల మే 17 (నినాదం న్యూస్):** పహాల్గం లో ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు, ప్రశంసలు తెలుపుతున్న నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి ఆధ్వర్యంలో త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞత మరియు ఐక్యత చాటడానికి శనివారం నగరంలోని ట్యాంక్ బండ్ పై విజయోత్సవ ర్యాలీలో పాల్గొనడానికి బిజెపి నాయకులు బయలుదేరారు. ఈ ర్యాలీలో ప్రజలు బిజెపి అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పహల్గామ్ ఘటనలో ఆడబిడ్డల కుంకుమ చెరిపేసిన వాళ్లు ఈ భూమ్మీద ఉండకూడదనే ఆపరేషన్ సిందూర్ చేపట్టారని ఆయన తెలిపారు. ఉగ్రవాదంపై పోరాడుతున్న ఏకైక నాయకుడు మోదీ అని అన్నారు.ఈ కార్యక్రమంలోచేవెళ్ల బిజెపి నాయకులు ఆంజనేయు గౌడ్ శర్వలింగం అడ్డెట్ల శ్రీనివాస్ శంకర్ గౌడ్ ఇంద్రసేన రెడ్డి. శ్రీనివాస్ రెడ్డీ శ్రీకాంత్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి కృష్ణమోహన్ మహేందర్ రెడ్డి అభిషేక్ రెడ్డి గోవర్ధన్ శివ రెడ్డి విష్ణు నర్సీములు శ్రీకాంత్ శంకర చారి భార్గవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి



**ఎల్కతుర్తి: మే17(నినాదం న్యూస్):** ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని ఎల్కతుర్తి మండల్ ఏఈఓ తిరుపతి యాదవ్ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు రైతులకు చేరాలంటే. కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీలో ప్రతి రైతు నమోదు చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న తర్వాత ఆధార్ కార్డు తరహా లోనే 14 అంకెలు గల యూనిక్ ఫార్మర్ ఐడి కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తుందని అన్నారు.ఐడి ద్వార రైతులకు ప్రభుత్వ పథకాలు సరిగా అందుతున్నాయా లేదా అనేది ప్రభుత్వానికి తెలుస్తుందని. యూనిక్ ఫార్మర్ ఐడి. ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ఇచ్చే పథకాలు అందుతాయని సూచించారు.

## కలిసి పోరాడితే దేనినైనా సాధించవచ్చు

- డబుల్ బెడ్రూం కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ ఖాన్



**వనపర్తి ప్రతినిధి, మే 17(నినాదం న్యూస్):** అందరం కలిసి మెలిసి ఉండి పోరాడితేనే దేనినైనా సాధించవచ్చని డబుల్ బెడ్రూం కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ ఖాన్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శనగర్ డబుల్ బెడ్రూం కాలనీ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఎన్నో సమస్యలు ఉండేవని, ఐకమత్యంతో పోరాడి ఒక్కొక్కటి సాధించుకుంటూ వస్తున్నామన్నారు. కాలనీలో వీధిలైట్లు, సీసీ రోడ్లు సాధించుకున్నామని, మంచినీటి సమస్యను కొంతమేరకు పరిష్కరించుకున్నామని ఆయన చెప్పారు. ఇంకా మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించుకొని రాష్ట్రంలోనే ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుకుందామని చెప్పారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం, సమావేశాలు నిర్వహించుకునేందుకు కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో కూడా కాలనీవాసులు అసోసియేషన్ కు మద్దతు తెలిపి సమస్యల పరిష్కారం కోసం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, గద్వాల సాయిలీల, జర్నలిస్ట్ నిరంజన్, ఎండి. జమీర్, విష్ణు సాగర్, ఎండి. అన్వర్, తిరుపతయ్య, సుధాకర్ రెడ్డి, పూడూరు మోహన్, బి.వెంకటేష్, జమ్ములమ్మ, లక్ష్మీ దేవమ్మ, సురేంద్ర బాబు, వినోద్, కాలనీవాసులు శత్రు నాయక్, రవికుమార్ చారి, మోషిన్, కురుమయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు

## గురిజాలలో అన్నదాతల అవగాహన సదస్సు



**నర్సంపేట, మే 17(నినాదం):** నర్సంపేట మండలం గురజాల గ్రామంలో రైతు వేదికలో జరిగిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన సలహాలు పాటించి అధిక లాబాలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు,ఎంపీడీవో,ప్రభుత్వ అధికారులు,రైతులు,మహిళా రైతులు పాల్గొన్నారు.

## టీడిపి మండల అధ్యక్షుడిగా చాపల శ్రీను



**కోదాడ,మే 17 (నినాదం న్యూస్):** అనంతగిరి నూతన టిడిపి మండల అధ్యక్షుడిగా మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన చాపల శ్రీను ను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నరేష్ రెడ్డి ఉపాధ్యక్షుడిగా ఏటుకూరి సురేష్, ను నియమించారు. కోదాడ తెలుగుదేశం పార్టీ ఆఫీసులో పార్టీ సీనియర్ నాయకులు భయా నారాయణ అధ్యక్షతన నాతాల నాగిరెడ్డి సమక్షంలో ఎన్నిక నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సభ్యులు ముత్తినేని సైదేశ్వర రావు, టీడిపి రాష్ట్ర అధికార ప్రతినిధినెల్లూరు దుర్గప్రసాద్, టౌన్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీనివాసరావు చిలుకూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు సాతులూరు గురవయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఫుల్ నరసయ్య , చిలుకూరు మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, కోదాడ రూరల్ పార్టీ అధ్యక్షులు శోభన్ బాబునాయకులు నంబూరి సుర్య, ప్రభాకర్ సతీష్ , నారయాణకు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు : డి.ఎస్.పి




**కోదాడ,మే 17(నినాదం న్యూస్):** మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చర్యలు తప్పవని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సోమవారం నుండి శనివారం వరకు స్పెషల్ డ్రైవ్ చేయబడుతున్నట్లు మైనార్లు ఎవరైనా వాహనాలు ఇస్తే అటు ఓనర్లపైన ఇటు తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే జరిగే ప్రమాదా అనే అంశంపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మైనర్ బాలికలు, బాలురలకు వాహనాలు ఇవ్వడం నేరమన్నారు..మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, ఏదైనా ప్రమాదాలు జరిగితే అందుకు వారే బాధ్యులవుతారని చెప్పారు. రహదారి భద్రతలో భాగంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యమన్నారు. 18 ఏళ్లు నిండి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలనీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శివశంకర్ నాయక్, ఎస్సై రంజిత్ రెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

- మేడ్చల్ జిల్లాలో 951 మంది రైతుల నుండి 5056.560 టన్నుల ధాన్యం కొనుగోలు
- జిల్లా ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ హరిప్రియ





**మేడ్చల్ మల్కాజిగిరి, మే17,(నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా ఏదులాబాద్, మాదారం కీసర లో కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికారులు తనికి చేయడం జరిగింది. జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్ హరిప్రియ పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణ బాయి, ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, డీఎస్ సీ శ్రీనివాస్ రెడ్డి, డిసిఓ వెంకట్ రెడ్డి సంబందిత అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాలను సందర్శించి దాన్యం రవాణా వివరాలు ఇప్పటివరకు మేడ్చల్ జిల్లాలో 951 మంది రైతులనుండి 5056.560 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. దానికి గాను 4260.760 టన్నుల ధాన్యం ఇప్పటికే రైస్ మిల్లులకి తరలించడం జరిగింది. దానికి గాను జిల్లాలో కొనుగోలు చేసిన ధన్యనాన్ని 48 గంటలలోపు డబ్బులు జమచేయడం జరుగుతుంది. సిపిఎంపి లో 360 మంది రైతుల వివరములు నమోదు కాగా 335 మంది రైతులకి ఆన్ లైన్ ద్వారా డబ్బులు వారి ఖాతాలో జమచేయడం జరిగింది. కొనుగోలు కేంద్రం లలో ఇప్పటివరకు 225100 గోనెపంచులు సరఫరా చేయడం జరిగింది అందులో 126414 గోనెసంచులు వినియోగించుకోవడం జరిగింది మిగిలిన 98686 గోనెపంచులు కొనుగోలు కేంద్రంలో వున్నవి అదనపు జిల్లా కలెక్టర్ రైతులకు జాగ్రత్తలు సూచనలు ఇవ్వడం జరిగింది అందులో భాగంగా రైతులు తేమ తాలు మట్టిపెద్దలు లేని నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి రైతులను కోరడమైనది. ఈ విషయంలో రైతులను జాగ్రుత పరచావలసిందిగా సంబందిత ఏఈఓ లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన తేమ శాత్రం 17% లోపు ఉన్న ధాన్యం ని మాత్రంమే కొనుగోలు చేయడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో కురుస్తున్న ఆకాల వర్షాల సమాచారాన్ని ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ ల ద్వారా రైతులకి సమాచారం ముందస్తుగానే తెలియపరచడం ద్వారా రైతులను అలర్ట్ చేయడం జరుగుతుంది. తద్వారా రైతులు తగుజాగ్రత్తలు ముందస్తుగ తీసుకోని తమ ధాన్యాన్ని తడవకుండా కాపాడుకావలెను. పాడి కాంట్రాక్టర్ కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్ కి రవాణా చేయడం కొరకు అదనపు వాహనాలకై అర్టిఓ అధికారిని సంప్రదించి తగినన్ని వాహనాలను సమకూర్చుకొని ధాన్యం రవాణా చేయవలసిందిగా పాడి కాంట్రాక్టర్ ఆదేశాలు జారీచేయడం జరిగింది. ప్రతి రోజు 400 టన్నుల ధాన్యం రైస్ మిల్లులకి రవాణా చేయడం జరుగుతుంది. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయునప్పుడు అవసరమైన టార్పాలిన్లు తూకం యంత్రాలు, తేమ మీటర్ లను తగు మొత్తంలో ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా మార్కెటింగ్ అధికారిని అదేశిచడం జరిగింది. కొనుగోలు కేంద్రాలలో తగినంత హమాలీలను ఏర్పాటు చేసి, దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని వడ్లు దింపుకొను సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, త్రాగునీటి ఏర్పాటు చేయాలని మరియు ధాన్యం కొన్నవెంతనే ట్యాబ్ (ఆన్లైన్) లో రైతు వివరములు నమోదుచేయవలసిందిగా దాన్యం కొనుగోలు ఇన్చార్జిలకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయునప్పుడు అన్ని సౌకర్యాలు రైతులకు ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా సహకార అధికారి చుసుకోవలెను.

జిల్లా అధికారులు వరి సేకరణ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవాంతరాలు రాకుండా చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు నాణ్యత ప్రమాణ ప్రమాణాలను అగ్రికల్చర్ వారు ధ్రువీకరించిన అనంతరం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడ కూడా ధాన్యం తడవలేదని మొలకలు రాలేదని సరైన తేమ వచ్చినప్పుడే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలో నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమచేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# డీఎంహెచ్ఓపై చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి, మే 17(నినాదం న్యూస్):** జిల్లాలో నకిలీ డాక్టర్ల వ్యవహారంలో వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతున్న డిఎంహెచ్ఓ కోట చలం పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) ఆధ్వర్యంలో శనివారం సూర్యాపేట కలెక్టరేట్లో డిఎంహెచ్ఓ కార్యాలయంలో డిఎంహెచ్ఓ పై విచారణ నిర్వహిస్తున్న రాష్ట్ర విచారణ కమిటీ సభ్యులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరవత్ రవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా అర్హత లేని నకిలీ వైద్యులు వైద్యం చేస్తే డాక్టర్లుగా చలామణి అవుతున్నట్టుగా వివిధ పత్రికల్లో ప్రచురితమైన, మెడికల్ కౌన్సిల్ వారు ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ కంటి తుడుపు చర్యలుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దేనికి నిదర్శమని ప్రశ్నించారు. నకిలీ సర్టిఫికెట్లతో డాక్టర్ గా చలామణి అవుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అక్రమంగా నకిలీ సర్టిఫికెట్లతో డాక్టర్లమని చెప్పుకుంటూ వైద్యం చేస్తున్న నకిలీ డాక్టర్లపై చర్య తీసుకోవాల్సిన డిఎంహెచ్వో కోటాచలం వారి నుండి ముడుపులు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తూ సోకస్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు తప్ప వారిపై ఎటువంటి కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించం ఏమిటని ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా జిల్లా వ్యాప్తంగా అనేకచోట్ల మెడికల్ కౌన్సిల్ వారు విచారణ జరిపి నకిలీ డాక్టర్లను గుర్తించడం జరిగింది కానీ డిఎంహెచ్ఓ మాత్రం అవినీతికి పాల్పడి వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం మూలంగానే ఇలాంటి నకిలీ డాక్టర్లు ఇంకా ఎంతోమంది పుట్టుకొస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టరేట్లో డిఎంహెచ్ఓ పై జరిగే విచారణలో సమగ్రమైన విచారణ జరిపి డిఎంహెచ్ఓ పై శాఖ పరమైన చర్యలు తీసుకొవాలని వెంటనే సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, మే 17(నినాదం):** పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను శ్రమను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు ఇస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు.నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత సన్నాహక ఎన్నికల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో పనిచేసిన పనిచేసిన కార్యకర్తలకు తగిన ప్రాదాణ్యం ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ గమాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా , ఏకతాటిపై ఉందని అన్నారు.డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో మాధవ రెడ్డి సీనియర్ నాయకులు అని,వారికీ అధిష్ఠానం తగిన స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ పదవులు చేపట్టిన వారు కార్యకర్తలను సమన్వయం, నాయకులను సమన్వయం చేసుకొని మరింత మెరుగ్గా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ ఛైర్మెన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, గోపాల్ నాయక్, హరిబాబు, పీఏసీఎస్ చైర్మెన్లు దామోదర్ రెడ్డి, రమణా రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కరీంనగర్ హిందూ ఏక్తాయాత్రకు వేలాదిగా తరలిరండి

- బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్



**ఎల్కతుర్తి: మే17 ( నినాదం న్యూస్):** చలో కరీంనగర్ హిందూ ఏక్తా యాత్రకు. ప్రజలందరూ వేలాదిగా తరలిరావాలని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ అన్నారు.మే 22 గురువారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి వర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్. పిలుపు మేరకు ప్రతి గ్రామాల నుండి పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజలు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా ఏక్తా యాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందువులు ఏకం అయే సమయం ఆసన్నం అయినది కావున హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్ లో నిర్వహిస్తున్న. హిందూ ఏక్తా యాత్రకు ప్రతి ఒక్క హిందువు సాయంత్రం 4 గంటల వరకు. కరీంనగర్ వైశ్య భవన్ కు చేరుకొని హిందూ ఏక్తాయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. హిందూ మనుగడను చాటుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కంచర్ల శంకరయ్య. జనగాం కిష్టయ్య. ముష్క వెంకటేష్. ఆడపు శ్రీ వర్ధన్.చిదురాల వెంకటేష్. మధుకర్ రావు. ఠాకూర్ అల్లి కుమార్. రమణాచారి. ఎర్రోల్ల రాజు. మధుకర్ రెడ్డి. పోలు నరేష్. మాట్ల జయేందర్. సాయి తేజ. కిరణ్. అశోక్. శ్రీకాంత్. మంతుర్తి తిరుపతి. విజయ్ కుమార్. సూర్యనారాయణ. కోడెం రమేష్. పవన్ కుమార్. గడ్డం నరేష్. తంగళ్ళపల్లి శ్రీనివాస్. బొక్కలపాటి కుమార్. గొర్రె అరవింద్. శ్రీనివాస్. నాగరాజు. రమణారెడ్డి. విజయ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు

- జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పక గుర్తింపు ఉంటుందని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ సూచించారు. మదీనాగూడ కిన్నెర గ్రాండ్ హోటల్ నందు టీపీసీసీ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, మంత్రుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమం, పథకం ప్రజలకు చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం ప్రతిఒక్కరి బాధ్యతగా ముందుకు సాగాలని అన్నారు. పార్టీ శ్రేణులు ఎల్లవేళలా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయం భాగంగా చలో ట్యాంక్ బండ్ ర్యాలీ

**కీసం ప్రతినిధి, మే 17, (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు, ప్రశంసలు తెలుపుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి, బిజెపి ఆధ్వర్యంలో నాగారం మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజె శ్రీను, బాల్రాజు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలుతో ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా తిరంగా యాత్రలో పాల్గొని, భరతమాతకి జై అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.



## గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి



**నర్సంపేట, మే 17(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వం డిమాండ్ చేశారు.శనివారం రోజున వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ భాగంగా అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల నగదు బదిలి చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. గొర్రెల పంపిణీ పై ఎలాంటి కార్యాచరణ చేయడం లేదని మండిపడ్డారు. గొర్రెల కాపరుల సహకార సంఘంలకు ఎన్నికలు నిర్వహించకుండా, కాలయాపన చేస్తుందని అన్నారు.గొర్రెలకు, మేకలకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదవ, కురుమలను మోసం చేసినట్లే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కవస్తున్న ఏ ఒక్క హామీని అమలు చేయకుండా, పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు, గొర్రెల కోసం కటిన డిడిలను సంవత్సరం కాలం పాటు ఉంచుకొని వాపస్ ఇచ్చారన్నారు.తక్షణమే ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలు భాగంగా రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేయాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపారులకు 10 లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన గొల్లకురుమలకు 5000 రూపాయల పింఛన్ కేటాయించాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పటల్ నిర్మించాలని, మేత భూముల కోసం కేటాయించాలని మధుకర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుక్కల సతీష్,జక్క రవి,కుక్కల రాజు, నాంచారి కుమారస్వామి,రమేష్,కావటి నరసింహారావు, రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారుడు సతీష్కు సన్మానం



**నేరేడుచర్ల, మే17(నినాదం న్యూస్):** పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని "డప్పు దరువు"తో విద్యార్థులను అలరించిన ప్రముఖ డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ ను శనివారం వాసవి క్లబ్ అధ్యక్షుడు అయిత కృష్ణ సుమంత్,జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు,కార్యదర్శి పి. వాసు,కోశాధికారి రాము,వనిత క్లబ్ అధ్యక్షురాలు జ్యోతి,కార్యదర్శి కవితలు ఘనంగా సత్కరించారు.అనంతరం విద్యార్థులకు అల్పాహారం అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ పి.సత్యనారాయణ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు మాట్లాడుతూ...విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో స్వేచ్ఛగా వారి అభిరుచుల మేరకు ఆటలు స్పోర్ట్స్,కళలు,యోగ,ధ్యానం తదితర సహపాఠ్య కార్యక్రమాల అభ్యసనంలో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు.తన "డప్పు దరువు' కళతో ఈప్రాంతానికి గుర్తింపు తెస్తున్న అమరవరపు సతీష్ క్యాంపుకు హాజరై విద్యార్థులకు డప్పు దరువు మెలకువలు నేర్పడం సంతోషకరమని విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి సాంస్కృతిక ప్రగతి సైతం అవసరమన్నారు. కార్యక్రమంలో శిక్షకుడు యాదగిరి,ఉపాధ్యాయులు సైదులు,బాలు, లాల్ సాహెబ్,సరస్వతి,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పులిహోర, పాయసం పంపిణీ



**నేరేడుచర్ల, మే17 (నినాదం న్యూస్):** వాసవి వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో శనివారం సత్యనారాయణ,పద్మావతి కూతురు,అల్లుడు అరుణ,రాము పుత్రికలు శ్రావ్య టెన్త్ క్లాస్ 91 శాతం,శృతి 91 శాతం మార్కులతో సిబిఎస్ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన సందర్భంగా నేరేడుచర్ల చలివేంద్రం దగ్గర పాయసం,పులిహోర పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గుండా సత్యనారాయణ,పద్మావతి,అరుణ,శ్రావ్య,శృతి,గుండా అరవింద్ కుమార్,డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్,జోన్ చైర్మన్ లక్ష్మీ నరసింహారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితా కృష్ణ సుమంత్,సెక్రటరీ గర్నె వాసు,ట్రెజరర్ చెరుకు రాము,వనిత క్లబ్ అధ్యక్షురాలు గర్నె జ్యోతి,సెక్రటరీ చెరుకు కవిత,తడకమల్ల స్వామి,ఊట్కూరు నటరాజ్,కట్టమూరి మధు,అనిల్,జెగిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ



**అల్వాల్, మే 17 (నినాదం న్యూస్):** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదం అందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా గోపాల్ సైచర్, శివరామకృష్ణ, సురేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## బండారి రాజిరెడ్డికి ఘన నివాళి




**కాప్రా, మే 17 (నినాదం న్యూస్):** మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు బండారి రాజిరెడ్డికి కుషాయిగూడ గ్రామస్తులు ఘనంగా నివాళులు అర్పించారు. కుషాయిగూడ గ్రామ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భజన మందిర్ లో నిర్వహించిన బండారి రాజిరెడ్డి సంతాప సభలో పలువురు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాప్రా మున్సిపల్ చైర్మన్ గా, ఉప్పల్ తొలి ఎమ్మెల్యేగా, టీటీడీ బోర్డు సభ్యునిగా బండారి రాజిరెడ్డి చేసిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పరిష్కరించిన పలు సమస్యలను గుర్తుచేసుకొని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దన్ పాల్ రెడ్డి, కుషాయిగూడ గ్రామ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు సోమశేఖర్ రెడ్డి, చక్రపాణి గౌడ్, కాసుల సురేందర్ గౌడ్ , శివకుమార్ గౌడ్, చల్ల ప్రభాకర్, వెంకుల్, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీకి బయలుదేరిన బిజెపి శ్రేణులు



**అల్వాల్, మే 17 (నినాదం న్యూస్):** పరాక్రమానికి ప్రతీక ఆపరేషన్ సిందూర్' ఆ వీరవిజయాన్ని స్మరించుకుంటూ మన సైనికుల వీరత్వాన్ని, త్యాగాన్న స్మరించుకుంటూ భాగ్యనగరాన శనివారం సాయంత్రం5 గంటలకు డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం, ట్యాంక్ బండ్ నుండి త్రివర్ణ శక్తిని చాటుతూ స్వామీ వివేకానంద విగ్రహం వరకు సాగుతున్న ర్యాలీ కి భారీ ఎత్తున బయలుదేరిన మచ్చ బొల్లారం డివిజన్ బీజేపీ శ్రేణులు ఈ కార్యక్రమంలోఅజయ్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్,కరుణశ్రీ, ఉదయ్ ప్రకాష్ ,రమాకాంత్, దేవి, రాజిరెడ్డి, వినయ్ శంకర్, మహేష్ రాజ్, యుగేందర్ అనిల్ రాజ్, మోయిసుజాత, పద్మిని, ప్రదీప్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిలో మొదటి డివిజన్‌ను ఆదర్శంగా నిలుపుతా..

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, మే 17( నినాదం న్యూస్):** అల్వాల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ ను అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.డివిజన్ పరిధిలోని రాంనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్కు పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. మున్సిపల్ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కాంతి, డి ఈ ప్రశాంతి, ఏఈ వరుణ్ దేవ్, కార్పొరేటర్ మాట్లాడుతూ అతి త్వరలోనే అభివృద్ధిపరిచి కాల్ నివాసులకు అందుబాటులోకి తెస్తానని అన్నారు. పార్కులో చిన్న పిల్లలకు ఆట పరికరాలు వాకింగ్ నిర్మిస్తామని హార్టికల్చర్ వారి సహకారంతో త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సాజిద్, కాలనీవాసులు బాలసుబ్రమణ్యం, రాజశేఖర్ రెడ్డి, రాఘవరెడ్డి, రాధిక, తదితరులు పాల్గొన్నారు

## బండారి రాజిరెడ్డికి ఘననివాళి



**నాచారం, మే 17 (నినాదం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేకర్ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు బండారి రాజిరెడ్డికి నాచారంలోని ఏఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో పెద్ద ఎత్తున సంతాపసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాయిజెన్ శేకర్ మాట్లాడుతూ రాజకీయంగా నాకు ఓనమాలు నేర్పింది బండారి రాజిరెడ్డి అని తెలిపారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బండారి రాజారెడ్డి చూపిన బాటలోనే నడుస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నిజాయితీ గల పాలన అందిస్తానని తెలియజేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఏ నాయకునికి ఇంత పెద్ద ఎత్తున సంతాప సభలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని గత వారం రోజులుగా ప్రతిరోజు రెండు మూడు కాలనీలలో సంతాప సభలు ఏర్పాటు చేయడం రాజిరెడ్డికే దక్కిందన్నారు.

# నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదు

- .పిఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నామని పిఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ తెలియచేసారు. శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ.1 కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి వరద నీటి కాలువ నిర్మాణం పనులను పిఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలన్నారు. రాబోయే వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా , వర్షాకాలం లోపు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అన్నారు. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరునని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డిఈ దుర్గా ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మర్రపు గంగాధర్ రావు, తిరుపతి, శ్రీనివాస్ చౌదరి, నరేష్ నాయక్, శివ ముదిరాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### పదో తరగతి సిబిఎస్‌సి ఫలితాలలో అద్భుతాలకు..

## కేరాఫ్ అడ్రస్ మాంట్రిడ్జ్ హైస్కూల్

- 100% ఫలితాలతో పాఠశాలకు పేరు తెచ్చిన ఆణిముత్యాలు






**కుత్బుల్లాపూర్, మే 17 (నినాదం న్యూస్):** ప్రభుత్వము ప్రకటించిన పదో తరగతి సిబిఎస్ఇ పరీక్షా ఫలితాలలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లో ఉన్న మాంట్రిడ్జ్ విద్యార్థులు సాధించిన ఫలితాలు పాఠశాల అద్భుత ఫలితాలకు కేరాఫ్ అడ్రస్ గా మాంట్రిడ్జ్ హైస్కూల్ పేరును నిలిపారని పాఠశాల ప్రిన్సిపల్ శారదా యాదవ్ తెలిపారు. 2025 సంవత్సరంలో నిర్వహించిన వార్షిక పరీక్ష ఫలితాలలో 100% ఫలితాలు సాధించడంతోపాటు అనుష్ రాజ్ సింగ్ అనే విద్యార్థి 500 మార్కులకు గాను 456 మార్కులు సాధించి "ఏ "వన్ గ్రేడ్ గా నిలిచాడు. మంచని శ్రీ కుమార్ 449 మార్కులతో రెండవ స్థానములో "ఏ"టు విద్యార్థిగా నిలిచారని పాఠశాల ప్రిన్సిపల్ శారద యాదవ్ పేర్కొన్నారు. ఆకుల సహశ్ర 440 మార్కులతో "ఏ" టు గ్రేడ్ సాధించడం, కె ఎస్ చరణ్ 426 మార్కులతో "ఏ"టు గ్రేడ్ పొందారన్నారు. సింగిర్తి సాయి హర్ష 423 మార్కులు సాధించగా, దేవరపల్లి హర్షిత 418 మార్కులు, దేవబత్తిని విగ్నేష్ చౌదరి 416 మార్కులు సాధించారని, దేవర్ష్ చౌహాన్ 411 మార్కులు పొందగా, వర్ధేవ్ సాయి శరణ్య అలంకృత 409 మార్కులు, పెరుమళ్ళ భువన శ్రీ 407 మార్కులు, ఈ. మానస శ్రీ 402 మార్కులు, కలిదిండి నీతు శ్రీ 400 మార్కులు సాధించి "ఏ" టు గ్రేడ్ పొందినట్లు ప్రిన్సిపాల్ వివరించారు. 449 నుండి 400 మార్కుల వరకు సాధించిన 11మంది పాఠశాల ఆణిముత్యాలు "ఏ" టు గ్రేడ్ మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ శారద యాదవ్ తెలిపారు. పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆమె అభినందనలతో పాటు ఆశీస్సులు అందజేశారు. మాంట్రిడ్జ్ హై స్కూల్ విద్యార్థులు సి బి ఎస్ సి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యద్భుతాలు సాధించుటకు పాఠశాల యాజమాన్యం అనునిత్యం తరగతుల పర్యవేక్షణతో పాటు, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించడం, పాఠ్యాంశాలను బోధించే ప్రతి ఉపాధ్యాయులు అత్యాధునిక అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు పాటిస్తూ విద్యాబోధన చేయించడమే ఈ ఫలితాలకు నిదర్శనమని ఆమె వాపోయారు. పదో తరగతి సిబిఎస్ఇ వార్షిక పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణతతో పాటు అద్భుతాలు సాధించిన విద్యార్థులందరినీ పాఠశాల చైర్మన్ ఎన్ వెంకటరాజు, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ వినయ్ వర్మలు పాఠశాల ఆణిము త్యాలతో పాటు 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరినీ అభినందిస్తూ, శు భాశీస్సులు అందజేసి భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధించి జీవిత లక్ష్యాలను చేరుకోవాలని అందుకు కావలసిన క్రమశిక్షణతో కూడిన కఠోర శ్రమను పాటించాలని సూచించారు. తమ పాఠశాలకు అత్యద్భుత ఫలితాలు సాధించుటకు సహకరించిన అధ్యాపక బృందానికి, అందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు వారు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ మే 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రాంతి నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడవటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించి సీసీ రోడ్డు పనులు చేపట్టాలని అభ్యర్థించారు. వారి సమ్యసపై స్పందించిన కులను హనుమంత రెడ్డి ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక నిధులనుండి సిసి రోడ్ నిర్మాణానికి 54 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు. మంజూరైన నిధులతో శనివారం స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి కొలను హనుమంత రెడ్డి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణారెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బల్ రెడ్డి, టీపీసీసీ లెబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి నర్సింగ్ రావు,1వ డివిజన్ అధ్యక్షులు రాజి రెడ్డి, జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, జి వి రెడ్డి, బుగ్గ రెడ్డి, శ్రీధర్, రాజ సుర, రాఘవేందర్ రెడ్డి, కృష్ణ చైతన్య, జగన్, జి కోటేశ్వర్ రావు, నర్సింహులు, పి సురేష్, ఎస్ ఎల్ వి నరేష్, కిషోర్, శ్రీపతి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గొంగుల జిత్తు, హరియా నాయక్, దయాకర్ రెడ్డి, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో భక్త మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

- ముఖ్య అతిథిగా హాజరైన మందముల పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి, మే17,(నినాదం న్యూస్):** ఉప్పల్ డివిజన్ లక్ష్మీనారాయణ కాలనీలోని అభయాంజనేయ స్వామి రామలింగేశ్వర సహిత సాయిబాబా దేవస్థానంలో శ్రీభక్త మార్కండేయ స్వామి విగ్రహ స్థిర ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. శనివారం జరిగిన స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లుకాస్ ,కాలనీ పెద్దలూ వెంకట్ రెడ్డి, నాగేశ్వర్ రావు,ఆలయ కమిటీ అధ్యక్షులు నామని నాగరాజు, గౌరవ అధ్యక్షులు పొన్న యాదగిరి ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు దూబ కృష్ణ, కోశాధికారి పోచం వేణు, ఆకారపు అరుణ్, ఉపేందర్ రెడ్డి, సత్తి రెడ్డి, సందీప్, భాస్కర్, బ్రహ్మాచారి శ్రీధర్ ప్రసాద్ పల్లె రవి ప్రసాద్ దుర్గా ప్రసాద్ రాజ్య గుప్తా రామ్ బ్రహ్మం శ్రీహరి సురేందర్ రెడ్డి మదర్ వలి పూర్ణచందర్ రెడ్డి కృష్ణ శ్రీను చారి లక్ష్మి పుష్ప ఉష ఝాన్సీ పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద



**కుత్బుల్లాపూర్, మే 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ మిథిలా నగర్ నందు 20 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌళిక వసతుల కల్పనలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించి అభివృద్ధి పరుస్తామన్నారు. మౌళిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, శివా నాయక్, ఆసిఫ్, ప్రసాద్, నిజాంపేట్ కార్పొరేషన్ కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఠాగూర్, ప్రధాన కార్యదర్శి చెంగల్ రాయుడు, ఉపాధ్యక్షులు చంద్రమోహన్, కమిటీ సభ్యులు నరసింహ, హన్మంత్ రావు, శ్రవణ్, రామకృష్ణ, శివ, ప్రవీణ్ పోతినేని, కిషోర్, సుధాకర్, వెలగపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**కొడంగల్, మే 17 (నినాదం న్యూస్):** బొంరాస్ పేట్ మండలం లోని తుంకిమెట్ల గ్రామానికి చెందిన ఒగ్గుకళాకారుడు మ్యాకల అంజిలప్ప మృతిచెందిన విషయం తెలుసుకున్న ఒగ్గుకళాకారుల సంఘం సభ్యులు మృతుని అంత్యక్రియలకు గాను, కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.గత కొన్నేళ్లుగా తమతో కలిసి కళాప్రదర్శనలో పాల్గొనే అంజిలప్ప మృతిచెందడం బాధాకరం అన్నారు. ఈకార్యక్రమంలో ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూజారి మల్లప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శి ఒగ్గు బీరప్ప, పూజారి నర్సప్ప, పూజారి శ్రీశైలం, స్వామి మల్లేష్, శేఖర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సమాజసేవలో ముందుండాలి




**మహేశ్వరం, మే 17 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అడ్వాన్సుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ సమాజ సేవలో యువత ముందుండాలని సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఖాజా ఘజవుద్దీన్, సౌత్ ఈస్ట్ జోన్ ఇన్ చార్జి నారాయణరెడ్డి అన్నారు. యాకుత్ పూర నియోజకవర్గంలో సంతోష్ నగర్, కంచన్ బాగ్ డివిజన్ పరిధిలోని మిధని ఎక్స్ రోడ్ పిసల బండ ఎం.కె క్రౌన్ ఫంక్షన్ హాల్ లో సెంట్రల్ పీస్ అండ్ వెల్ ఫర్ కమిటీ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ మంత్లీ కమిటీ సభ్యుల పరిచయాల సమావేశంలో శనివారం పీస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు కమిటీ సభ్యులు పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో యువత ముందుకు ప్రజాసేవకు రావాలని పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందించారు. శాంతి భద్రతతో రానున్న పండుగ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ బజాజ్ అహ్మద్ ఖాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రమోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ రిజ్వాన్, రహిమాన్, ఆసిఫుద్దిన్, మలక్ పేట్ ఇన్ చార్జి నసీరుద్దీన్ అహ్మద్, మహిళా అధ్యక్షురాలు నీషిత్ ఫాతిమా, మోసోసేత్ ఫాతిమా, మాలికా బేగం, సుభాష్ కుమార్, అజం అహ్మద్, ఫలక్ నుమ ఇన్ చార్జి జవహర్ లాల్ నాయక్, శ్రవణ్ కుమార్, బాలాజీ, పీస్ కమిటీ సౌత్ ఈస్ట్ ఆల్ జోన్స్ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి పూజలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మే 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని హనుమాన్ దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుమారుని హనుమాన్ మాలధారణ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ హనుమాన్ మాలధారణలో ఉన్న స్వాములతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి వారికి పాలాభిషేకం,పూలహారాలు, స్వాముల భజన మంత్రాల మధ్య శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన ఈటల రాజేందర్



**నాచారం, మే 17 ( నినాదం న్యూస్) :** బీజేపీ సీనియర్ నాయకులు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు దివంగత అంపాలా పద్మారెడ్డి కి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. ఈ కార్యక్రమం లో ఘట్కేసర్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, నాచారం డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్, సీనియర్ నాయకులు వై సత్యనారాయణ రావు, రాగిరి మోహన్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, మల్కా ప్రకాష్, భూపతి యాదవ్, అంజి మాదిగ, ఉదయ్ కిరణ్ రెడ్డి, రవికాంత్,ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభిషేక్ గౌడ్, దయ గౌడ్, కిరణ్ కుమార్, సాయి గౌడ్, ప్రవీణ్ కుమార్, శ్రీమూర్తి నాగరాజు, కృష్ణా గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**జవహర్ నగర్ మే 17 (నినాదం న్యూస్):** మహిళ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్ ఎంప్లాయిస్ కాలనీలో తుపాకుల నరేష్ (25) భార్య ముత్యాల రజిత(22)తో నివాసముంటున్నారు. నరేష్ ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్నాడు. ఈనెల 16వ తేదీన నరేష్ ఉదయం 10 గంటలకు పనికి వెళ్లిపోయాడు. తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చాడు. భోంచేసిన తర్వాత తన మొబైల్ ఫోన్ భార్యకు ఇచ్చి మళ్లీ డ్యూటీకి పోయాడు. డ్యూటీ నుంచి సాయంత్రం తిరిగి వచ్చేసరికి రజిత కనిపించలేదు. ఈ మేరకు ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు భర్త జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నాం

- 15రోజుల్లో త్రిమెన్ కమిటీ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని ఆశిస్తున్నాం
- రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్



**కరీంనగర్, మే 17(నినాదం న్యూస్) :** స్థానిక కరీంన గర్ లోని టీఎన్జీవోల సంఘ భవనంలో రాష్ట్ర ఎం ప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ కరీం నగర్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఉద్యోగుల సమస్యలపై పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి పత్రికా సమావేశంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ఉద్యోగులకు ఉన్నటువంటి పెండింగ్ బిల్లుల సమస్య లపై రిటైర్మెంట్ గ్రాడ్యుటి, పెన్షనరీ బెనిఫిట్ లపై కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు పై హెల్త్ కార్డులకు సంబంధిం చిన విషయాలపై 204 సంఘాలతో ఏర్పడిన జేఏసీ నాయకులతో ప్రభు త్వానికి పలుసార్లు నివే దిక ఇవ్వడం జరిగిందని ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఐఏఎస్ ల తోటి త్రీమేన్ కమిటీ నివేదిక ఇవ్వాలని కోరడం జరిగింద ని, అట్టి త్రీ మెన్ కమిటీ కి జేఏసీ పక్షాన ఆర్థికపరమైనటువంటి సమస్యలను ఆర్థికేతర పరమైనటువంటి సమస్య లను సవినయంగా వివరించడం జరిగిందని వాటికి సంబంధించి రాబోయే 15 రోజుల్లో కమిటీ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది రోజుల్లో త్రి మెన్ కమిటీ కూడా కాలయాపన లేకుండా ఉద్యోగుల సమస్యలపై త్వరితగతిన పరిష్కరించి తగువిధంగా ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణరావు గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మేందర్ సింగ్ జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి అసోసియేట్ అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు రూరల్ అధ్యక్షులు కోడూరి వాస్తవి గౌడ్ కార్యదర్శి కోమ్మేర శ్రీనివాస్ రెడ్డి తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్య దర్శి శంకర్ చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్ పటేల్ నాయ కులు లవ కుమార్ మల్క రాజేశ్వర రావు అస్గరుద్దిన్ సబితా నారాయణ కయ్యం శ్రీనివాస్ బైరి శ్రీనివాస్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలి

- తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము



**జమ్మికుంట, మే 17 (నినాదం న్యూస్) :** రాష్ట్రానికి రుతుపవనాలు ముందే వస్తుం డటంతో రాష్ట్రం లోనూ వర్షాలు ముందుగానే కురిసే అవకాశం ఉందని వాతా వరణ శాఖ చేసిన సూచనలను ఆసరాగా చేసుకుని రాష్ట్రంలో నకిలీ కంపెనీలు డబ్బు సంపాదనే ధ్యేయంగా కల్తీ విత్తనాలు తయారు చేస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా కల్తీ విత్తనాలను అరికట్టాలని తెలంగాణ పక్క రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చేల్పూరి రాము ఒక ప్రక టనలో అధికారులను కోరారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కల్తీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వికారాబాద్ జిల్లా కొండ గల్ మండలం అంగడి రాయచూరులో శుక్రవారం రోజున సుమారు 40 లక్షల విలువైన 20 కింటాల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు సాధనం చేసు కున్నారు అని అన్నా రు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వ్యవసా యశాఖ, పోలీస్, టాస్క్ ఫోర్స్, అధికారులు దాడులు నిర్వహించాలని. రైతుల కు నష్టం కలిగించే నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రయ విక్రయాలు చేసే వ్యాపా రుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వా న్ని కోరుతు న్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లాల వారీగా వానకాలం సాగు విస్తీర్ణానికి రైతులకు సరిపడ నాణ్యమైన పత్తి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ సందర్భం గా ప్రభుత్వ నీ తెలంగాణ పత్తి రైతుల సంఘం డిమాండ్ చేస్తుంది అన్నారు.

## బండి మల్లయ్యను పరామర్శించిన

# కొక్కు దేవేందర్ యాదవ్



**కరీంనగర్, మే 17(నినాదం న్యూస్) :** జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బండి మల్లయ్య యా దవ్ తండ్రి కీర్తిశేషులు బండి రాముల్ యాదవ్ దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని కల్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని తెలిపిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్, టీం సభ్యులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

# బాల ఆంజనేయ స్వామి భక్త మండలి ఆధ్వర్యంలో పాదయాత్ర



**జమ్మికుంట, మే 17 (నినాదం న్యూస్) :** పహాల్గం దాడిలో మృతి చెందిన భారత పౌరుల, సైనికుల ఆత్మ శాంతించాలని బాలాంజ నేయ స్వామి భక్త మండలి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. జమ్మికుంట పట్టణానికి చెందిన బాలాంజనేయ స్వామి భక్తి మండలి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం నుండి అపరబద్రతిగా పేరుగాం చిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వరకు ఆంజనేయస్వామి మాలాధారణ వేసుకున్న స్వాములు పహాల్గం దాడిలో మృతి చెందిన భారత పౌరుల ఆత్మ శాంతి కొరకు పాద యాత్ర నిర్వహించారు. ఉదయం పట్టణంలోని గాంధీ చౌరస్తా మీదుగా ఇల్లంతకుంట మండల కేంద్రానికి సుమారు 6 కిలోమీటర్లు హనుమాన్ భక్తులు పాదయాత్ర చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత పౌరులను అన్యాయంగా చంపిన ముష్కరుల ఆ భగవంతుడు శిక్షించా లని అలాగే ఎలాంటి తప్పు చేయకుండా వారి చేతిలో చనిపోయిన భారత పౌరుల ఆత్మ శాంతించాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

# రైల్వే హమాలీల సమస్యలు పరిష్కరించాలి

- దక్షిణమధ్య రైల్వే జీఎంకు కొలగని శ్రీనివాస్ వినతి



**కరీంనగర్, మే 17(నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం అమృత భారత స్టేషన్లో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ లో 26 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి , రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తయిన సందర్భంగా, ఈనెల 22వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా న్యూఢిల్లీ నుండి రైల్వే స్టేషన్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం రోజున కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపిమాజీ కార్పొరేటర్ కో లగని శ్రీనివాస్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ నుమర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా రైల్వే హమాలి కార్మిక సంఘం సభ్యుల సమస్యలను జీఎం దృష్టికి కోలగని శ్రీనివాస్ తీసుకువెళ్లారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయని , ఈనెల 22న ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించే అమృత్ భారత రైల్వే స్టేషన్ లలో కరీంనగర్ రైల్వే స్టేషన్ ను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. రైల్వే జీఎం దృష్టికి తీసుకు వెళ్లిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని, పరిష్కరించ డానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కోలగని శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కోసం చొరవ తీసుకొని , రెండు కోట్ల నిధులు మంజూరు చేయించి నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టినం దుకు, 35 ఏళ్లుగా పరిష్కారం కానీ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూ పెట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి తీగలగుట్టపల్లి డివిజన్ పక్షా న, చంద్రపూర్ కాలనీ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# దళితుడిని చితకబాదిన సైదాపూర్ ట్రైనీ ఎస్సై భార్గవ్


- ఎస్సై భార్గవ్‌ను సస్పెండ్ చేయాలి
- టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్



**జమ్మికుంట, మే 17 (నినాదం న్యూస్) :** సైదాపూర్ ప్రొహిబిషన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న భార్గవ్ అనే ఒక దళితుడిని అకార ణంగా విచక్షణ రహితంగా కొట్టి అతనిని చెవిటి వాడి ని చేసిన ఎస్ఐ ని సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పా రపు సంపత్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎస్సై భార్గవ్ కొట్టిన దెబ్బలకు శరీరంపై వాతలు ఎడమ చెవి కర్ణభేరి దెబ్బతిని చెవిటి వాడిగా బాధితుడు మహేందర్ మారారని ఆయన పేర్కొన్నారు. సైదాపూర్ మండలం గొల్ల గూడెం గ్రామానికి చెందిన దళిత యువకుడు బత్తుల మహేందర్ ను సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ చితక బాధడాన్ని తీవ్రంగా ఖండి స్తూ బాధితుడు మహేందర్ ను పరామర్శించిన తిప్పారపు మాట్లా డుతూ సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ ఒక అమాయక దళితుడిపై సైకోగా ప్రవర్తించి విపరీతంగా కొట్టడం జరిగిందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ బత్తుల మహేందర్ అనే దళిత యువకుడు బైక్ పై వెళు తుంటే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేశారు అప్పుడే మహేందర్ కు ఫోన్ వస్తే మాట్లాడుతుండగా నేను మాట్లాడుతుంటే నీవు ఫోన్ మాట్లాడతావా రా అని చెంపలపై విపరీతంగా కొడుతుంటే అక్కడే ఉన్న కానిస్టేబుల్ ఆకాష్ రెడ్డి మా సార్ కు గౌరవం ఇవ్వవా రా అని మా సార్ ముందు ఫోన్ మాట్లాడతావా రా అంటూ లాటి తో విపరీతంగా వీపుపై కొట్టడం మొదలుపెట్టాడు ఇలా 30 నిమిషాల పాటు ఎస్సై భార్గవ్ తన సిబ్బందితో కలిసి విపరీతంగా మహేందర్ ను కొట్టారు మహేందర్ ను బూతులు తిడుతూ మీకు పొగరు ఎక్కువ రా అని వ్యంగంగా తిడుతూ అవహేళన చేసి మాట్లాడుతూ కొట్టడం హేయమైన చర్య అని సంపత్ తెలిపారు. బాధితుడినీ మళ్లీ బెదిరించి జైలుకు పంపుతానని తనదే తప్పని మహేందర్ తో ఒక లేఖ రాయించుకోవడం దారుణమని ఆయన దుయ్యబట్టారు. అదే రోజు రాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో వారి తల్లిదండ్రులు చేర్చగా చెవుల నుండి విపరీతంగా రక్తం రావడంతో వారు ప్రైవేట్ ఆసుపత్రికి పంపారు అక్కడ డాక్టర్లు అన్నీ పరీక్షలు నిర్వహించగా రెండు చెవులు కూడా కర్ణభేరీలు పగిలాయనీ వెంటనే ఆపరేషన్ చేయాలని లేనియెడల చెవులు వినపడని డాక్టర్లు సూచన చేశారు వారి దగ్గర డబ్బులు లేకపోవడంతో ఆ దళిత కుటుంబం ఆవేదనతో ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చారు ఇలాంటి కీచక ఎస్సై దౌర్జన్యానికి ఒక దళిత యువకుడు బలి కావడం చాలా బాధాకరం అని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఎస్సై భార్గవ్ ఫ్రెండ్లీ పోలీసు మరిచి ఒక రాక్షసుడిగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భార్గవ్ లాంటి ఎస్ఐలు ఈ సమాజంలో ఉండకూడదని ఈ సమాజాన్ని మార్చ వలసిన పోలీసు వ్యవస్థ ఇలా ప్రవర్తించడం బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులతో విచారణ జరిపిం చాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, మే 17(నినాదం న్యూస్) :** వివిధ కారణాలతో అనారో గ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడ్డవారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాల యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధప డుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బంధుగా ఉపయోగపడుతుందని అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన వారిలో మాచర్ల పద్మ, బాకారపు మాలతీ, చందా రేణుక, జయసుధ, జుబేదా బేగం, శామీన్ బేగం, తప్పట్ల నరేష్, వూకంటి ఆనంద్ రెడ్డి, గొడుగు మల్లయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, షెహన్షాలక్కీరెడ్డి కిరణ్ రెడ్డి, అనిల్, జూపాక సుదర్శన్, రాజకుమార్, మీరజ్, మాసూమ్ ఖాన్, నదీమ్ పాల్గొన్నారు.

# డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్టు ప్రశాంత్ జన్మదిన వేడుకలు





**జమ్మికుంట, మే 17 (నినాదం న్యూస్) :** వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జమ్మి కుంట కమిటీ ఆధ్వర్యంలో మన తెలంగాణ దిన పత్రిక హైదరాబాద్ ఆర్సి ఇంచార్జ్ ప్రశాంత్ జన్మదిన వేడుకలను డబ్ల్యూజేఐ జమ్మికుంట కమిటీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండి యా అధ్యక్ష కార్యదర్శులు అంబాల ప్రభాకర్ అయిత రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధి ల పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ప్రశాంత్ తనదైన శైలిలో వార్తల సేకరణ చేసి సంచలనాత్మక కథనాలను అందిస్తూ పత్రిక రంగంలో ముందుకు దూసుకెళ్తున్నారని అన్నారు. ప్రశాంత్ జన్మదినాన్ని పురస్కరించుకొని డబ్ల్యూ జి ఐ జమ్మికుంట కమిటీ ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో డబ్ల్యూ జే ఐ అధ్యక్షుడు అంబాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి అయిత రాధాకృష్ణ జర్నలిస్టులు నేదురు సమ్మయ్య పసునూటి శ్రీకాంత్ కొంగల కుమార్ యాదవ్ మద్దెర్ల కుమారస్వామి రవి సందీప్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు బిజెపి నేత బోళ్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐ రామకృష్ణ గౌడ్ శుభాకాంక్షలు వెల్లువ





**జమ్మికుంట, మే 17 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి బది లీపై వచ్చిన సిఐ ఎస్ రామకృష్ణ గౌడును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని న్యాయం కోసం స్టేషన్కు వచ్చే బాధితులకు సకాలంలో స్పందించి పోలీసు సేవలను అందించా లని వారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బొంగోని వీరన్న గౌడ్ బిక్షపతి దేశిని సదానందం ఎలగందుల శ్రీహరి పిట్టల రమేష్ పొనగంటి సారంగం కుతాడి రాజయ్య మొగిలి దిడ్డి రామ్ రావికంటి రాజు పాల్గొన్నారు.

**బీసీ సంఘం ఆధ్వర్యంలో సిఐ కి ఘన సన్మానం...**

బీసీ సంక్షేమ సంఘం జమ్మికుంట మండల అధ్యక్షుడు సీనియర్ పాత్రికే యులు ఏబూసి శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజకుమార్ పట్టణ అధ్యక్షుడు ముద్రగడ నవీన్ తోపాటు నాయకులు పద్ధతి రవీందర్ ఎండి రషీద్ మధుసూదన్ రెడ్డి సదానందం పాల్గొన్నారు.

# కబ్జాలు, అక్రమ వసూళ్లపై సర్ధార్ రవీందర్ సింగ్ ఆగ్రహం



**కరీంనగర్, మే17(నినాదం న్యూస్) :** కరీంనగర్ నగరంలో పా ర్కుల కబ్జాలు, గ్రామ పంచాయతీ భూములపై పెరుగుతున్న అక్రమాలపై మాజీ మేయర్, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్రంగా స్పందిం చారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించి కీలక వ్యాఖ్యలు చేశారు. సంస్థాగత స్థాయిలో అవినీతి బహిర్గతం చేస్తూ, ఒక్కో క్లబ్‌కు మూడు కోట్ల వరకు వసూళ్లు చేయడం సిగ్గు చేటు అంటూ విమర్శలు గుప్పించారు. గతంలో 42 పార్కులు ఉన్న నగరంలో ఇప్పుడు కేవలం 35 పార్కులే మిగిలి ఉన్నా యన్న సర్దార్, పార్కుల స్థలాలను క్లబ్‌లుగా మార్చి భారీ స్థాయిలో దోచుకుంటున్నారని ఆరోపించారు. క్రీడా అభివృద్ధి పేరిట మున్సిపల్ స్థలాల్లో తాళాలు వేసిన తీరుపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్ పేరిట నగర ప్రజల నుంచి వేల కోట్లు వసూలు చేయడం సిగ్గుచేటు. గతంలో వసూ లు చేసిన డబ్బులు తిరిగి ఇచ్చేయాలి. అవినీతిపరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు. గ్రామ పంచా యతీ భూముల ఎఫ్ ఎల్ టి లిస్ట్ ఇప్పటికీ సిద్ధం కాకపోవడాన్ని తప్పుపడుతూ, అధికారులు కనీస బాధ్యత తీసుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న కబ్జాలు, మార్కెట్ స్థలాల ఆక్రమణలు సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా త్రివియల్ గా తీసుకుంటున్న తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం అని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఉన్న మార్కెట్ ను పట్టించుకో కుండా మరో మార్కెట్ నిర్మించడం వెనుక ఉన్న దోపిడీ వ్యూ హాన్ని భయపెడుతున్నాయన్నారు. శవాలపై కూడా రాజకీ యాలు చేయడాన్ని ఖండిస్తూ, దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఒక్క రూపాయికే అంత్యక్రియల పథకాన్ని మేమే ప్రారం భించాం. దానిపై కూడా రాజకీయాల పరంపర కొనసాగడం దురదృష్టకరం అని వ్యాఖ్యా నించారు. ఉద్యమకారుడిగా ఎన్నో అరెస్టులు ఎదుర్కొన్నా, బెదిరింపులకు భయపడకుండా ప్రజల సమస్యలపై పోరాడుతున్నా. ఇకనైనా జిల్లా కలెక్టర్, కమిషనర్‌లు స్పందించి చర్యలు తీసుకోవాలి. లేదంటే ఊరుకునేది లేదు అని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశం లో గుంజపడుగు హరిప్రసాద్, కేంసారపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


# అటకెక్కిన కరీంనగర్ అభివృద్ధి

- ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది
- మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, మే 17(నినాదం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలోనే కళకళ లాడిన కరీంనగర్. కాంగ్రెస్ పాలనలో కళావిహీన మైంది ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే ప్రజల తరపున ప్రభుత్వం పై ఉద్యమం చేపడుతాం. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డును మంజూరు చేయలేదు రేషన్ కార్డులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులతో కలిసి మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ శనివారం రోజున జిల్లాలో నిలిచిపోయిన పనులను ప్రారంభించాల్సిం దిగా జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తిని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం పెండింగ్ పనులకు సంబంధించి తుది నివేదికను జిల్లా కలెక్టర్కు అందజే శారు. సమస్యలపై సుమారు అరగంట సేపు సమావేశమై వారికి సమస్యలను వివరించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ, కరీంనగర్ సమస్యలపై ఇప్పటికే ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్కు వినతిపత్రాలను సమర్పించామని. జిల్లా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన కూడా స్పందించే నాథుడే కరువయ్యాడన్నారు. డంపుయార్డు సమస్యను ఇప్పటివరకు పరిష్కరించలేదని, అదేవిధంగా నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసినటువంటి వీధి దీపాలు వెలగడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కరీంనగర్ గుడ్డిదీపమైందన్నారు. కరీంనగర్ లోని కేబుల్ బ్రిడ్జి పైన ఏర్పాటు చేసినటువంటి డైనమిక్ లైటింగ్ వెలగడం లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేబుల్ బ్రిడ్జి పైన వీకెండ్ మస్తీ నిర్వహించే వాళ్ళమని కానీ ఇప్పుడు బ్రిడ్జి పైన వీకెండ్ కుస్తీ జరుగుతుందన్నారు. జీవో నెంబర్7 ప్రకారం ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తుల ఆధారంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, అనర్హులకు కేటాయిస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల వెంట హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, కరీంనగర్ రూరల్ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కరీంనగర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్వర్ రావు, కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ కో అప్షన్ సభ్యులు జమలుద్దీన్ బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నగర అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కరీంనగర్ మాజీ కార్పొరేటర్లు జంగిలి సాగర్, ఐలేందర్ యాదవ్, దిండిగాల మహేష్, మాజీ ఎంపీటీసీలు దావ కమలమనోహర్, తిరుపతి నాయక్, బుర్ర తిరుపతి గౌడ్ మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, హుజురాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, పలువురు బిఆర్ఎస్ నాయకులు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### పగటి దోమతోనే
# డేంజర్ డెంగ్యూ..
## ఒకరి నుంచి మరొకరికి.. ఈ జాగ్రత్తలతో పరార్




డెంగ్యూ వ్యాధి ఆడ ఈడిస్ ఈజిప్టై అనే దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈ దోమ ప్రత్యేకంగా పగటిపూట కుడుతుంది. ఒక వ్యక్తికి డెంగ్యూ సోకినప్పుడు, ఆ వ్యక్తిని ఈ దోమ కుట్టి, మరొక ఆరోగ్యకరమైన వ్యక్తిని కుడితే ఆ వైరస్ వారి శరీరంలోకి ప్రవేశిస్తుంది.

డెంగ్యూ వైరస్‌లు నాలుగు వేర్వేరు రకాలుగా ఉంటాయి. ఒక రకం వైరస్‌తో ఒకసారి డెంగ్యూ వస్తే, ఆ వ్యక్తికి మరలా అదే రకం వైరస్ వల్ల డెంగ్యూ రాదు. డెంగ్యూ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని తెలిసినప్పటికీ, దీనిపై సరైన అవగాహన కల్పించడం మరియు నివారణ చర్యలు తీసుకోవడం చాలా అవసరం. ఈ లక్ష్యంతోనే ప్రభుత్వం ప్రతి సంవత్సరం మే 16న జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.

**డెంగ్యూ తొలి లక్షణాలు:**

డెంగ్యూ ప్రారంభంలో కొన్ని సాధారణ లక్షణాలను కలిగి ఉంటుంది. వీటిని గుర్తించడం ద్వారా త్వరగా చికిత్స ప్రారంభించవచ్చు:

తీవ్రమైన జ్వరం
భరించలేని తలనొప్పి
ఆకలి మందగించడం
కళ్ల వెనుక భాగంలో నొప్పి
శరీరం ఎర్రబడటం
చర్మంపై ఎర్రటి దద్దుర్లు మరియు దురద
వికారం,వాంతులు
తీవ్రమైన ఒంటి, కీళ్ల నొప్పులు
ఈ లక్షణాలు కనిపించిన వెంటనే అప్రమత్తంగా ఉండటం ముఖ్యం.
డెంగ్యూను తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలు:

**పరిసరాలను శుభ్రంగా ఉంచడం:**



ఇంటి పరిసరాల్లో పాత కూలర్లు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు మరియు నీరు నిల్వ ఉండే ఇతర వస్తువులు లేకుండా చూసుకోవాలి. వీటిలో దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉంది. నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేయాలి. దోమ తెరలు ఉపయోగించడం: ఇంటి కిటికీలు మరియు తలుపులకు దోమ తెరలు ఏర్పాటు చేయడం వల్ల దోమలు ఇంట్లోకి రాకుండా నిరోధించవచ్చు.


**శరీరాన్ని కప్పి ఉంచే దుస్తులు ధరించడం**


బయటకు వెళ్లేటప్పుడు పొడుగు చేతుల చొక్కాలు మరియు ప్యాంట్లు ధరించడం వల్ల దోమ కాటు నుండి రక్షణ పొందవచ్చు. దోమల నివారణ క్రీములు: కాళ్లు , చేతులకు దోమల నివారణ క్రీములు రాసుకోవడం వల్ల దోమలు కుట్టకుండా ఉంటాయి. నీటి నిల్వలను తొలగించడం: చుట్టుపక్కల పరిసరాల్లో, వీధుల్లో మరియు చిన్న చిన్న గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. ఎప్పటికప్పుడు ఆ ప్రదేశాలను శుభ్రం చేయాలి. మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి.

**డెంగ్యూ నిర్ధారణ, చికిత్స:**

డెంగ్యూ లక్షణాలు ఉండి, ఐదు రోజుల వరకు జ్వరం తగ్గకపోతే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. పరీక్షలో డెంగ్యూ నిర్ధారణ అయితే, తక్షణమే సరైన చికిత్స ప్రారంభించాలి. జ్వరం తగ్గగానే వ్యాధి తగ్గిపోయిందని అనుకోకూడదు. రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య సాధారణ స్థాయి కంటే తక్కువగా ఉన్నప్పుడు తప్పనిసరిగా డాక్టర్ సూచనలు తీసుకోవాలి. ప్లేట్‌లెట్ల సంఖ్య 50 వేలకు పడిపోతే ఆసుపత్రిలో చేరి చికిత్స పొందాల్సి ఉంటుంది. ఒకవేళ ప్లేట్‌లెట్ల సంఖ్య మరింత తగ్గితే, రక్తం ఎక్కించాల్సిన అవసరం కూడా ఏర్పడవచ్చు.

అన్నిటికంటే ముఖ్యంగా, ఇంట్లోకి దోమలు రాకుండా మరియు కుట్టకుండా కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూను సమర్థవంతంగా నివారించవచ్చు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా డెంగ్యూ నివారణలో కీలక పాత్ర పోషిస్తుంది.





### నువ్వుల నూనెతో
# నమ్మలేని బెనిఫిట్స్..
## మీ అందాన్ని రెట్టింపు చేసుకోండిలా..!

**నువ్వుల నూనెను చర్మానికి మర్దనా చేసుకోవడం వల్ల.. యూవీ కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. నువ్వుల నూనెతో ముఖానికి, కాళ్లు, చేతులకు రాసుకుని మాసాజ్ చేసుకుంటే మృత కణాలు తొలగిపోతాయి.రక్త ప్రసరణ బాగా జరిగి ముఖం ప్రకాశవంతంగా ఉంటుంది. నువ్వుల నూనెను మీ ముఖానికి క్రమం తప్పకుండా వాడటం వలన మీ చర్మం బిగుతుగా, ప్రకాశవంతంగా మారుతుంది.**

నువ్వుల నూనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఫంగల్ లక్షణాల వల్ల చర్మానికి ఇన్ ఫెక్షన్స్ రాకుండా ఉంటుంది. నువ్వుల నూనె సహజ తేమ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది పొడిబారిన, నిస్తేజమైన చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. ఇందుకోసం రాత్రి పడుకునే ముందు, నువ్వుల నూనెతో మీ ముఖాన్ని తేలికగా మసాజ్ చేసి, ఉదయం గోరువెచ్చని నీటితో కడగాలి. నువ్వుల నూనెలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి మొటిమలను వదిలించుకోవడానికి సహాయపడతాయి. అర కప్పు నువ్వుల నూనె, అర కప్పు ఆపిల్ సైడర్ వెనిగర్, పావు కప్పు నీరు కలిపి ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్‌లో నిల్వ చేసుకోవాలి.. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు దీన్ని మీ ముఖంపై అప్లై చేయండి. ఇలా చేస్తూ ఉంటే క్రమంగా చర్మం బిగుతుగా, మృదువుగా మరియు అందంగా మారుతుంది.
ఒక చెంచా నువ్వుల పొడిలో పాలు లేదా



తేనె కలిపి ముఖాన్ని స్క్రబ్ చేయడం వల్ల చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. అంతేకాదు.. నువ్వుల నూనె పెదవులను తేమగా ఉంచుతుంది. పెదవుల నల్లదనాన్ని తగ్గించడం ద్వారా వాటిని గులాబీ రంగులోకి మార్చేలా సహాయపడుతుంది. నువ్వుల నూనె కంటే మెరుగైన సన్‌స్క్రీన్ మరొకటి ఉండదు. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. ఇది మీ చర్మంలో ఫ్రీ రాడికల్స్ ఏర్పడకుండా నిరోధిస్తుంది.

నువ్వుల నూనెను జుట్టు రాసుకుని తలస్నానం చేయడం వల్ల జుట్టు పట్టుకుచ్చులా మెరుస్తుంటుంది. ఈ నూనెతో మాడును మసాజ్ చేస్తే కుదుళ్లు బలంగా తయారవుతాయి. రోజూ నువ్వుల నూనెను మర్దనా చేసుకుని స్నానం చేస్తే మేని ఛాయ మెరిసిపోతుంది. నువ్వుల నూనె అన్ని చర్మ రకాల వారికి అనుకూలంగా ఉంటుంది. కానీ మీకు ఏదైనా అలెర్జీ ఉంటే, దానిని ఉపయోగించే ముందు చర్మ నిపుణుడిని సంప్రదించి ప్యాచ్ టెస్ట్ చేయండి.

# బాప్‌రే.. పరగడుపునే బెల్లం తింటే ..?



ఉదయాన్నే బెల్లం తినటం వల్ల మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడేవారు గోరువెచ్చని నీటితో బెల్లం తీసుకుంటే మంచిది. ఇది లివర్‌ని డీటాక్స్ చేసి.. కాలేయంలోని ఫ్లష్‌ని, టాక్సిన్లను బయటకు పంపేస్తుంది. ఖాళీ కడుపుతో బెల్లం తీసుకోవటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ లెవెల్స్‌ని పెంచి.. ఎనిమియా సమస్యల నుంచి దూరం చేస్తుంది. సహజమైన కార్బ్స్ శరీరానికి అందుతాయి. ఇవి శరీరానికి మంచి ఎనర్జీని అందిస్తాయి.

దంతాల ఆరోగ్యాన్ని కాపాడటంలో బెల్లం సహాయపడుతుంది. దీనిలోని కాల్షియం దంతక్షయం ఏర్పడకుండా రక్షిస్తుంది. చిగుళ్లను బలంగా మారుస్తుంది. బెల్లంలో పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి మలబద్ధకం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధ సమస్యలు ఏర్పడకుండా కాపాడుతాయి.

కొంతమందికి ఉదయం లేవగానే వాంతులు, వికారం వంటి సమస్యలు ఏర్పడుతుంటాయి. వీటి నుంచి బయటపడేందుకు బెల్లం తినడం మంచిది. ఉదయాన్నే 5 నుంచి 10 గ్రాముల బెల్లం తీసుకోవచ్చు.

రెగ్యులర్?గా తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి. ఎక్కువ బెల్లం తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. కడుపు ఉబ్బరం కూడా అవుతుంది. చలికాలంలో లేదా చల్లగా ఉన్న సమయాల్లో బెల్లం తింటే మంచి ప్రయోజనాలు పొందవచ్చు. నడుము, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయి బాధపడేవారు ఉదయం కొద్దిగా బెల్లం తినడం అలవాటు చేసుకోండి. ఇది బెల్లీ ఫ్యాట్ కరిగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.కొందరు ఉదయం లేవగానే తలనొప్పితో బాధపడుతుంటారు. ఇలాంటి వారు రోజూ బెల్లం తినడం వల్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. జుట్టు రాలడం సమస్య ఎక్కువగా ఉన్నవారు ఉదయం పూట బెల్లం తినడం అలవాటు చేసుకోండి. దీనిలోని పోషకాలు జుట్టును ఒత్తుగా పెరిగేలా చేస్తాయి. బెల్లంలో ఐరన్, కాల్షియం వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడంలో సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. బెల్లంలోని పోషకాలు చర్మంపై ముడతలు, మచ్చలు ఏర్పడకుండా కాపాడుతుంది. తద్వారా వయసు పెరిగినా యవ్వనంగా కనిపిస్తారు.

# వాట్సాప్ యూజర్లకు గుడ్ న్యూస్...
## బిజినెస్ అకౌంట్‌లో సరికొత్త ఫీచర్

నినాదం మార్కెట్

వాట్సాప్.. ప్రస్తుతం ప్రపంచంలోనే ఎక్కువమంది ఉపయోగిస్తున్న సోషల్ మెసేజింగ్ యాప్. దాదాపు ఈ యాప్ ప్రతిఒక్కరి మొబైల్ ఫోన్లలో ఉంటుంది. సాధారణ మెసెజ్‌లు, ఫోటోలు, వీడియోలు, ఆడియోలు, పీడీఎఫ్ ఫైల్స్ ఏది కావాలి అన్నా వాట్సాప్ ద్వారానే పంపుకుంటారు. వాట్సాప్ ఎప్పటికప్పుడు సరికొత్త అప్డేట్లతో యూజర్లను మరింత ఆకర్షిస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా వాట్సాప్ మరో అదిరిపోయే ఫీచర్‌ను తీసుకువచ్చింది. ఇప్పటికే వాట్సాప్‌లో బిజినెస్ అకౌంట్ ఉన్న సంగతి తెలిసిందే.

చాలా మంది వ్యాపారులు దీనిని వినియోగిస్తున్నారు. షాపింగ్, ఫుడ్,



రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్ ఇలా అన్ని రంగాల వారు బిజినెస్ అకౌంట్లను వినియోగిస్తున్నారు. అయితే బిజినెస్ అకౌంట్ ఎవరైనా క్రియేట్ చేసుకోవచ్చు. కాబట్టి యూజర్లకు సేఫ్టీ తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలోనే వాట్సాప్ వెరిఫైడ్ బిజినెస్ అకౌంట్ అనే ఫీచర్ తీసుకువచ్చింది. మెటా వెరిఫైడ్ బిజినెస్ అకౌంట్‌కు బ్యాడ్జ్ ఉంటుంది. బ్యాడ్జ్ అంటే ట్విట్టర్‌లో వెరిఫైడ్ అకౌంట్లకు ఉన్నట్టుగా టిక్ మార్క్ ఉంటుంది. ఇలాంటి టిక్ మార్క్ ఇన్‌స్టాలోనూ సెలబ్రెటీల ఖాతాలకు కనిపిస్తుంది. కాబట్టి వాట్సాప్ యూజర్లు షాపింగ్ చేయాలి అనుకుంటే వెరిఫైడ్ ఖాతాలలోనే కొనుగోలు చేయాలని దాని వల్ల సేఫ్టీ ఉంటుందని మెటా సూచిస్తుంది.

### జియో యూజర్లకు
# అదిరిపోయే న్యూస్..
**కేవలం రూ.100 రీఛార్జ్‌తో ఎన్ని బెనిఫిట్స్ అంటే?**





దేశంలోని ప్రముఖ టెలికాం సర్వీస్ రిలయన్స్ జియో యూజర్ల కోసం సూపర్ ఆఫర్ తీసుకొచ్చింది. ఈ ఆఫర్ వినియోగించుకునే యూజర్లు.. లాంగ్ టైమ్ వ్యాలిడిటీతో మొబైల్, టీవీ రెండింటిలోనూ సినిమాలు, వెబ్ సిరీస్‌లు, లైవ్ స్పోర్ట్స్‌ను ఉచితంగా ఆస్వాదించవచ్చు. పైగా రీఛార్జ్ ప్లాన్ ధర కేవలం రూ.100 కావటం విశేషం. ఇది OTT ప్రియులకు అద్భుతమైన ప్లాన్ అని చెప్పవచ్చు.

రీఛార్జ్ ప్లాన్ వివరాలు:

జియో కొత్త ప్లాన్ ప్రకారం కేవలం రూ.100 రీఛార్జ్ చేసుకుంటే.. 90 రోజుల వ్యాలిడిటీతో 5%+దీ% డేటా, జియో హాట్‌స్టార్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ పొందవచ్చు. వినియోగదారులు ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా రెండు ప్లాట్‌ఫామ్‌లలో (టీవీ, మొబైల్) కంటెంట్‌ను వీక్షించవచ్చు. సాధారణంగా గతంలో జియో హాట్‌స్టార్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను పొందడానికి కనీసం రూ. 299 ధరతో రీఛార్జ్ చేసుకోవాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు, జియో ఈ ప్రీమియం సేవను రూ. 100 ప్లాన్‌కు తగ్గించింది. అయితే, వినియోగదారులు కొన్ని ముఖ్యమైన షరతులను గమనించాలి. ఈ ఆఫర్‌ను పొందాలంటే.. మీ జియో నంబర్‌పై ఒక యాక్టివ్ బేస్ ప్లాన్ ఉండాలి. నేరుగా కేవలం రూ.100 ప్లాన్ చేసుకునేందుకు కుదరదు.

## నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటాము. ఇక అందులోనూ పెళ్లి సీజన్ వచ్చిందంటే గోల్డ్‌కి మరింత గిరాకీ పెరిగి కొనుగోలు కూడా పెరుగుతుంది. అయితే ఈ మధ్య కాలంలో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు నిరాశకు గురైతున్నారు. అయితే ఈ రోజు బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. ఇక ప్రధాన నగరాలైన



హైదరాబాద్, విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.87,200 ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం ధరలు రూ.95,130 గా ఉంది. ఇక ఇటు వెండి ధరలు కిలో రూ. 1,08,000గా ఉంది.

హైదరాబాద్‌లో ..
22 క్యారెట్ల బంగారం ధర – రూ.87,200
24 క్యారెట్ల బంగారం ధర – రూ.95,130
నేటి బంగారం ధర విజయవాడలో ఎంతంటే
22 క్యారెట్ల బంగారం ధర – రూ.87,200
24 క్యారెట్ల బంగారం ధర – రూ.95,130

# పేదల కోసమే పుట్టిన ప్రధాని.. సొంతింటి కలను నిజం చేసుకునే పథకం

**భారత ప్రభుత్వం 2015లో అందరికీ ఇళ్లు నిర్మించాలన్న ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన హౌసింగ్ స్కీమును లాంచ్ చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలకు 2025 నాటికి హౌసింగ్ ఫర్ ఆల్ నినాదం కింద ఇళ్లు నిర్మించాలన్న లక్ష్యాన్ని పెట్టుకుంది. ఈ పథకం అర్హత గల కుటుంబాలకు విద్యుత్, నీరు, పారిశుద్ధ్యం, వంటగది వంటి ప్రాథమిక సౌకర్యాలతో పక్కాఇళ్లను నిర్మించడంలో ఇది సహాయపడుతుంది.**

పీఎంఏవై రెండు భాగాలుగా ఉంటుంది. పట్టణాలు, నగరాల్లో నివసించే ప్రజలు పీఎంఏవై అర్బన్, గ్రామాల్లో నివసించే వారికి పీఎంఏవై గ్రామీణ్ గా సేవలు అందిస్తుంది. ఈ స్కీమ్ కింద అతిపెద్ద ప్రయోజనాల్లో ఒకటి క్రెడిట్ లింక్డ్ సబ్సిడి స్కీమ్ ద్వారా హోంలోన్ వడ్డీ రాయితీ లభిస్తుంది. అర్హత కలిగిన దరఖాస్తుదారులు 20ఏళ్ల వరకు గల టెన్యూర్ పై హోమ్ లోన్ ఇంట్రెస్ట్ 6.5శాతం వరకు సబ్సిడీని పొందవచ్చు.

సబ్సిడీ అమౌంట్ అనేది మీ ఇన్ కమ్ గ్రూప్ ఆధారపడి ఉంటుంది. ఉదాహరణగా చెప్పుకుంటే ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందినవారైతే..ఏడాదికి రూ. 3లక్షల వరకు సంపాదిస్తే..రూ. 3లక్షల నుంచి రూ. 6లక్షల మధ్య సంపాదిస్తున్న తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన వారైతే ప్రయోజనం పొందవచ్చు. అలాగే రూ. 18లక్షల వరకు సంపాదిస్తున్న మధ్యతరగతి వర్గాలు కూడా ఈ స్కీమ్ నుంచి ప్రయోజనం పొందవచ్చు. అర్హత కలిగిన దరఖాస్తుదారులకు గరిష్టంగా రూ. 2.67 లక్షలు రాయితీ పొందే అవకాశం ఉంది.

పీఎంఏవై కోసం దరఖాస్తు చేసుకునేందుకు మీరు మొదటిసారి ఇంటి యజమాని అయి ఉండాలి. అంటే మీకు మీ కుటుంబానికి దేశంలో ఎక్కడా కూడా పక్కా ఇల్లు ఉండకూడదు. దరఖాస్తుదారు అర్హత కలిగిన ఆదాయ వర్గాలకు చెందినవారు అయి



ఉండాలి. కుటుంబంలో భార్య, భర్త,అవివాహిత పిల్లలు ఉండాలి. అలాగే మీరు ఇంతకుముందు ఏ ఇతర ప్రభుత్వ హౌసింగ్ స్కీమ్ నుంచి సహాయం తీసుకోకూడదు. పీఎంఏవై అర్బన్ అయితే మీరు పట్టణ ప్రాంతంలో నివసించాలని లేదంటే గుర్తింపు పొందిన పట్టణ పేద జనాభాలో భాగమై ఉండాలి. పీఎంఏవై గ్రామీణ్ అయితే మీరు గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి ఉండాలి.

నిరాశ్రయులై ఉండాలి లేదంటే దెబ్బతిన్న లేదా అసురక్షిత ఇంట్లో నివసిస్తుండాలి.

దరఖాస్తు చేసుకోవడానికి ముందుగా అధికారిక వెబ్ సైట్ %జూఝఎఎఅం.స్త్రశీజ.ఱఅ% ని సందర్శించాలి. సిటిజన్ అసెస్ మెంట్ ట్యాబ్ పై క్లిక్ చేయాలి. ఇప్పుడు మీ ఆధార్ నెంబర్, పర్సనల్ డీటైల్స్ ఎంటర్ చేయండి. సబ్‌మిట్ చేశాక..భవిష్యత్తు అవసరాల కోసం మీ దరఖాస్తు రిఫరెన్స్ నెంబర్ ను సేవ్ చేయాలి.

# సమ్మర్ క్యాంపు.. సక్సెస్



- సమ్మర్ క్యాంపుతో సృజనాత్మకత పెంపు



**మంచిర్యాల ప్రతినిధి, మే 17(నినాదం న్యూస్ ):** సమ్మర్ క్యాంపు లతో విద్యార్థులలో దాగి వున్న సృజనాత్మకత పెంపొందించడం జరిగిందని సెక్టోరల్ అధికారి, జీసీడీఓ యశోదర పేర్కొన్నారు. శనివారం నస్పూర్ లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సమ్మర్ క్యాంపు ముగింపు ఉత్సవాలకి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ మరియు డీఈఓ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సమ్మర్ క్యాంపులో 18 కేజీబీవీ ల నుండి170 మంది విద్యార్థులు పాల్గొని అనేక నైపుణ్యాలలో ప్రగతి సాధించారని తెలిపారు. పుస్తక పఠన మాత్రమే చదువు కాదని విద్యార్థులలో ఒక్కొక్క విద్యార్థిలో ఒక్కొక్క నైపుణ్యం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను ఈ క్యాంపులో గుర్తించి వారికి తగిన రీతిగా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలి పారు. 15 రోజులు రోజులు క్యాంపులో విద్యార్థు లు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్స్, పెయింటింగ్, సంగీతం, యోగ అంశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు మీ నైపుణ్యాలను మీ మీ కేజీబీవీ లలో ప్రదర్శిస్తూ ముందు భవిష్యత్తులో కూడా ప్రాక్టీస్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు,పెయింటింగ్ లో వర్లి ఆర్ట్,కలంకారి, ఫ్లోరల్, మధువని ఆర్టలో విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ ని, క్రాఫ్ట్ ప్రదర్శించారు అంశాలను ప్రదర్శించారు. సంగీతంలో 16 సరళీ స్వరాలు, అన్నమయ్య కీర్తనలు, దేశ భక్తి గీతాలను విద్యార్థులు ఆలపించారు. అనంతరం ఆసనాలను వేశారు. ఈ 15 రోజులు క్యాంపులో ఆనందంగా ఆటపాటలతో నేర్చుకున్నామని విద్యార్థులు తెలియచేశారు.సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు సర్టిఫికెట్లను యశోదర గారి చేతుల మీద అందజేశారు. ఈ కార్యక్రమంల లో విద్యాలయం ప్రత్యేక అధికారి మౌనిక, బండ శాంకరి, స్వర్ణలత, దివ్య, హేమలత,తిరుమల, రజిత, భవాని, రోజా, శారద, కవిత, రోహిణి, కవిత తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# అత్యాధునిక వసతులతో విద్య



**మంచిర్యాల ప్రతినిధి, మే 17(నినాదం న్యూస్):** జిల్లాలోని లక్షెట్టిపేటలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల-జూనియర్ కళాశాల లలో మౌళిక సదుపాయాలు సమకూర్చేందుకు అవసరాలకు అనుగుణంగా ప్రతిపాద నలు సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయా ల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఇంటర్మీడియ ట్, విద్యాశాఖల అధికారులు, సంబంధిత ప్రిన్సిపాల్ లతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో నూతనం గా నిర్మి స్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల-జూనియర్ కళాశాల లలో విద్యార్థుల కు అవసరైమన మేరకు సదుపాయాలు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయా లని తెలిపారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నూతన భవన నిర్మాణం చేపట్టి ఫర్నీచర్, ల్యాబ్ పరికరాలు, భోధన సామాగ్రి ఇతర అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అవసరాలకు అనుగుణంగా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పాత భవనం లో కొనసాగు తున్న ప్రభుత్వ పాఠశాలలో 126 మంది, జూనియర్ కళాశాలలో 320 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, అధ్యాపకు లు చిత్తశు ద్ధితో పని చేయాలని, విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని తెలిపారు.

# ఇసుక రీచ్ ప్రారంభం



**మంచిర్యాల ప్రతినిధి, మే 17(నినాదం న్యూస్):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ( నస్పూర్ మున్సిపాలిటీ) లో తాళ్ళపల్లి గ్రామంలో గోదావరి నది తీరాన ఇసుక రీచ్ ను శనివారం మంచి ర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ అవసరాలకు ఇసుక రీచ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అంతేకాకుండా అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్ట వేయడం జరుగుతుందని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ శివాజీ, నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుర్మిల్ల వేణు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# మాట తప్పితే కోర్టుకీడుస్తం

- మరమ్మతు పనులు నాణ్యతగా చేయాలి
- నాగేపల్లి సీ బ్లాక్ ప్రమాదంలో ఉంది
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యానారాయణగౌడ్



**మంథని మే 17( నినాదం న్యూస్) :** రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో సింగరేణి బ్లాస్టింగ్ విధ్వంసంతో దెబ్బతిన్న ఇండ్లను పూర్తి స్థాయిలో సర్వే చేసి మరమ్మత్తు పనులను నాణ్యతగా చేపట్టాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, తాజామాజీ సర్పంచ్ కొండవేన ఓదెలులు డిమాండ్ చేశారు. శనివారం దెబ్బ తిన్న ఇండ్లను, సింగరేణి మరమ్మత్తు చేపట్టిన ఇండ్లను పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. బ్లాస్టింగ్ విధ్వంసం జరిగిన రోజున బాధితులకు న్యాయం జరుగాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థులంతా రోడ్డెక్కి దిగ్బంధం చేస్తే పోలీసు అధికారులు సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావును తీసుకువచ్చి హామీ ఇప్పించారని తెలిపారు. అందులో భాగంగా తప్పంతా తమదే అని క్షమించమని కోరడంతో పాటు దెబ్బతిన్న ఇండ్లన్నింటినీ మరమ్మత్తు చేపడుతామని, ఒక రేకు పగిలితే మొత్తం రేకులు కొత్తవి వేసి మరమ్మత్తు చేయడంతో పాటు దెబ్బతిన్న వస్తువులను కొత్తవి కొనిస్తామని మాటిచ్చారన్నారు. కానీ ప్రస్తుతం మరమ్మత్తు పనులు నాసిరకండా ఉంటున్నాయని, దెబ్బతిన్న వాటి స్థానంలో మాత్రమే కొత్తవి వేస్తామని కొర్రీలు పెడుతున్నారని వారు ఆరోపించారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులను సైతం కొత్తవి కాకుండా రిపేర్ చేయిస్తామంటున్నారని మాట తప్పితే కోర్టుకీడుస్తామని హెచ్చరించారు. జీఎం హామీ ఇచ్చిన రోజున నాగేపల్లి గ్రామ ప్రజలు మంచిత నంతో జీఎంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయాలని కోరలేదని, కానీ జీఎం మాత్రం మాట నిలబెట్టుకోకుండా బేరాలు అడుతున్నారని, ఇలాగే పూర్తి స్థాయిలో నాణ్యతగా మరమ్మ తులు చేపట్టడంతో పాటు వస్తువులు కొత్తవి కొనివ్వకపోతే సింగరేణిపై కోర్టులో ప్రైవేట్ కేసు వేసి క్రిమినల్ కేసు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కాలువ మల్లింపు పనులను తక్షణం నిలిపివేయాలని, సీ బ్లాక్ ప్రమాదంలో ఉంది కాబట్టి సింగరేణి సీ బ్లాక్‌ను సేకరించి సీ బ్లాక్ ప్రజలకు పునరావాసం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. బాధ్యతంతా నాదే అని వ్యక్తిగతంగా హామీ ఇచ్చిన ఏసీపీ రమేష్ ఈ పనులన్నీ పూర్తయ్యే వరకు తన బాధ్యతను గుర్తుంచుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సెంటినరీకాలనీ పట్టణ అధ్యక్షు డు కాపురవేన భాస్కర్, నాయకులు వేగోలపు శ్రీనివాస్, చిట్టెంపల్లి అనిల్, కొండవేన ప్రభాకర్, కొండవేన సుధాకర్, పోలు సంతోష్, చంటి, సంతు, మల్యాల సారయ్య, మల్యాల బాపు, కలవేన వెంకటేష్, మల్యాల శ్రీనివాస్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన పరీక్షల నియంత్రణ అధికారి



**మంథని టౌన్, మే17 (నినాదం న్యూస్) :** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని శనివారం శాతవాహన యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్. డి. సురేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రంలోని ప్రతి పరీక్ష హాలును సందర్శించి ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. డిజిటల్ క్లాస్ రూమ్ లో, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ వంటి సౌకర్యాలు ఈ కళాశాలలో ఉన్నాయని విద్యార్థులు ఈ సౌకర్యాలను ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుంద, మానస, అబ్జర్వర్ స్వప్న ,బోధ నేతర సిబ్బంది సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# టీజీ ఎఫ్ డీసీ ఉత్తమ ప్లాంటేషన్ వాచర్‌గా సాయికిరణ్



**చెన్నూర్ మే 17 (నినాదం న్యూస్) :** జైపూర్ : తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టీజీ ఎఫ్ డీసీ ),మంచిర్యాల రేంజ్ లోని జైపూర్ సిరీస్ లో పనిచేస్తున్న ఎ.సాయి కిరణ్ ఉత్తమ ప్లాంటేషన్ వాచర్ గా ఎంపికయ్యారు. టీజీ ఎఫ్ డీసీ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర స్థాయిలో డివిజన్ ల వారీగా ప్రకటించిన జాబితాలో ఇక్కడి కాగజ్ నగర్ డివిజన్ లోని మంచిర్యాల రేంజ్ నుంచి సాయికిరణ్ ఎంపికయ్యారు. గత 10 సంవత్సరాలుగా ప్లాంటేషన్ లను రక్షిస్తూ మంచి పనితీరు ప్రదర్శిస్తున్నందుకు గాను ఈ అవార్డు ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి డివిజన్ కేంద్రమైన కాగజ్ నగర్ లో జరిగిన కార్యక్రమం లో డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి చేతుల మీదుగా సాయికిరణ్ ప్రశంసా పత్రం తో పాటు 5000 రూపాయల నగదు బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా టీజీ ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ తో పాటు రేంజ్ సిబ్బంది సాయికిరణ్ ను అభిందించారు.

# బంగారు పతకం సాధించిన కరాటే విద్యార్థినికి సన్మానం



**మంథని మే 17 (నినాదం న్యూస్):** మలేషియా కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన మెట్టు హాసినిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం మంథని పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు గోటికారి కిషన్ జి ఆధ్వర్యంలో ఇటీవలే బంగారు పతకం సాధించిన మెట్టు హాసిని, శిక్షకులు కావేటి సమ్మయ్యలను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండారి ప్రసాద్, మంథని సురేష్, గుండ రాజు, పర్శవేన మోహన్, అజీమ్ ఖాన్, గుంటిపల్లి సమ్మయ్య, ఎరుకల మధు, దోరగొర్ల శ్రీనివాస్ యాదవ్, మంథని శ్రీనివాస్, చంద్రు రాయమల్లు, ఊదరి లక్ష్మయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ గౌడ్, అక్కపాక సదయ్య, బజార్ మల్లేశం, కొండ మహేందర్, ఐటి పాముల సదానందం, వంగల తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతి నిధులు గోల్‌మాల్

- పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి



**మంథని మే 17( నినాదం న్యూస్) :** మంథని మండలం గోపాల్ పూర్ గ్రామపంచాయతీకి సంబంధించి 2019 నుండి 2023 వరకు సుమారు రూ. 75 లక్షల అవినీతిపైన గతంలో ఫిర్యాదు చేయడం జరిగిందని దానికి అధికారులు స్పందించి గత సంవత్సరాల కాలంలో పనిచేసిన నలుగురు కార్యదర్శులలో కేవలం ప్రవీణ్ కుమార్ కార్యదర్శి పైన చర్యలు తీసుకున్నారని మిగతా ముగ్గురు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ చంద్రు రాజమల్లు శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు సదయ్య, భాగ్యలక్ష్మి, సతీష్, శ్రీనివాస్ లు అధికార దుర్వినియోగం పాల్పడిన వారిలో ఉన్నారని వీరందరి పైన పంచాయతీరాజ్ ఆక్ట్ 2018 అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అవినీతికి పాల్పడిన వారి నుండి నిధులు రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడూ



**మంథని మే 17( నినాదం న్యూస్):** మంథని మండలం పోతారం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద కూలీలతో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని గ్రామ సభలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. కానీ ఈ గ్రామంలో ఒక్క కూలి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఇంకెప్పుడు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే ఉపాధి కూలీలకు నెలల తరబడి బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని ప్రభుత్వం ఇచ్చే కూలి కూడా పడడం లేదని ఉపాధి సమస్యల పరిష్కారానికి ఈనెల 20న మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధి కూలీలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ ఆర్ల సదానందంతో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవ అవగాహన ర్యాలీ



**పెద్దపల్లి, మే 17(నినాదం) :** ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం ను పురస్కరించు కొని శనివారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి,పెద్దపల్లి,డా.జి. అన్నా ప్రసన్న కుమారి జండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి పురవీధుల గుండ కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ సమాజం లో అధిక రక్త పోటు ఉన్నవారికి సగం మందికి అది ఉన్నట్లు తెలియదన్నారు.అధిక రక్త పోటు ఉన్నట్లు తెలిసినవారిలో సగం మంది మాత్రమే చికిత్స తీసుకుంటు న్నారు. చికిత్స తీసుకునే వారిలో సగం మంది మాత్రమే సక్రమంగా మందులు వాడుతారు మిగిలిన సగం సక్రమంగా మందులు వాడరన్నారు.కావున చాపకింద నీరులా ఈ అధిక రక్తపోటు వలన గుండె, మూత్రపిండాలు, మెదడు మొదలైన అవయవాలకు నష్టం కలుగుతుందన్నారు.అందుకే ఈ రోజు అవగాహనా కార్యక్రమం నిర్వహించుకొనుచున్నామని అన్నా రు.ఈ అధిక రక్తపోటు ఊబకాయం కలవారికి,దూమపానం, మద్యపా నం సేవించే వారికీ,టీ, కాఫి, కూల్ డ్రింక్స్ లాంటి ఉత్ప్రేరకాలు వాడే వారికీ,ఉప్పు అధికంగా సేవించే వారికీ,అధిక రక్తపోటు ఉన్న కుటుంబ చరిత్ర ఉన్నవారికి, కిడ్నీ వ్యాదులున్నవారికి ఎక్కువగా వచ్చే అవకాశం కలదని వీరిని హైరిస్క్ గ్రూప్ అంటారన్నారు.వీరు 6 నెలలకొక్కసారి పరీక్ష చేయించుకోవాలని అన్నారు. 30 సంవత్సరముల వయస్సు దాటినా వారు ప్రతి సంవత్సరానికి ఒకసారి పరీక్షలు చేయించుకో వాలని అన్నారు.అధిక రక్తపోటు ఉన్నట్లు నిర్ధారణ అయిన వారికీ ప్రభుత్వ ఆసుపత్రి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేం ద్రాలలో ఉచితంగా మందులు ఇస్తారని అన్నారు.గుండె ఆరోగ్యం వంటవండే వారి చేతిలో ఉంటుందన్నారు.మనిషికి ఒకరికి ఒక రోజుకి తలకొట్టిన ఒక టీ స్పూన్ (3 నుండి 5 గ్రాములు) పరిమాణం గల ఉప్పు సరిపోతుందన్నారు.కూరలు వండినప్పుడు తక్కువ ఉప్పును వాడాలన్నారు.స్వతహాగా ఉప్పు ఉండే పాలకూర ఆకు కూరలు,గ్రుడ్లు వండినప్పుడు తక్కువగా ఉప్పు వాడాలి.చిన్నప్పటి నుండి పిల్లలకు ఆహారం లో తక్కువ ఉప్పును అలవాటు చేయాలన్నారు.ఈ అలవాటు పెద్దయ్యాక కూడా కొనసాగుతుంది అని అన్నారు. పచ్చళ్ళు,ఊర గాయలు, అప్పడాలు, వడియాలు,వరుగులు తినడం తగ్గించాలన్నారు. ఉప్పు ఎక్కువగా ఉండే ప్యాకెడ్ ఆహారం అంటే చిప్స్, కుర్ కురే, ముంగ్ దాల్,బేల్ పూరి లాంటివి తినకూడద ని అన్నారు. నియం త్రించు లెక్కల క్లిక్కొనుటకు తక్కువగా ఉప్పు,చెక్కర,కొవ్వు పదార్థాలు తీసుకోవాలి,ధూమ పానం, మద్య పానం మానివేయాలి,టీ,కాఫి, కూల్ డ్రింక్స్ లాంటి ఉత్ప్రేరకాలు వాడకం తగ్గించు కోవాలి,మానసిక ఒత్తిడి తగ్గించు కోవాలి,రోజు నడక లాంటి వ్యాయామాలు చేయాలని, క్రమం తప్పకుండా బి.పి.చెక్ అప్ చేయించు కొని, డాక్టర్ సూచించిన మం దులు వాడాలి అని అన్నారు. అధిక రక్తపోటును నిర్లక్ష్యం చేస్తే గుండె పోటు,బ్రెయిన్ స్ట్రోక్,పక్షవాతం, మూత్ర పిండాల వైఫల్యం వంటి తీవ్ర మైన సమస్యలు రావచ్చునని అన్నారు.ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్.రాజమౌళి,పి ఎచ్ సి రాగినేడు డాక్టర్ శ్రవణ్,పి. ఎచ్.సి, రఘవాపూర్ డాక్టర్ మమత, వేంకటేశ్వర్లు డిప్యూటీ డెమో,టి. రాజేశం,యం.పి.హెచ్.ఇ.ఓ., మధుసూదన్ ఆరోగ్య బోధకుడు, రాఘ వాపూర్,రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు, యం.పి.హెచ్.ఎ (ఫిమేల్),(మేల్),ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశసమగ్ర రక్షణ ప్రధాని మోదీ సంకల్పం

- పహల్గాం సంఘటన దేశ ఆత్మపై దాడి
- 140 కోట్లమందిని ఒక్కటి చేసే తిరంగాయాత్ర
- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి




**పెద్దపల్లి, మే 17(నినాదం) :** సుందర కాశ్మీరంలోని పెహల్గాములో హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడి భారత ఆత్మపై జరిగిన దాడిగా దేశప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించడం ఆయనకు దేశప్రజలపై ఉన్న శ్రద్ధను తెలియపరుస్తోందని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల మాజీ ఎమ్మెల్యే తిరంగాయాత్ర జిల్లా కన్వీనరు కాశీపేట లింగయ్యతో కలిసి మాట్లాడుతూ,ఉగ్రవాదుల దాడి అనంతరం 140 కోట్ల మంది భారతీయులు ఒక్కటై సైనికుల వెంట నిలవడటం గర్వంగా ఉందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచిపో షిస్తూ ప్రజలప్రాణాలను తీయాలని చూస్తున్న శత్రుదేశం పాకిస్తానుకు మన సైనికులు తగిన గుణపాఠ చెప్పారని ప్రశంసిం చారు. మరోమారు దేశంవైపు కన్నెత్తి చూస్తే ప్రపంచపటం నుండి పాకిస్తాన్ మాయమైపోవడం ఖాయమన్నా రు.అవసరమైతే దేశరక్షణకోసం ప్రతీ ఒక్కరు ఒక సైనికులమవుతాం అని ఆయన స్పష్టం చేశారు. 23 న పెద్దపల్లిలో తిరంగాయాత్ర దేశసమగ్ర రక్షణ భారతప్రధా ని, నరేంద్రమోదీ సంకల్పమని అందుకోసం అహర్నిషలు ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని గుజ్జుల పేర్కొన్నారు.పాకిస్తానుపై అఖండ విజయం సొంతం చేసుకున్న భారత సైనికుల వెంట ఉన్నమనే సంకేతాన్ని అందించేలా దేశవ్యాప్తం గా తిరంగాయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు.దీనిలో భాగంగా ఈనెల 23న పెద్దపల్లి జిల్లాకేంద్రంలో భారీ తిరంగాయాత్ర నిర్వహించనున్నట్లు వివరించారు. పార్టీలకు అతీతంగా, అన్ని సంఘాలు తిరంగాయాత్రలో పాలుపంచుకోని విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తిరంగాయాత్ర కోకన్వీనరు వెళ్ళంపల్లి శ్రీనివాసరావు, నాయకులు ఠాకూర్ రాంసింగ్,పల్లె సదానందం,పర్శ సమ్మయ్య,జంగ చక్రధర్ రెడ్డి,బెజ్జంకి దిలీప్ కుమార్, కడారి అశోక్ రావు,శిలివేరు ఓదెలు, భూషనవేన శ్రీనివాస్ గౌడ్,శివంగారి సతీష్, చాతరాజు రమేష్,తూడి రవీందర్,బొంకూరి చిరంజీవి,ఎండి ఫహీం, కంకణాల జ్యోతిబసు, మిట్టపల్లి వెంకటేషం,మేరుగు రవీందర్,బండ కరుణాకర్, భూషనవేని వేణు గౌడ్,కొమ్ము తిరుపతి,యెల్లంకి రాజేందర్,జనార్ధన్ రెడ్డి, శనిగరం రమేష్,గర్రెపల్లి నార్యాణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలను సందర్శించిన పరీక్షల నియంత్రణ అధికారి

**మంథని మే 17 (నినాదం న్యూస్) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని పరీక్షా కేంద్రాన్ని శనివారం శాతవాహన యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్. డి. సురేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు పరీక్షా కేంద్రంలోని ప్రతి పరీక్ష హాలును సందర్శించి ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. కళాశాలలో ఉన్న డిజిటల్ క్లాస్ రూమ్ , గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ మంచినీటి సౌకర్యం మొదలైన వసతులను పరిశీలించి సంతృప్తి చెంది విద్యార్థిని విద్యార్థులకు కళాశాల సిబ్బందికి వారి అమూల్యమైన సూచనలను చేశారు. విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్స్ లో భాగంగా మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని సౌకర్యాలను వినియోగించుకొని కళాశాలలో చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుంద, మానస, అబ్జర్వర్ స్వప్న బోధ నేతర సిబ్బంది సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# బొమ్మ రెడ్డిపల్లిలో మూగజీవాల మృత్యు ఘోష



**ధర్మారం మే 17 (నినాదం న్యూస్) :** మండలంలోని బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో మూగజీవాల మృత్యు ఘోష కొనసాగుతుంది. మూగజీవా లను నమ్ముకొని అష్ట కష్టాలు పడి రాత్రింబవళ్లు కష్టపడుతూ తమ కుటుంబాలను సాదుకుంటూ కాలం వెలదీస్తున్న ఆ గొర్ల కాపరులకు ఒక్కసారిగా మృతి ఘోష పిడుగు పడినట్లుగా వారిపై పడి వారి యొక్క స్థితిగతులను అగమ్యగోచరంగా మార్చింది. గురువారం రోజు నుండి ఈరోజు సాయంత్రం వరకు అయిదుగురు వ్యక్తులై 50 గోర్లవరకు చనిపోయినవి .వివరాల లోకి వెళితే గురువారం రోజున రోజు మాదిరిగానే దాడి నాగయ్య కొమ్మ కనకయ్య కొమ్మ రాజేశం సమ్మెట కొమురయ్య రేశవేని మల్లేశం కు చెందిన గోర్లను అందరూ కలిసి ఉదయం పూట గొర్ల దొడ్డిలోనుండి తోలుకొని గడ్డి మేపుకుం టూ తిరిగి సాయంత్రం మందలోకి తీసుకొని వస్తున్న క్రమంలో సాయంత్రం పూట గొర్లు అస్వస్థకు గురైనట్లుగా ఆరోజు నుండి కనిపించాయని వారు అంటున్నారు. లావణ్యగట్టయ్య అనే రైతు తన వరి పొలాన్ని అడవి పందుల బారి నుండి కాపాడుకోవడానికి పొలం చుట్టూ ఉన్న గట్ల వెంబడి విషపూరితమైన మందు పెట్టుకున్నాడని ఆ పొలాన్ని గురువారం రోజు హార్వెస్టర్తో కోయడం వలన తమ యొక్క మందలను ఆ పొలంలోకి తీసుకువెళ్లడం క్రమంలో ఆ గట్ల వెంబడి ఉన్న విష%శీ% తిని ఈ రకంగా చనిపోతున్నాయని వాళ్ళు అంటున్నారు. మండల పశు సంవర్ధక శాఖ అధికారులు వెంటనే అప్రమత్తమై ఆ చనిపోయిన గొర్రెలను పోస్టుమార్టం నిర్వహించి అట్లయితే మిగతా వాటిని కాపాడు కొనే వాళ్లమని వారు అశ్రద్ధ చేయడం వల్లనే తమకు బారి నష్టం జరిగిందని వారు లబోదిగోమని అంటున్నారు ప్రభుత్వం మమ్ముల ఏ విధంగానైనా సహాయం చేయాలని గొర్రెలను నమ్ముకుని మా కుటుంబాలు జీవిస్తున్నాయని అవి చనిపోవడం వలన మా యొక్క కుటుంబాలు వీధిన పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సౌండ్ చేశారో... రోడ్డు రోలర్ ఎక్కిస్తారు...

• సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో తొక్కించి పోలీసుల వినూత్న ప్రయోగం



**కోదాడ,మే 17 (నినాదం న్యూస్):** ఈ మధ్య కాలంలో వాహనాలకు సైలెన్సర్లు మార్చేసి ఎక్కువ సౌండ్లు చేయడం ట్రెండ్ గా మారింది. ముఖ్యంగా బైకులకు అత్యధిక శబ్దాలతో కూడిన సైలెన్సర్లు బిగించి రోడ్లపై కొంత మంది హల్ చల్ చేస్తున్నారు. భారీ శబ్దాలతో సాటివారిని ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా శబ్దకాలుష్యాన్ని కలిగిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, హృద్రోగులు.. ఇలాంటి సౌండ్లతో హడలిపోతున్నారు. రోడ్డుకు మీదకు రావాలంటనే భయపడుతున్నారు. మోడిఫైడ్ సైలెన్సర్లతో న్యూసెన్స్ చేస్తున్న వారిని ఎప్పటికప్పుడు గుర్తించి పోలీసులు చర్యలు చేపడుతున్నా.. పూర్తిస్థాయిలో నివారించలేకపోతున్నారు. ఈ క్రమంలోనే కోదాడ పోలీసులు శనివారం వినూత్న ప్రయోగం చేశారు. మోడిఫైడ్ సైలెన్సర్ల తో న్యూసెన్స్ చేస్తున్న వారికి చెక్ పెట్టారు. చెవులు చిల్లులు పడే శబ్దాలతో జనాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న "సౌండ్" బాబుల పనిపట్టారు. బైకు సైలెన్సర్లు ఇష్టమొచ్చినట్టు మార్చేసి అత్యధిక శబ్దంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పారు. కోదాడ పట్టణంలో శనివారం జనంతా చూస్తుండగా పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా రహదారిపై 16 సైలెన్సర్లను రోడ్ రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు పోలీసులు. ప్రజలంతా ఈ వినూత్న కార్యక్రమాన్ని వింతగా చూశారు. సీజ్ చేసిన సైలెన్సర్లను పోలీస్ స్టేషన్ వెలుపల.. లేదంటే ఖాళీ ప్రాంతాల్లో పోలీసులు ధ్వంసం చేస్తుంటారు. కానీ కోదాడ పోలీసులు జనం అందరూ చేస్తుండగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకే ఈవిధంగా చేసిట్లను పేర్కొన్నారు.. అతిక్రమించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శివశంకర్ నాయక్, పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

• కలెక్టర్ రాహుల్ శర్మ



**మహాదేవపూర్ మే 17 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలకు నేడు భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉందని జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం కాలేశ్వరంలో జిల్లా యంత్రాంగంతో ఆయన మాట్లాడుతూ శనివారం జరిగిన వాహనాల రద్దీ ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని మళ్లీ అలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనాల క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణకు పోలీసు, రవాణా, దేవాలయంలో భక్తుల క్యూ పాటించుటకు వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం జరిపి అవసరమైన ఏర్పాటు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని వివరించారు.

# వికలాంగుడికి ఇందిరమ్మ ఇల్లు దక్కేనా.?

• ఇల్లు కోసం ఎదురుచూస్తున్న వికలాంగుడు వీరయ్య

• కాంగ్రెస్ పార్టీకి సైతం విస్తృతమైన సేవలు



**కోదాడ (అనంతగిరి),మే 17 (నినాదం న్యూస్):** పదేళ్లుగా పేదింటి కల నెరవేర లేకపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని గంపెడు ఆశలతో ప్రజల ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ దిశగా అనేక గ్రామాలలో నిరుపేదలను గుర్తించి వారికి సొంత ఇంటిని నిర్మించుకునేందుకు ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు మంజూరు అయ్యేలా చర్యలు చేపడుతుంది . కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సైతం ఇండ్ల లబ్ధిదారుల విషయంలో నిజమైన పేదవాడికి ఇల్లు దక్కేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు నాయకులకు ఆదేశాలు జారీ చేసింది. పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి సైతం అనంతగిరి మండల వ్యాప్తంగా నిరుపేదలకు ఇల్లు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విడతల వారీగా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు. పూర్తిస్థాయిలో అధికారులు విచారణ చేస్తారని, అర్హులకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వికలాంగులకు వితంతువులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ తెరపైకి ఉంది. వికలాంగులకు ప్రత్యేక కోటా చేస్తే బాగుంటుందని అభిప్రాయాలు వెలివెత్తుతున్నాయి. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన జెర్రిపోతుల వీరయ్య ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం తనకు ఇల్లు లేకపోవడంతో గ్రామంలోనే వేరే చోట అద్దెకు ఉంటున్నారు. ఇందిరమ్మ ఇల్లు వస్తే ఇల్లు కట్టుకొని జీవించవచ్చని ఆయన ఆశగా ఎదురుచూస్తున్నారు. జెర్రిపోతుల వీరయ్య వికలాంగులతో పాటు కాంగ్రెస్ పార్టీకి నమ్మిన కార్యకర్త. గ్రామంలో కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా పార్టీకి అనేక సేవలను అందించారు. పార్టీ గెలుపోటపుల సైతం వీరయ్య కీలకపాత్ర పోషించారు. ప్రభుత్వం స్పందించి వికలాంగుడికైనా వీరయ్యకు ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సైతం కోరుకుంటున్నారు..

# పుష్కరస్నానాలు ఆచరించిన మంత్రులు

**భూపాలపల్లి బ్యూరో/ మహదేవపూర్ మే 17, (నినాదం న్యూస్):** సరస్వతి పుష్కరాలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దంపతులు, రాష్ట్ర వ్యవసాయ,చేనేత జౌళి,సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్రివేణి సంగమ క్షేత్రంలో పుష్కర స్నానాన్ని ఆచరించారు. శుక్రవారం సాయంత్రమే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దంపతులు కాలేశ్వరం క్షేత్రానికి చేరుకొని పుష్కర స్నానం ఆచరించగా శనివారం సరస్వతి ఘాట్లో సోదరుడు మల్లు ప్రసాద్ తో కలిసి పెద్దలకు పిండ ప్రధానం చేశారు., అనంతరం ఘాట్లో స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి తో కలిసి హెలికాప్టర్లో కాళేశ్వర క్షేత్రానికి చేరుకున్నారు వారికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వాగతం పలికారు. సరస్వతి ఘాట్లో వేదమంత్రోత్సరాల మధ్య పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరువురు మంత్రులకు ఆలయ పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శు భానంద దేవి ఆలయంలో పూజారులు మహాదాసిర్వాదాన్ని అందించి తీర్థ ప్రసాదాలతో పాటు శేష వస్త్రాలతో సత్కరించారు.





ఈ సందర్భంగా పలువురు మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సరస్వతి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తుందని భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి పునీతులు కావాలనివారు అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పెంపొంది రాష్ట్ర ప్రజలు చల్లగా ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఐటి పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి రామగుండం ఎమ్మెల్యేలు గండ్ర సత్యానారాయణ రావు, మక్కాన్ సింగ్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డీవో రవి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆర్ జె సి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# నయనతారను ఒప్పించేశారు



ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ.. నయనతార కథానాయికగా నటిస్తున్నారని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఓ ఆసక్తికర వీడియోను ఈ సందర్భంగా పంచుకుంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది. ఒక ఆసక్తికర వీడియోను పంచుకుంది. వీడియో చివర్లో చిరంజీవి మేనరిజంలో 'హలో మాస్టారు.. కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా ' అంటూ ఆమె చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీమ్‌లోకి ఆమెను స్వాగతిస్తూ చిరు సైతం పోస్టు పెట్టారు. హ్యాట్రిక్ మూవీకి స్వాగతం. ఆమెతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు - నయన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# చుట్టమల్లె పాటకు.. గుర్తింపు రాలేదు

## కొరియో గ్రాఫర్ బోస్కో మార్టిస్ ఆవేదన



సినిమాలో ఏదైనా పాట హిట్ అయిందంటే.. దాన్ని కంపోజ్ చేసిన మ్యూజిక్ డైరెక్టర్ కష్టం ఎంత ఉంటుందో.. ఆ పాటకి స్టెప్పులు వేయించిన కొరియోగ్రాఫర్ కష్టమూ అంతే ఉంటుంది. కానీ, కొన్నిసార్లు కొన్ని పాటలు సూపర్ హిట్ అయినా.. కొరియోగ్రాఫర్‌కి తగిన గుర్తింపు లభించదు. అలాంటి పరిస్థితే తనకు వచ్చింది అంటున్నారు బోస్కో మార్టిస్. ఎన్టిఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' సినిమా ఏ రేంజ్ సక్సెస్ సాధించిందో అందరికి తెలిసిందే. ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్ అయ్యాయి. అందులోనూ ప్రత్యేకంగా ఎన్టిఆర్, హీరోయిన్ జాన్వీ కపూర్‌పై రూపొందించిన 'చుట్టమల్లె' సాంగ్‌కి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. చుట్టమల్లె పాటకి అనిరుధ్ స్వరాలు అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ పాటను కొరియోగ్రాఫీ చేసింది బోస్కో మార్టిసే. కానీ, ప్రమోషన్స్ సమయంలో తన గురించి పెద్దగా మాట్లాడకపోవడం ఎంతో బాధ కలిగించిందని బోస్కో అన్నారు. కనీసం జాన్వీకపూర్ అయినా.. తన గురించి మాట్లాడుతుందని అనుకున్నాను కానీ, అది కూడా జరగలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే హిందీలో 'బ్యాడ్ న్యూస్' అనే చిత్రంలోని 'తౌబా తౌబా' పాటకి తానే కొరియోగ్రాఫీ చేశానని చెప్పారు. ఆ సినిమా ప్రమోషన్స్‌లో విక్కీ కౌశల్ తన గురించి గొప్పగా చెప్పారని పేర్కొన్నారు. ఏదైనా పాటలు పాపులర్ అయినప్పుడు కొరియోగ్రాఫర్‌కు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కానీ పరిశ్రమలో ఇది కొరవడిందని తెలిపారు.

# కన్నప్ప చరిత్ర తెలియని వారే తప్పు పడతారా ?

మూవీ ప్రమోషన్‌లో మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు

నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న విష్ణు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కన్నప్ప సినిమా ఎలా ఉంటుందో తెలియకుండానే కొంతమంది ఇందులోని సన్నివేశాలను తప్పుపడుతూ సెన్సార్ బోర్డ్‌కు లెటర్లు రాశారు. అది తెలిసి వాళ్లకు మన చరిత్ర గురించి తెలియదని నవ్వుకున్నాను. శ్రీకాళహస్తి లోని అర్చకులందరికీ 'కన్నప్ప'ను చూపించాం. ఏమైనా పొరపాట్లు- ఉంటే చెప్పమని అడిగాం. ఇందులో ఒక్క ఫ్రేమ్ కూడా మార్చొద్దని వారు అన్నారు. 'భక్తి అంటే ఏంటో ఇందులో చూపించారని ప్రశంసించారు. అదే నా బలం. ఈ చిత్రం కోసం అనుకున్న దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టాను. ఎంత అనేది మాత్రం చెప్పను. ఇటీవల ఎదురైన పరిస్థితుల వల్ల నేను బాధ పడ్డాను. బాధ అనేది చిన్న పదం అవుతుంది. ప్రస్తుతం నేను దేని గురించి ఆలోచించడం లేదు. మా నాన్న సంతోషంగా ఉండాలి. ఆయన పడిన కష్టానికి నేను ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా ఫర్వాలేదు. కానీ.. ఆయనకు చెడ్డపేరు తీసుకురాకుడదు. అదే నా తపన. నేను ఇప్పుడు పూర్తిగా శివ భక్తుడిగా మారిపోయాను. ఆయన ధ్యానం చేసుకుంటున్నా కాబట్టి పాజిటివ్‌గా ఉండగలుగుతున్నాను. నేను, ప్రభాస్ చాలా క్లోజ్. అతడు ఎంత గొప్ప నటుడో అతడికి కూడా తెలియదు. ప్రభాస్‌లా చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ ప్రారంభంలో అందరూ సింపుల్‌గానే ఉంటారు. కానీ.. ఇంతపెద్ద స్టార్‌గా ఎదిగాక కూడా అలానే ఉండడం అతని గొప్పతనం. మేము ఎప్పటికీ సోదరులమే. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనం కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా




నా మంచి కోరుకుంటున్నాడు. అందుకే ఎన్ని జన్మలకైనా అతడికి రుణపడి ఉంటాను. ఈ కథ కోసం ఎంతోమంది సాయం చేశారు. విజయేంద్రప్రసాద్ సలహాలు కూడా తీసుకున్నాను. మోహన్‌లాల్ పాత్ర అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది. 'కన్నప్ప' భారీ స్థాయిలో విడుదల కానుంది. 2000లకు పైగా థియేటర్‌లలో దీన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ స్థాయిలో విడుదల అవుతున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఈ విషయంలో ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్‌లకు థాంక్స్ చెప్పాలి. ఒక నటుడిగా మంచి పేరు సొంతం చేసుకోవాలన్నదే నా కోరిక అన్నారు.



# హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌తో నీహారిక

ప్రపంచవ్యాప్తంగా యాక్షన్ ప్రియులు ఎంతగానో అభిమానించే టామ్ క్రూజ్‌ను కలవడం సంతోషంగా ఉందని నటి నీహారిక చెప్పారు. ఇది నిజమేనని నమ్మడానికి చాలా సమయం పట్టేలా ఉందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంతేకాకుండా.. కలలో కూడా తాను ఇలాంటిది ఊహించలేదంటూ తన ఆనందాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, నెటిజన్లు.. నువ్వు సూపర్ లక్కీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్ ప్రముఖ నటుడు టామ్ క్రూజ్‌ను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి నిహారిక కలిశారు. టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాసిబుల్: ద ఫైనల్ రెకనింగ్' సినిమా ప్రీమియర్ యూకేలో జరిగింది. తమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్‌మీడియా తారలను ఈ ప్రీమియర్ షోకు టీ-మ్ ఆహ్వానించింది. ఇందులో పాల్గొన్న నిహారిక.. టామ్ క్రూజ్‌తో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న 'మిషన్ ఇంపాసిబుల్' ఫ్రాంచైజీల్లో భాగంగా రూపొందిన ఎనిమిదో చిత్రమిది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో క్రిస్టోఫర్ మేక్క్వారీ దీనిని రూపొందించారు. శనివారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టామ్ క్రూజ్ కేన్స్ వేడుకల్లోనూ పాల్గొన్నారు. 'మిషన్ ఇంపాసిబుల్: ది ఫైనల్ రెకనింగ్' ను కేన్స్‌లో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు- నిలబడి చప్పట్లు- కొట్టడం విశేషం. దీంతో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫ్రాంచైజీలో నన్ను భాగం చేసినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. నా దశాబ్దాల ప్రయాణంలో నేను వేసిన ప్రతి అడుగుకు మీరు సహకరించారు. ఈరోజు ఇక్కడ కేన్స్‌లో ఇలాంటి అద్భుతమైన క్షణాలు గడుపుతానని కలలో కూడా ఊహించలేదని అన్నారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా పేరు తెచ్చుకున్న నిహారిక ప్రస్తుతం సినిమాల్లోనూ యాక్ట్ చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741